సాక్షి 24|7
శ్రీకాకుళం
ఆదివారం 20-8-2017
SAKSHI PERSONAL TOUCH

వెన్నెల్లో అడవి ఎంత మనోహరంగా ఉంటుందో ఐటీడీఏ పీఓ లోతేటి శివశంకర్ విజయ ప్రస్థానం కూడా అంతే అందంగా ఉంటుంది. వాస్తవానికి అడవి నుంచే ఆయన అసలు ప్రయాణం మొదలైంది. ఆయన మాటల్లోనూ అది స్పష్టంగా వినిపిస్తుంది. అర్ధాంగి గురించి ఎంత ప్రేమగా మాట్లాడుతారో.. అడవి బిడ్డలతో ఆత్మీయానుబంధం గురించి కూడా అంతే ఆప్యాయంగా మాట్లాడగలరు. అధికారిగా దర్పం ప్రదర్శిస్తూనే.. ఆత్మీయుడిగా గిరిజనులకు ప్రేమనూ పంచగలరు. స్నేహితులతో మాక్ ఇంటర్వ్యూలు, చిరంజీవిపై పిచ్చి అభిమానం పెంచుకోవడం, సివిల్స్‌కు సతీమణి సాయం చేయడం, అప్పుడప్పుడూ కలవడానికి వచ్చే గిరిజనులను గుర్తు పెట్టుకోవడం, తెలుగు సాహిత్యమంటే చెవి కోసుకోవడం... వంటి విషయాలన్నీ 'సాక్షి'తో ఆయన ఇష్టంగా పంచుకున్నారు. విద్యార్థిగా, ఉద్యోగిగా, భర్తగా, గిరిజనుల ఆత్మ బంధువుగా ఆయన గమనం ఓ కవనంలా సాగుతోంది. ఆయన మాటలు చదివాక ఆ మాటే మీరూ అంటారు.



'సాక్షి'తో ఐటీడీఏ పీవో శివశంకర్

గమనం ఓ కవనం

సాక్షి ప్రతినిధి, శ్రీకాకుళం:

'మాది విజయనగరం జిల్లా శృంగవరపుకోట మండలం ధర్మవరం గ్రామం. పదో తరగతి (1995–96) వరకూ అక్కడి జెడ్పీ హెస్కూల్‌లోనే చదివా. తర్వాత ఇంటర్మీడియెట్ (1996–98) చదివేందుకు వైజాగ్ వెళ్లా. నేను చదివిన వికాస్ కాలేజీలోనే ఇటీవల జరిగిన పూర్వ విద్యార్థుల సమావేశానికి ముఖ్య అతిథిగా వెళ్లడం నాకెంతో ఆనందాన్ని ఇచ్చింది. అంతేకాదు నేను సివిల్స్ సర్వీసెస్ వైపు వెళ్లాలనే ఆలోచనకు మొగ్గ తొడిగింది విశాఖలోనే. అప్పటి వికాస్ కాలేజీ భవనానికి కొద్ది దూరంలోనే 'ఢిల్లీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్' (డిక్) ఉండేది. అక్కడ కోచింగ్‌కు వచ్చేవారిని రోజూ గమనించేవాడిని. 1999 నుంచి 2003 వరకూ కర్నాటకలోని సూరత్‌కల్

- మిగతా 2లో▸

సిక్కోల్లో కాల్ అంబులెన్స్



- రాష్ట్రంలో తొలిసారి సిక్కోల్లోనే అమలు
- యాప్‌ను డౌన్‌లోడ్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి
- తగిన శిక్షణతో క్షతగాత్రులకు తక్షణ సేవలు

శ్రీకాకుళం సిటీ: జిల్లాలో రోడ్డు ప్రమాదాలు పెచ్చు మీరుతున్నాయి. పైడిభీమవరం నుంచి ఇచ్ఛాపురం వరకు గల జాతీయ రహదారిపై నిత్యం ఏదో ఒక చోట ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ప్రమాదాలకు గురవుతున్న వారు సకాలంలో వైద్య సాయం అందక మృత్యుకోరల్లోకి వెళ్తున్నారు. ఇకపై ఈ ఇబ్బంది ఉండకూడదని పోలీసులు కొత్త యాప్‌ను

- మిగతా 2లో▸



హిందీ పండిట్ పోస్టుల భర్తీ లేనట్లే!

- డీఎస్సీ నిర్వహించినా వారికి అవకాశం అనుమానమే..
- డీఎస్సీ–2002 నోటిఫైడ్ పోస్టుల కంటే అత్యధికంగా భర్తీలు

3లో▸

ఏజెన్సీలో తాగునీటి కష్టాలకు మోక్షం

- ఎమ్మెల్యే కృషితో 75 గ్రామాల్లో వివిధ పథకాల నిర్మాణం
- షెడ్యూల్డ్ పంచాయతీలకు రూ.11 కోట్లు మంజూరు

7లో▸

అర్హులందరికీ పరిహారం

- నిర్వాసితులకు పరిహారం చెల్లిస్తాం
- వంశధార ప్రాజెక్టు ద్వారా జిల్లాలో 2.5 లక్షల మంది రైతులకు ప్రయోజనం
- 2006–07లోనే భూ సేకరణ– చెల్లింపులు పూర్తయ్యాయి
- కలెక్టర్ ధనుంజయరెడ్డి

శ్రీకాకుళం పాతబస్టాండ్:

వంశధార ప్రాజెక్టు నిర్వాసితులందరికీ న్యాయం చేస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పరిహారం చెల్లిస్తామని, ప్రాజెక్టు నిర్మాణానికి ప్రజలు సహకరించాలని కలెక్టర్ కె.ధనుంజయరెడ్డి కోరారు. ఆయన శనివారం కలెక్టరేట్‌లో విలేకరులతో మాట్లాడారు. ప్రాజెక్టు పూర్తయితే జిల్లాలో 2.50 లక్షల ఎకరాలకు రెండు పంటలకు సాగునీరు అందించేందుకు అవకాశాలు ఉంటాయని తెలిపారు. సుమారు 2.5 లక్షల మంది రైతులకు మేలు జరుగుతుందని చెప్పారు. ప్రాజెక్టుకు సంబంధించి 11,600 ఎకరాల భూ సేకరణ, రైతులకు పరిహారం పంపిణీ, తదితర చెల్లింపులు చాలా వరకు 2006–07లోనే పూర్తయ్యాయని, ఆ భూములు నీటి పారుదల శాఖకు అప్పజెప్పడం కూడా జరిగిపోయిందని తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యం కావడం వల్ల రైతులు పంటలు పండించుకుంటున్నారని అన్నారు. ప్రాజెక్టు పరిధిలో ఉన్న పలు గ్రామాల్లో 6858 కుటుంబాలకు ఇళ్ల స్థలాలు, నిర్వాసిత పునరావాసం కల్పించామని, ఆరు నెలలుగా 1682 మందికి ఇళ్ల ప్యాకేజీ అందజేశామని తెలిపారు. ఈ రిజర్వాయర్‌లో ప్రస్తుతం 6 టీఎంసీల నీరు ఉంటుందని, ప్రాజెక్టు

- మిగతా 2లో▸



మాట్లాడుతున్న కలెక్టర్ ధనుంజయరెడ్డి

అర్హులందరికీ పరిహారం

▶మొదటిపేజీ తరువాయి

పూర్తయితే 19 టీఎంసీల నీరు నిల్వ ఉంటుందని అన్నారు. దీని వల్ల ఖరీఫ్‌లో సాగునీటి సమస్య పూర్తిగా ఉండదని, రబీలో ఆరుతడి పంటలు పండించేందుకు పూర్తి అవకాశం ఉంటుందని తెలిపారు.

పరిహారాలు ఇచ్చాం..

2015 డిసెంబర్ 31 నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ యూత్ ప్యాకేజీని అందజేశామని, సామాజిక ఆర్థిక సర్వేలో లేని వారికి కూడా 331 మంది అర్హులను గుర్తించి యూత్ ప్యాకేజీ అందజేశామని తెలిపారు. ఈ ప్యాకేజీ కింద రూ.306 కోట్లు అందజేశామని తెలిపారు. గతంలో 1630 కేసులు ఉండగా, వీరిలో ఇళ్ల ప్యాకేజీని ఇటీవల 1230 మందికి అందజేశామని, మిగిలిన వారికి కూడా మరో 15 రోజుల్లో పరిహారం అందజేస్తామని చెప్పారు. ఈ నెల 23న జరగనున్న ప్రత్యేక లోక్ అదాలత్‌లో అందజేయనున్నామని అన్నారు. ఇప్పటికే సుమారుగా 97 శాతం నిర్వాసితులకు అన్ని రకాల పరిహారాలు చెల్లించడం జరిగిందని, మరో 3 శాతం మంది ఉన్నారని, వారి సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేశామని, దీని ద్వారా జాయింట్ కలెక్టర్ కేవీఎన్ చక్రధరబాబు, ఇతర అధికారులు పరిష్కారం చేస్తున్నారని తెలిపారు.

ఇరపాడు, గార్లపాడు, కొరాడ, హిరమండలంలో చిన్నచిన్న సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరిస్తామన్నారు. 2013 చట్టం అమలు వీలు కాదని, 18 ఏళ్ల లోపు వారికి యూత్ ప్యాకేజీ మంజూరు చేయబోమని తెలిపారు. ఈ ఏడాది పంటలు వేయవద్దని చెప్పినా వేశారని, తప్పనిసరి పరిస్థితుల్లో తిరుగుబాటు చేసిన నిర్వాసితులను అరెస్టులు చేశామని, కర్రలతో వచ్చిన వారిపై, పొక్లెయిన్ డ్రైవర్‌పై దాడి చేసిన వారిపై కేసులు పెట్టామని తెలిపారు. నిర్వాసిత కాలనీల్లో మౌలిక వసతులు లేవని ఫిర్యాదు వచ్చిందని, ఆ కాలనీలకు ఇంజినీరింగ్ సిబ్బందిని పంపించి మౌలిక వసతుల కల్పనకు అంచనా వేశామన్నారు. రూ.3.2 కోట్లతో నెల రోజుల్లో వసతులు కల్పించనున్నామని అన్నారు. సమావేశంలో పోలీస్ సూపరింటెండెంట్ సీఎం త్రివిక్రమవర్మ, జాయింట్ కలెక్టర్ కేవీఎన్ చక్రధరబాబు, అదనపు పోలీస్ సూపరింటెండెంట్ షేక్ షరీన్ బేగం తదితరులు ఉన్నారు.

సిక్కోల్లో కాల్ అంబులెన్స్

▶మొదటిపేజీ తరువాయి

తీసుకువచ్చారు. ఎస్పీ సీఎం త్రివిక్రమ వర్మ చొరవతో కాల్ అంబులెన్స్ అనే యాప్ రాష్ట్రంలోనే తొలిసారిగా సిక్కోలులో అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఈ యాప్‌ను ప్రజలకు చేరువ చేసేందుకు పోలీసులు చర్యలు ప్రారంభించారు.


తక్షణ సాయం కోసం..

కాల్ అంబులెన్స్ సాయంతో ఆండ్రాయిడ్ మొబైల్ కలిగి ఉన్న ప్రతి ఒక్కరికీ వైద్య సేవలు అత్యవసర స్థితిలో అందుబాటులోకి వస్తాయి. ఏ ప్రమాదం సంభవించినా, జిల్లాలో ఎక్కడ ఘటన జరిగినా ఈ యాప్ సాయంతో క్షణాల్లో అత్యవసర వైద్యసేవల వాహనం సంఘటనా స్థలానికి చేరుకుంటుంది. సమీపంలో ఉన్న ఆస్పత్రి వైద్యులను అప్రమత్తం చేయడంతో పాటు ముందుగానే క్షతగాత్రుని రక్త గ్రూపులను సిద్ధం చేస్తుంది. దీనికి చేయాల్సిందల్లా ఒక్కటే.. కాల్ అంబులెన్స్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడమే అని పోలీసులు చెబుతున్నారు. ప్లే స్టోర్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకున్న కాల్ అంబులెన్స్ యాప్‌లో ఆ వ్యక్తికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని అందించాల్సి ఉంటుంది. బ్లడ్ గ్రూప్‌తో పాటు నివాసిత ప్రాంతం తదితర వివరాలను పూరించాలి. ఉదాహరణకు శ్రీకాకుళం నగరానికి చెందిన వ్యక్తికి ఇచ్ఛాపురంలో ప్రమాదం జరిగితే.. ఆ వ్యక్తికి సంబంధించిన పూర్తి వివరాలు ఈ యాప్‌లో నిక్షిప్తమై ఉంటే సమీపంలో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులు ఎంత దూరంలో ఉన్నాయి. అంబులెన్స్‌ల పరిస్థితి. ఆస్పత్రుల్లో ఉన్న రక్తనిల్వలు, ఆస్పత్రిలో ఉన్న వైద్యుని నుంచి అందరి ఫోన్ నంబర్లు కూడా పూర్తిగా అందుబాటులోకి వస్తాయి. అతికొద్ది సమయంలోనే ప్రమాదం బారిన పడిన వారిని ప్రాణాపాయం నుంచి కాపాడవచ్చు.

రిజిస్ట్రేషన్ చేసుకోండి..

రహదారిపై ప్రయాణిస్తున్న, వెళ్తున్న సందర్భాల్లో ఏదైనా ప్రమాదం జరిగితే క్షతగాత్రులను ఆస్పత్రికి తీసుకెళ్లడానికి ముందుకు వచ్చేవారు కారు. ఏమైనా పోలీస్ కేసులు అవుతాయేమోనన్న సందేహాలు అందరిలో గతంలో ఉండేవి. దీంతో చాలా మంది ప్రమాద బాధితులను కాపాడడానికి ముందుకు వచ్చే వారు కాదు. ఇప్పుడా పరిస్థితి మారిపోయింది. ఈ యాప్‌లో పేర్లు నమోదు చేసుకున్న వారికి ప్రత్యేకంగా శిక్షణ కూడా ఇవ్వనున్నారు. వారికి బ్యాడ్జీలను కూడా ఇస్తారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఈ యాప్ డౌన్‌లోడ్ చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పోలీసులు చెబుతున్నారు. ప్రమాదంలో ఎవరు గాయపడినా సమీపంలో ఆస్పత్రికి నిర్భయంగా చేర్చి వారి ప్రాణాలను కాపాడాలని సూచిస్తున్నారు.

వినియోగించుకోండి



రాష్ట్రంలోనే తొలిసారిగా జిల్లాలో అమలుచేయనున్న కాల్ అంబులెన్స్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి. ముఖ్యంగా గ్రామీణ, అర్బన్ ప్రాంత యువత ముందుకు రావాలి. ప్రమాదంలో గాయపడిన వారిని సమీపంలో ఆస్పత్రికి తీసుకువచ్చి క్షతగాత్రుల ప్రాణాలను కాపాడేందుకు ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుంది. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి తగిన శిక్షణను ఇస్తాం. వారికి బ్యాడ్జీలను కూడా ఏర్పాటుచేస్తాం. ప్రమాదంలో క్షతగాత్రులకు సహాయపడేందుకు ముందుకు రావాలి.

– సీఎం త్రివిక్రమ వర్మ, ఎస్పీ

గమనం ఓ కవనం

▶మొదటిపేజీ తరువాయి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)లో బీటెక్ చదువు పూర్తయిన తర్వాత కొంతకాలం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగం చేశా. కానీ సివిల్స్ సర్వీసు ఆలోచన మాత్రం మనసును తొలిచేసేది.

ఏపీ స్టడీ సర్కిల్‌లోనే ప్రిపరేషన్...

హైదరాబాద్‌లోని లోయర్ ట్యాంక్‌బండ్ వద్దనున్న ఏపీ స్టడీ సర్కిల్‌లో సివిల్స్ ప్రిపరేషన్ కోసం చేరా. మ్యాథ్స్, మెకానికల్ ఇంజనీరింగ్ ఆప్షనల్ సబ్జెక్ట్‌లతోనే తొలుత ప్రిపరేషన్. కానీ సిలబస్ చాలా విస్తృతమే గాక వాటితో ప్రిపేరయ్యేవారూ తక్కువే. తొలి ప్రయత్నంలో ప్రిలిమినరీ కూడా దాటలేకపోయా. స్టడీ సర్కిల్‌లో పరిచయాలు పెరిగిన తర్వాత వారి సూచనలతో జాగ్రఫీ, తెలుగు సాహిత్యం సబ్జెక్ట్‌లకు మారిపోయా. ఈ సబ్జెక్ట్‌లే నా జీవితంలో చాలా కీలక ఘట్టాలకు భూమిక అవుతుందని ఆ రోజైతే నేను ఊహించలేదు. సివిల్స్ ప్రిపరేషన్‌లో ఉండగానే గ్రూప్–2 నోటిఫికేషన్ వచ్చింది. అవే సబ్జెక్ట్‌లతో ప్రయత్నిస్తే ఏసీటీవో ఉద్యోగం వచ్చింది. తొలి పోస్టింగ్ కూడా సొంత జిల్లాలోని పార్వతీపురంలోనే. సెలవు పెట్టి మళ్లీ సివిల్స్ ప్రిపరేషన్ కొనసాగించా. మూడో ప్రయత్నం (2013)లో నా చిరకాల స్వప్నం నెరవేరింది. ఎస్సీ కేటగిరీలో ఆంధ్రప్రదేశ్ నుంచి నాదే ఫస్ట్ ర్యాంకు. అలా ఏపీ క్యాడర్ వచ్చింది.

స్నేహితుల సహకారం...

ఏపీ స్టడీ సర్కిల్‌లో నా రూమ్‌మేట్స్‌లో రమేష్‌కు ఐఆర్ఎస్ వచ్చింది. మరో మిత్రుడికి రైల్వే ట్రాఫిక్ సర్వీస్ (ఐఆర్‌టీఎస్). మేమంతా మాక్ ఇంటర్వ్యూలకు ఎక్కడకూ వెళ్లలేదు. మాలోమేమే బోర్డుగా ఏర్పడి ఒక్కొక్కర్నీ అరగంట పాటు ఇంటర్వ్యూ చేసేవాళ్లం. అదంతా ల్యాప్‌టాప్‌తో రికార్డు చేసి చూసుకొనేవాళ్లం. మేమేమి తప్పులు చేస్తున్నామో తెలుసుకొని సరిచేసుకొనేవాళ్లం. అందుకే మన జీవితంలో మనం ఎంచుకునే స్నేహితులను బట్టి కూడా విజయం ఆధారపడి ఉంటుందని పెద్దలు చెబుతూ ఉంటారు.

గిరిజనులతో అనుబంధం...

ఐఏఎస్ అధికారిగా నా తొలి పోస్టింగ్ విశాఖ జిల్లాలోని పాడేరు సబ్ కలెక్టర్‌గా. అక్కడ 11 నెలలే పనిచేసినా గిరిజనులతో అనుబంధం ఏర్పడింది. అదే సమయంలో మూడు నెలలు పాడేరు ఐటీడీఏ ఇన్‌చార్జ్ ప్రాజెక్టు అధికారిగా కూడా పనిచేశా. భూ సంబంధిత వివాదాల సహా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న గిరిజనుల సమస్యలెన్నింటినో పరిష్కరించే అవకాశం అలా కలిగింది. ప్రతి గురువారం కోర్టు తప్పనిసరి. వారి గ్రామానికెళ్లి వారి పెద్దల సమక్షంలోనే భూవివాదాలు పరిష్కరించేవాణ్ని. ఆదివాసీ దినోత్సవం విజయవంతంగా నిర్వహించి ముఖ్యమంత్రి, ఉన్నతాధికారుల ప్రశంసలు పొందా. గత ఏడాది నవంబర్ 16వ తేదీన సీతంపేట ఐటీడీఏ ప్రాజెక్టు డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించా.

తెలుగు సాహిత్యం రుచి చూశా...

సివిల్స్ ప్రిపరేషన్ కోసమే తెలుగు సాహిత్యం సబ్జెక్ట్ ఎంచుకున్నా మాతృభాష రుచి చూశా. అంతేకాదు వృత్తి జీవితంలో ఎన్నో సమస్యలను భిన్న కోణాల్లో



భార్యాపిల్లలతో..

పరిశీలించడానికీ ఉపయోగపడుతుంది. గిరిజనుల భూసమస్యలను పరిష్కరించడానికి రాచకొండ విశ్వనాథ శాస్త్రి (రావి శాస్త్రి) రాసిన 'అల్పజీవి' నవల. మనస్తత్వ శాస్త్రం ఆధారంగా తెలుగులో తొలి నవల అది. సామాన్యులకు చిన్న చిన్న సమస్యలే అయినా పెద్దవిగా కనిపిస్తాయి. ఆ చిన్న సమస్యనే వారి కోణంలో ఆలోచించి పరిష్కరిస్తే వారికి పెద్ద ఊరట. అలా దశాబ్దాల సమస్యలకు పరిష్కారం లభించిన ఎంతోమంది పాడేరు ప్రాంతం నుంచి ఇప్పటికీ నన్ను అభిమానంతో కలవడానికి సీతంపేట వస్తుంటారు.

కవిత్వమే మమ్మల్ని కలిపింది...

తెలుగు సాహిత్య పరిజ్ఞానంతో కవిత్వం రాయడం వచ్చేసింది. అదే నన్నూ, మా గృహ'లక్ష్మి'నీ ఒక్కటి చేసింది. ఆమె పూర్వీకులదీ విజయనగరమే. వాళ్ల నాన్న డోల పాపుడు హైదరాబాద్‌లో ఏపీఎస్పీ ఏఎస్సైగా రిటైరయ్యారు. ఏపీ స్టడీసర్కిల్‌లో జాగ్రఫీ క్లాస్‌లో పరిచయమైనా తెలుగులో నేను చెప్పే కవిత్వమే ఆమెను బాగా ఆకట్టుకుంది. 2007 సంవత్సరంలో నేను గ్రూప్–2, ఆమె గ్రూప్–1 ఉద్యోగాలు సాధించాం. మా ఇద్దరి తొలి పోస్టింగ్ కూడా విజయనగరం జిల్లాలోనే. ఆమెకు పాచిపెంట మండల ఎంపీడీవో. నేను విజయనగరంలో ఏసీటీవో. అలా కలిసి వచ్చిన సంబంధంతోనే ఇరువైపుల పెద్దలను ఒప్పించి 2009, ఫిబ్రవరి 13న ఒక ఇంటివారమయ్యాం. ఆమె సపోర్టుతోనే సెలవు పెట్టి సివిల్స్ ప్రిపరేషన్ మరింత పెంచా. హైదరాబాద్‌లో ఖర్చుకు ఆమె డబ్బులు పంపేవారు. ఐఏఎస్ సాధించడంలో ఆమె పాత్ర ఉంది. ఇప్పుడు ఇక్కడే అదనపు ప్రాజెక్టు డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు.

కొత్త ప్రదేశమంటే చూడాల్సిందే....

జాగ్రఫీ పరిజ్ఞానం కూడా నాకు వృత్తిలో ఉపయోగపడుతోంది. అంతేకాదు కొత్త ప్రదేశాలు సందర్శించే (టూరిజం) హాబీ ఏర్పడటానికీ అదే కారణం. ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బొర్రా గుహల ప్రత్యేకత, చారిత్రక నేపథ్యం, శాస్త్రీయ విశేషాలతో తెలుగులో కరపత్రం రూపొందించా. ఆ వివరాలతో బొర్రా గుహల వద్ద బోర్డు కూడా ఏర్పాటు చేయించా. గిరిజనుల సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించేలా అరుకులో ట్రైబల్ మ్యూజియంను తీర్చిదిద్దా. అక్కడికి 14 కిలోమీటర్ల దూరంలో ఉన్న కొల్లాపుట్ అనే గిరిజన గ్రామం నుంచి కొంతమంది యువకులు గ్రీవెన్స్‌సెల్‌కు వచ్చి అక్కడున్న చిన్న జలపాతం గురించి చెప్పారు. అక్కడికెళ్లి చూస్తే నాకు బాగా నచ్చింది. అధికారులతో మాట్లాడి అక్కడ చెక్ డ్యామ్, దానిపై ఫుట్ ఓవర్ బ్రిడ్జి కట్టించా. పిల్లలు ఎంజాయ్ చేయడానికి అదో ఈతకొలనులా ఉండటంతో ఇప్పుడది 'కొల్లాపుట్ జలతరంగిణి' పేరుతో పర్యాటక ప్రాంతంగా మారిపోయింది. చిన్నప్పుడు బయట ప్రాంతాలను సందర్శించే అవకాశం లేకపోయింది. కానీ ఇప్పుడు టూరిజం హాబీ అయిపోయింది. ఈ ఆసక్తితోనే ఇప్పుడు సీతంపేట ఐటీడీఏ పరిధిలోనూ పర్యాటక ప్రాంతాల (టూరిస్ట్ స్పాట్)ను అభివృద్ధి చేయడానికి ఓ బృహత్తర ప్రణాళికను సిద్ధం చేస్తున్నా. సంక్షేమ పథకాలను గిరిజనులకు పక్కాగా అందేలా చేయడానికి విభిన్న మార్గాల్లో ప్రయత్నిస్తున్నా. ముందుగా పథకాల సమాచారం వారికి తెలిసేలా 'గిరి జాగృతి' పేరుతో ప్రతి గ్రామానికీ దినపత్రికలు వెళ్లే ఏర్పాట్లు చేస్తున్నా.

నాన్న చూస్తారనే భయంతో...

మా నాన్న లోతేటి సన్యాసప్పడు అరుకు, అనంతగిరి తదితర గిరిజన ప్రాంతాల్లోనే హెల్త్ అసిస్టెంట్‌గా ఎక్కువ కాలం పనిచేశారు. ఆయనకు తొలి పోస్టింగ్ కూడా పాడేరులోనే. ధర్మవరం నుంచి వెళ్లి వచ్చేవారు. సాయంత్రం ఇంటికొచ్చిన వెంటనే నేనేమి చదువుతున్నానో, స్కూల్‌లో ఏమి చెప్పారో పుస్తకాలు తెమ్మని చూసేవారు. ఇక పరీక్షలొస్తే ఇంటి దగ్గర కూడా ప్రశ్నాపత్రాల్లో ప్రశ్నలు అడిగి నేను ఎలా రాశానో తెలుసుకునేవారు. ఆ సబ్జెక్ట్ ఆయనకు తెలిసినా తెలియకపోయినా సరే! అలా నాన్న చూస్తారనే భయంతోనే నేను జాగ్రత్తగా చదివేవాణ్ని. తప్పు వచ్చిందంటే అది మరోసారి పునరావృతం గాకుండా చూసుకునేవాణ్ని. ఆ అలవాటే ఐఏఎస్ అధికారినయ్యే అదృష్టాన్ని తెచ్చింది. అంతేకాదు బాధ్యతల నిర్వహణలోనూ అంతే జాగ్రత్త వహిస్తా. ఇంటిని చక్కదిద్దడంలో కీలక పాత్ర అమ్మ కృష్ణవేణిదే. ఊర్లో అందరికీ కృష్ణమ్మ. అన్నయ్య మధుకుమార్ ఆదాయపన్ను శాఖ ట్రిబ్యునల్‌లో ఉద్యోగి.

చిరంజీవి అంటే అభిమానం...

స్కూల్ డేస్ నుంచి కూడా సినిమాలు ఎక్కువ చూసేవాణ్ని. చిరంజీవి అంటే పిచ్చి అభిమానం. చివరకు పేపర్లలో వచ్చే అతని సినిమా ప్రకటనలు కట్ చేసి పుస్తకంలో అతికించేవాణ్ని. దినపత్రికల్లో వచ్చే ముఖ్యమైన కరెంట్ అఫైర్స్ వార్తలనూ అలాగే దాచేవాణ్ని. అందుకే నేను క్విజ్, ఎస్సే రైటింగ్‌లో స్కూల్ టాపర్. ఆ అలవాటు వల్లే సాక్షి తదితర పత్రికల్లో వచ్చే ఎడిటోరియల్స్, పోటీపరీక్షల మెటీరియల్‌నూ ఫైలింగ్ చేసుకొనేవాణ్ని. గ్రూప్–2, సివిల్స్ పరీక్షల్లో విజయానికీ అదొక కారణం.


నేను చదివిన స్కూల్ కోసం...

నేనే కాదు టీచర్ల పిల్లలు కూడా ధర్మవరం హైస్కూల్‌లోనే చదివేవారు. అప్పటి బ్యాచ్ 60 మంది కలిసి మూడేళ్ల క్రితం బహుదా సేవాసంస్థను ఏర్పాటు చేశాం. ఆ సంస్థ ఆధ్వర్యంలో ఆ స్కూల్‌లో ఏటా సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్నాం. ఇది వారిలో స్ఫూర్తి నింపడానికి ఎంతో ఉపయోగపడుతోంది. ఎవరు ఏ కోణంలో చూసినా సత్యం ఒక్కటే, ఎవ్వరు ఎలా పూజించినా దేవుడు ఒక్కడే అన్న రుగ్వేదంలో ఒక శ్లోకం ఆధారంగా సంస్థకు 'బహుదా' అని పేరు పెట్టా. ఇశాన్ గౌతమ్, సోహామ్ నందన్ అని మా ఇద్దరు పిల్లల నామకరణం చేసింది కూడా అలా ఆలోచించే.'

పనుల వేగవంతానికి మరిన్ని యంత్రాలు

హిరమండలం:

వంశధార రిజర్వాయర్ పనుల వేగవంతానికి మరిన్ని యంత్రాలను పెట్టినట్లు వంశధార ఈఈ సీతారాం నాయుడు, పాలకొండ ఆర్డీవో రెడ్డి గున్నయ్యలు తెలిపారు. శనివారం పాడలి తులగాం రెవెన్యూ పరిధిలోని వరినాట్ల తొలగింపు, పొలం గట్లు చదును పనులను వారు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు రెండు రెవెన్యూ పరిధిలో భూ సేకరణకు అవసరమైన మట్టి సేకరణకు అడ్డుగా ఉన్న పొలాలను



దుగ్గుపురం రెవెన్యూ పరిధిలో వరి నాట్లు తొలగిస్తున్న ట్రాక్టర్లు

చదును చేసేందుకు 8 పొక్లెయిన్లు, సుమారు 25 ట్రాక్టర్లను తెచ్చామన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన సమయానికి పనులు పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నారన్నారు. నిర్వాసితులకు సమస్యలు ఉంటే ప్రతిశనివారం ప్రత్యేక సెల్‌లో చెప్పుకోవాలని సూచించారు. ఇన్‌చార్జి డీఎస్పీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పనులు సజావుగా జరిగేందుకు పోలీసు బలగాలను మోహరించామని అవసరమైతే మరిన్ని బలగాలను తెచ్చి శాంతి భద్రతకు విఘాతం కలగకుండా పనులు చేయిస్తామన్నారు. వీరితో పాటు తహసీల్దార్ ఎం.కాళీప్రసాద్, డీఈ బ్రహ్మానందం పలువురు వంశధార, రెవెన్యూ, పోలీసు అధికారులు ఉన్నారు. దుగ్గుపురంలో దళితుల ఇళ్లకు నష్ట పరిహారం చెల్లించాలని పలువురు కోరారు.

హిందీ పండిట్ పోస్టుల భర్తీ లేనట్లే!

- డీఎస్సీ నిర్వహించినా వారికి అవకాశం అనుమానమే..
- డీఎస్సీ–2002 నోటిఫైడ్ పోస్టుల కంటే అత్యధికంగా భర్తీలు
- తాజాగా 83 మందికి పోస్టింగ్‌లు
- గతంలో కాదన్న రాష్ట్ర అధికారులే తాజా భర్తీలకు ఆదేశించిన వైనం
- డీఎస్సీ 2002 అన్‌ట్రైన్డ్ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం

శ్రీకాకుళం:

రాష్ట్ర ప్రభుత్వం ఇకపై డీఎస్సీలు నిర్వహించినా అందులో హిందీపండిట్ పోస్టులు ఉండే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. డీఎస్సీ–2002 ద్వారా పరీక్ష రాసిన అభ్యర్థుల్లో నోటిఫైడ్ పోస్టుల కంటే దఫదఫాలుగా అత్యధికంగా భర్తీచేయడమే దీనికి కారణం. నోటిఫైడ్ పోస్టుల కంటే అధికంగా భర్తీ చేయడం సాధ్యం కాకపోయినా డీఎస్సీ –2002 హిందీపండిట్ పోస్టుల భర్తీమాత్రం ఇందుకు విరుద్ధంగా జరిగింది. కోర్టు తీర్పుపేరిట పలువురు విద్యాశాఖ అధికారులు నోటిఫైడ్ పోస్టుల కంటే అధికంగా భర్తీ చేశారు. డీఎస్సీ–2002లో 339 హిందీపండిట్ పోస్టులను నోటిఫైడ్ చేశారు. అప్పట్లో కొన్ని రాష్ట్రేతర శిక్షణా కేంద్రాల్లో శిక్షణ పొందిన వారికి పోస్టింగ్‌లు ఇవ్వవద్దని చెప్పడంతో రాష్ట్రంలో చదివినవారికి మాత్రం పోస్టింగ్‌లు ఇచ్చారు. దీంతో ఇతర రాష్ట్రాల్లో శిక్షణ పొందిన వారు కోర్టును ఆశ్రయించగా అక్కడ వారికి అనుకూలంగా తీర్పు వచ్చింది. వీరందరికి పోస్టింగ్‌లు ఇవ్వడంతో నోటిఫైడ్‌పోస్టులన్నీ భర్తీ అయిపోయాయి. అటు తర్వాత మరికొందరు కోర్టును ఆశ్రయించగా వారికి కూడా కోర్టులో అనుకూలంగా తీర్పువెలువడింది. ఇలా అభ్యర్థులంతా కోర్టును ఆశ్రయించినప్పుడల్లా వారికి అనుకూలంగా తీర్పువచ్చింది. ఇటువంటి వారందరికి పోస్టింగ్‌లు ఇచ్చేందుకు అధికారులు అప్పట్లో పెద్ద ఎత్తున వసూళ్లు చేశారన్న ఆరోపణలు కూడా వచ్చాయి. ఓ విధంగా చెప్పాలంటే డీఎస్సీ 2002 హిందీపండిట్ పోస్టుల భర్తీ కొందరు అధికారులకు కల్పవృక్షంగా మారిందన్న వ్యాఖ్యానాలు కూడా వినిపించాయి. ఇలా పలువురు అధికారులు డీఎస్సీ 2002లో పరీక్ష రాసిన హిందీపండిట్‌లలో 399 మందికి పోస్టింగ్‌లు ఇచ్చారు. దీంతో కొందరు అభ్యర్థులు రాష్ట్రాధికారులను ఆశ్రయించి నోటిఫైడ్ పోస్టుల కంటే అధికంగా ఎలా భర్తీ చేశారని, ఆ వివరాలను తెలపాలని సమాచార హక్కు చట్టం ద్వారా కోరారు. అప్పుడు స్పందించిన రాష్ట్ర అధికారులు ఇకపై డీఎస్సీ 2002 హిందీపండిట్ పోస్టులను భర్తీ చేయవద్దని ఆదేశిస్తూ ఇక మీదట జరిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అప్పటి నుంచి భర్తీలు జరపకపోగా తాజాగా శనివారం మరో 83 మందికి పోస్టింగ్‌లు ఇవ్వడం గమనార్హం. గతంలో భర్తీలు జరపవద్దన్న అధికారులే తాజా భర్తీలకు అనుమతినివ్వడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలోని ఓ శాసనసభ్యుని బంధువు, 'ముఖ్య'నేతకు సమీప బంధువునని చెప్పుకుంటున్న వ్యక్తి చక్రం తిప్పి తాజా భర్తీలు చేయించినట్లు విద్యాశాఖలోని కొందరు ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. కారణం ఏదైనప్పటికీ నోటిఫైడ్ పోస్టుల కంటే 150 వరకు అధికంగా పోస్టులు భర్తీచేయడంపై పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం 83 మందికి పోస్టింగ్‌లు ఇవ్వగా, అంతస్థాయిలో హిందీపండిట్ పోస్టులు ఖాళీగా లేకపోవడంతో ఎస్‌జీటీ పోస్టులలో వీరిని నియమించారు. భవిష్యత్‌లో ఖాళీ అయ్యే హిందీపండిట్ పోస్టులలో ఇటువంటి వారినందరినీ బదలాయిస్తూ రావాలి. ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు హిందీపండిట్ పోస్టులు డీఎస్సీలో నోటిఫై అయ్యే అవకాశాలు ఉండవు.

అన్‌ట్రైన్డ్ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం

డీఎస్సీ 2002 అన్‌ట్రైన్డ్ హిందీ పండిట్ అభ్యర్థుకు తీవ్ర అన్యాయం జరిగిందనే చెప్పాలి. అప్పట్లో బ్యాక్‌లాగ్‌గా ఉండిపోయిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, పోస్టుల భర్తీకి అన్‌ట్రైన్డ్ డీఎస్సీని నిర్వహించారు. అప్పట్లో ఉన్న ఉమ్మడి రాష్ట్రంలో శ్రీకాకుళం మినహా, మిగిలిన అన్నజిల్లాల్లో అన్‌ట్రైన్డ్ హిందీపండిట్ల పోస్టింగ్‌లు ఇచ్చినా శ్రీకాకుళంలో మాత్రం భర్తీలు జరగలేదు. అన్‌ట్రైన్డ్ హిందీ పండిట్‌లకు జిల్లాలో పోస్టింగ్‌లు ఇవ్వకపోయినా మిగిలిన కేటగిరీలైన తెలుగు, ఉర్దూ, సంస్కృతం పండిట్‌పోస్టులతో పాటు ఎస్‌జీటీ అన్‌ట్రైన్డ్ అభ్యర్థులకు మాత్రం పోస్టింగ్‌లు ఇచ్చారు. అప్పట్లో అన్‌ట్రైన్డ్ అభ్యర్థుల కోసం విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్‌లో అన్‌ట్రైన్డ్ హిందీ పండిట్‌ల కోసం సుమారు 100 పోస్టులను నోటిఫై చేశారు. అయితే వీరికి పోస్టింగ్‌లు ఇవ్వకపోవడంతో వీరు కూడా కోర్టును ఆశ్రయించారు. వీరందరికి పోస్టింగ్‌లు ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. ఈ తీర్పును మాత్రం ఏ అధికారీ పట్టించుకోలేదు. ట్రైన్డ్ హిందీపండిట్‌లకు మాత్రం నోటిఫైడ్ పోస్టుల కంటే అధికంగా పోస్టింగ్‌లు ఇవ్వడం వెనుక కొందరు విద్యాశాఖాధికారుల అవినీతి, కొన్ని శిక్షణా కేంద్రాల యజమానుల వసూళ్ల పాత్ర ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందులో వాస్తవమెంత అన్నది అటుంచితే నోటిఫైడ్ పోస్టుల కంటే అధికంగా భర్తీలు చేయడం భవిష్యత్‌లో హిందీపండిట్ పోస్టులు భర్తీలు లేకుండా చేయడంపై పలువురు ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి

ఎచ్చెర్ల క్యాంపస్: కొయ్యాం పంచాయతీ నిమ్మవానిపేటకు చెందిన వృద్ధుడు నిమ్మ సీతయ్య (60) చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. సీతయ్య తరచూ అనారోగ్యానికి గురవుతుండటంతో జీవితంపై విరక్తి చెంది ఈ నెల 16న నీటిలో చీమలమందు కలుపుకుని తాగాడు. వెంటనే కుటుంబ సభ్యులు శ్రీకాకుళం రిమ్స్‌లో చేర్పించారు. చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. శనివారం పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఎచ్చెర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

ఎచ్చెర్ల క్యాంపస్: ముద్దాడ గ్రామానికి చెందిన వివాహిత పిసిని భార్గవీ దేవి కుటుంబ కలహాల నేపథ్యంలో శనివారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. భర్త, కుటుంబ సభ్యులతో వాగ్వాదం అనంతరం కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యకు ప్రయత్నించింది. వెంటనే స్పందించిన కుంటుంబ సభ్యులు శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం అక్కడి నుంచి విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. ఎచ్చెర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో మహిళకు గాయాలు

పాతపట్నం: విద్యుత్ లైన్ తగలడంతో మహిళ గాయపడిన సంఘటన పాతపట్నం మేజర్ పంచాయతీ పరిధిలోని శివ శంకర్ కాలనీలో శనివారం చోటుచేసుకుంది. మండలంలోని పెద్దలోగిడి గ్రామానికి చెందిన పిట్టా పార్వతమ్మ ఇక్కడి రెండో లైన్‌లో మూడు అంతస్తుల బిల్డింగ్‌పై పనిచేస్తుండగా ప్రమాదవశాత్తూ విద్యుత్ మెయిన్ వైర్లు తగిలాయి. విద్యుత్ షాక్ కొట్టడంతో అక్కడి నుంచి కింద పడిపోయింది. తీవ్రంగా గాయపడిన పార్వతమ్మను తోటి కార్మికులు పాతపట్నం సామాజిక ఆస్పత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందిస్తున్నారు.



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కార్మికురాలు పార్వతమ్మ

లారీ ఢీకొని తాపీమేస్త్రి మృతి



మృతి చెందిన లింగరాజు

మందస : లారీ ఢీకొని తాపీమేస్త్రి మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. మందస మండలంలోని ఉద్దాన ప్రాంతమైన కె.జగన్నాథపురం గ్రామానికి చెందిన కార్జి లింగరాజు(35) తాపీమేస్త్రిగా పనిచేస్తున్నాడు. శనివారం ఉదయం పనికి బయలుదేరిన లింగరాజు బిన్నళ మదనాపురం సమీపంలో పెట్రోల్ బంక్ వద్ద ఆయిల్ కొట్టడానికి ద్విచక్ర వాహనం తిప్పుతుండగా ఇచ్ఛాపురం నుంచి పలాస వైపు వెళ్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లింగరాజు రోడ్డుపై పడటంతో తలకు బలమైన గాయం తగిలింది. దీంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. ఇంటి నుంచి బయలుదేరిన కొద్ది నిమిషాలకే లింగరాజు మరణవార్త అందడంతో భార్య పార్వతి, కుమార్తె శిరీషా, కుమారుడు మనోజ్‌లు దుఃఖసాగరంలో మునిగిపోయారు. సంఘటన స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపించారు. సోంపేట ఎస్‌ఐ భాస్కరరావు(మందస ఇన్‌చార్జి) కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పలాస ప్రభుత్వాస్పత్రికి తరలించారు.



సంఘటన స్థలంలో రోదిస్తున్న కుటుంబ సభ్యులు

కాన్‌కాస్ట్ కార్మికులకు వేతన బకాయిలు చెల్లించాలి



తహసీల్దార్ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరుతున్న కాన్‌కాస్ట్ కార్మికులు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ):

కాన్‌కాస్ట్ కార్మికుల వేతన బకాయిలను తక్షణమే చెల్లించాలని, లేనిపక్షంలో ప్రభుత్వ యంత్రాంగాన్ని దిగ్బంధిస్తామని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.గోవిందరావు హెచ్చరించారు. శ్రీకాకుళం నగరంలో శనివారం తహసీల్దార్ కార్యాలయం నుంచి కార్మిక శాఖ కార్యాలయం వరకు కార్మికులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయగా స్వల్ప తోపులాట చోటుచేసుకుంది. గోవిందరావుతో పాటు 30 మంది కాన్‌కాస్ట్ కార్మికులను అరెస్టు చేసి రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ కాన్‌కాస్ట్ పరిశ్రమలో 650 మందికి పైగా కార్మికులు పనిచేస్తున్నారని, వారందరికి మార్చి నెల బకాయిపడిన వేతనాలు చెల్లించకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ప్రభుత్వ అండతో యాజమాన్యం కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతోందని మండిపడ్డారు. ఈఎస్‌ఐ వైద్య సదుపాయాలు అందక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కార్మిక సమస్యలపై ఈ నెల 21న చలో కలెక్టరేట్ నిర్వహించనున్నామని ప్రకటించారు. అరెస్టు చేసిన వారిని సాయంత్రం సొంత పూచీకత్తులపై విడిచిపెట్టారు. నిరసన కార్యక్రమంలో కాన్‌కాస్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు టి.రాము, డి.కాళిదాసు, తిరుపతి, అప్పలనాయుడు, అప్పారావు, సి.హెచ్ రమణబాబు, అసిరినాయుడు, రామచంద్రరాజు, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు

రాజాం సిటీ: రాజాం పట్టణంలోని మల్లయ్యపేటకు చెందిన మహిళపై అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు చేశామని హెచ్‌సీ గోవిందరాజు తెలిపారు. రాజాంకు చెందిన యమ్మల బాలరాజు శనివారం ఒంటరిగా ఉన్న మహిళ ఇంట్లో దూరి అసభ్యకరంగా ప్రవర్తించాడు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని హెచ్‌సీ పేర్కొన్నారు.

రెవెన్యూ ఉద్యోగిపై విచారణ

శ్రీకాకుళం పాతబస్టాండ్: రెవెన్యూ శాఖలో పనిచేస్తూ తెలుపు రంగు రేషన్‌కార్డు కలిగి ఉన్న రణస్థలం తహసీల్దారు కార్యాలయం ఆర్‌ఐ ఎస్.కృష్ణవేణిపై శనివారం కలెక్టరేట్ ఏఓ రమేష్ తన చాంబర్‌లో విచారణ చేపట్టారు. ఈమె కుమారుల చదువులకు, ఉపకార వేతనాలకు, ఇతర ప్రభుత్వ సంక్షేమాలకు ఈ కార్డుని ఉపయోగించిందనే అభియోగాలు ఉన్నాయి. ఈ అభియోగాలు నమోదై ఏడాది గడిచినా ఈ విషయాన్ని ఇప్పటి వరకు కలెక్టరేట్ అధికారులు గోప్యంగా ఉంచే ప్రయత్నం చేశారు. అయితే సీఎం డ్యాస్ బోర్డులో ఫిర్యాదు ఉండటం, అక్కడ నుంచి ఆదేశాలు రావడంతో అధికారులు విచారణ చేపట్టారు. అయితే విషయాలేవీ బయటకు రాలేదు. తూతూమంత్రంగా విచారణ చేసేందుకు ఏఓపై ఒత్తిళ్లు వచ్చినట్లు సమాచారం. రెవెన్యూ శాఖలో కీలక వ్యక్తులు ఆమెను కాపాడుతున్నారని తెలుస్తోంది.

భవిష్యం

మేషం: పరిస్థితులు అనుకూలించవు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బాధ్యతలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. భూవివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొంత ఇబ్బందికరంగా ఉంటుంది. దూరప్రయాణాలు.

వృషభం: రాబడి ఆశాజనకమే. కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. మీ అంచనాలు నిజమవుతాయి. బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. వ్యాపారాలు ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.



మిథునం: ఆకస్మిక ప్రయాణాలు. కొత్తగా అప్పులు చేస్తారు. కష్టపడ్డా ఫలితం కనిపించదు. అనారోగ్య సూచనలు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం.

కర్కాటకం: ఉద్యోగాలు, వ్యాపారాలు లక్ష్యాలు సాధిస్తారు. గృహ, వాహనయోగాలు. కుటుంబంలో నూతనోత్సాహం. కళాకారులకు అనుకోని అవకాశాలు. దేవాలయాల సందర్శనం.

సింహం: ఆదాయం అంతగా కనిపించదు. భూవివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. కుటుంబ సమస్యలు. వ్యాపార, ఉద్యోగాల్లో ఇబ్బందులెదురవుతాయి. అనుకోని ప్రయాణాలు.

కన్య: అందరిలోనూ గౌరవం. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. సోదరులతో విభేదాలు తొలగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరం.

తుల: చిన్ననాటి స్నేహితులను కలుసుంటారు. భూములు, వాహనాలు కొంటారు. ఆశయాలు నెరవేరతాయి. వ్యాపార, ఉద్యోగులకు అనుకూల సమయం. విందు వినోదాలు.

వృశ్చికం: కుటుంబబాధ్యతలతో ఉక్కిరిబిక్కిరి. ఆస్తి వివాదాలు. సోదరులు, సోదరీలతో కలహాలు. అప్పులు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశాజనకం.

ధనుస్సు: కుటుంబసమస్యలు వేధిస్తాయి. కష్టానికి తగ్గ ఫలితం కనిపించదు. ఆస్తి వ్యవహారాలలో చికాకులు. మానసిక ఆందోళన. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి. దేవాలయ దర్శనాలు.

మకరం: రావలసిన సొమ్ము అందుతుంది. వివాదాల నుంచి బయటపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. భవిష్యత్‌పై కొత్త ఆశలు. వ్యాపార, ఉద్యోగాల్లో చిక్కులు తొలగుతాయి.

కుంభం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవర్తమానాలు. అదనపు రాబడి. కాంట్రాక్టులు పొందుతారు. జీవిత భాగస్వామి ద్వారా ఆస్తిలాభం. వ్యాపార, ఉద్యోగాల్లో నూతనోత్సాహం.

మీనం: దూరప్రయాణాలు. రాబడి కంటే ఖర్చులు అధికం. కార్యక్రమాలు నత్తనడకన సాగుతాయి. కృషి ఫలించదు. వ్యాపారాలు ముందుకు సాగవు. ఉద్యోగాలలో మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు

సేవలు

సోమవారం	మంగళవారం	బుధవారం	గురువారం	శుక్రవారం	శనివారం	ఆదివారం
సంస్కృతి	రైల్వే	ప్రజావసరాలు	మనకోసం	లైఫ్ స్టైల్	షాపింగ్	రవాణా

శ్రీకాకుళం పట్టణం నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ఆర్టీసీ సర్వీసుల వివరాలు

	సర్వీసు నంబరు	బస్సు బయలుదేరు సమయం		సర్వీసు నంబరు	బస్సు బయలుదేరు సమయం
విజయవాడ	3090	ఉ. 7.20 గం.లు	విజయవాడ	3055	సా. 4.45 గం.లు
విజయవాడ	3079	ఉ. 8.15 గం.లు	భద్రాచలం	3077	రా. 6.30 గం.ల
అమలాపురం	3103	ఉ. 9.00 గం.లు	ఒంగోలు	1900	రా. 7.00 గం.లకు
రాజమండ్రి	3105	ఉ. 9.45 గం.లు	విజయవాడ	2983	రా. 8.15 గం.లకు
రావులపాలెం	3085	ఉ. 10.15 గం.లు	విజయవాడ	3050	రా. 8.30 గం.లకు
రాజమండ్రి	3094	ఉ. 10.45 గం.లు	రాజమండ్రి	3098	రా. 9.15 గం.లకు
విజయవాడ	3048	ఉ. 11.45 గం.లు	అమలాపురం	3096	రా. 9.45 గం.లకు
రాజమండ్రి	3092	మ. 12.30 గం.లు	రాజమండ్రి	2808	రా.10.10 గం.లకు
హైదరాబాదు	2974	మ. 2.00 గం.లు	విజయవాడ	3088	రా.10.15 గం.లకు
విజయవాడ	3074	మ. 3.45 గం.లు	రామచంద్రాపురం	2858	రా. 1.00 గం.లకు
మనుగూరు	64352	మ. 4.00 గం.లు	విశాఖపట్టణం	నాన్‌స్టాప్	ప్రతి 10నిముషాలకు...

శ్రీకాకుళం పట్టణం నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రైవేటు బస్సు సర్వీసుల వివరాలు

శ్రీకాకుళం - విజయవాడకు

- కేవీఆర్ ట్రావెల్స్ – రాత్రి 7.15 నిమిషాలకు
- శాంభవి ట్రావెల్స్ (ఏసీ) – రాత్రి 7.30 నిమిషాలకు

హైదరాబాద్‌కు

- కోమిట్ల ట్రావెల్స్ (నాన్ ఏసీ) – సాయంత్రం 4.15 నిమిషాలకు
- కోమిట్ల ట్రావెల్స్ (ఏసీ) – సాయంత్రం 5.30 నిమిషాలకు
- నవీన్ ట్రావెల్స్ (నాన్ ఏసీ) – సాయంత్రం 4.15 నిమిషాలకు
- నవీన్ ట్రావెల్స్ (ఏసీ) – సాయంత్రం 4.45 నిమిషాలకు
- ఎస్‌వీఆర్ ట్రావెల్స్ – సాయంత్రం 4.30 గంటలకు

ఈ బస్సులన్నీ ఆస్పత్రి జంక్షన్ నుంచి బయలుదేరతాయి.

తిరుమల వివరాలు



తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వెళ్లింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం : గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

ఆదిత్యుని సమాచారం



- అరసవల్లి శ్రీసూర్య నారాయణస్వామికి ఆదివారం తెల్లవారు జామున 4 గంటలకు సుప్రభాతసేవ. అనంతరం ఉషఃకాలార్చన మంత్రపుష్పం, బాలభోగం, నిత్యపూజలు, స్వామివారికి విశేష పుష్పలంకరణ.
- 6 గంటల నుంచి భక్తులకు సర్వదర్శనం, నిత్య ప్రసాదం పంపిణీ. • మధ్యాహ్నం 12.30 గంటల వరకు ప్రత్యేక దర్శనం. • 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సూర్యనమస్కారాల సేవ.
- స్వామివారి పంచాయతన దేవతలకు విశేష అర్చనలు, సేవలు. • మధ్యాహ్నం 12 గంటలకు నిత్యాన్నదానం. • 12.30 గంటలకు మహారాజ భోగం. • నవగ్రహ మండపంలో సూర్యునికి ప్రత్యేక పూజలు, స్వామివారి సనాతన దేవతలకు విశేష అర్చనలు. • 2 గంటల నుంచి ప్రదక్షిణలకు అనుమతి. • సాయంత్రం 6 గంటలకు మంగళ హారతి. • రాత్రి 7 గంటలకు ఏకాంత సేవ.
- 8 గంటలకు పవళింపుసేవ. • ఆదివారం ఆర్జిత సేవలు ఉండవు.

శ్రీముఖలింగం పూజలు



- శ్రీముఖలింగేశ్వరునికి ఆదివారం ఉదయం ఐదు గంటలకు సుప్రభాతసేవ, అనంతరం లోక కల్యాణార్థం ఆలయ ధర్మకర్త పర్లాఖిముండి రాజావారి పేరిట ఏకవారాభిషేకం. ప్రత్యేక పూజలు
- 12:30 గంటలకు రాజావారి అన్నభోగం.
- ఒంటిగంట నుంచి రెండు వరకూ కవాటు బంధనం.
- 2 గంటల నుంచి సర్వదర్శనాలు
- సాయంత్రం 5:30 గంటలకు పూజలు, నీరాజనం, మంత్రపుష్పం.
- అనంతరం స్వామివారికి క్షీరాన్న భోగం.
- రాత్రి 8 గంటలకు పవళింపు సేవ.


సింహాచలం



- ఉదయం 4 గంటలకు సుప్రభాత సేవ, 5 గంటలకు ఆరాధన • ఉదయం 7 నుంచి దర్శనాలు ప్రారంభం • ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.15 వరకు రాజభోగం (దర్శనాలు నిలుపుదల) • మధ్యాహ్నం 12.15 నుంచి 2.30 వరకు దర్శనాలు • మధ్యాహ్నం 2.30 నుంచి 3 వరకు విరామం • మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 7 వరకు దర్శనాలు
- రాత్రి 7 నుంచి 8.30 వరకు ఆరాధన • రాత్రి 8.30 నుంచి 9 వరకు దర్శనాలు

గమనిక : రోజూ ఉదయం సుప్రభాత సేవలో పాల్గొనే భక్తులు రూ.100 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు. ఉదయం, రాత్రి జరిగే ఆరాధన సేవల్లో పాల్గొనే భక్తులు రూ.200 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు. అంతరాల యంలో అష్టోత్తర పూజలో రూ.200 టికెట్ (కపుల్) తీసుకుని పాల్గొనవచ్చు. ప్రతి గురువారం జరిగే స్వర్ణపుష్పార్చనకు భక్తులు రూ. 1,116 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు.

శ్రీకూర్మం...



- శ్రీకూర్మనాథాలయంలో ఆదివారం ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ, నిత్యాభిషేకం, నిత్యార్చన, ప్రాబోధిక, తిరువారాధన, మంగళాశాసనం, బాలభోగం, సర్వదర్శనం • మధ్యాహ్నం 12 గంటలకు రాజభోగం • రాత్రి 7 గంటలకు నిత్యతిరువారాధన, మంగళాశాసనం
- రాత్రి 8 గంటలకు పవళింపుసేవ

బులియన్

విశాఖపట్నం	
బంగారం(24సి. 10గ్రా.)	29,990–00
బంగారం(22సి. 10గ్రా.)	27,590–00
వెండి (కిలో)	40,500–00

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు (100 గుడ్లు)

విశాఖపట్నం	రూ. 362.00
విజయనగరం	రూ. 366.00
శ్రీకాకుళం	రూ. 366.00

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రెస్‌డ్	స్కిన్‌లెస్
₹ 90	₹135	₹ 155

శ్రీకాకుళం వాతావరణం

గరిష్టం	కనిష్టం
32.5 °	25.5 °

నేడు : ఉదయం వేడిగా ఉంటుంది. వర్షం పడుతుంది. గాలులు వీస్తాయి. మధ్యాహ్నం పొడిగా, సాయంత్రం నిర్మలంగా ఉంటుంది. గరిష్టం 32 డి. కనిష్టం: 26డి.

రేపు : ఉదయం వేడిగా ఉండవచ్చు. వర్షం పడవచ్చు. తేలికపాటి గాలులు వీయవచ్చు. సాయంత్రం నిర్మలం కావచ్చు. గరిష్టం: 32డి. కనిష్టం: 26డి.

మంగళవారం: ఉదయం కొద్దిగా వేడిగా ఉండవచ్చు. వర్షం పడవచ్చు. మధ్యాహ్నం వేడిగా, సాయంత్రం నిర్మలంగా ఉండవచ్చు. గరిష్టం : 29డి. కనిష్టం : 23డి.

బుల్లితెర

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 జ్యాక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 భవిత
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
రా.07.30 స్టార్ స్టార్ సూపర్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 మాధవయ్యగారి మనవడు
ఉ.09.30 సరోజ
మ.12.00 మేడమ్
సా.06.00 విజయేంద్ర వర్మ
రా.09.00 లంకేశ్వరి



మూవీస్ నౌ
ఉ.08.30 సిండ్రెల్లా
ఉ.10.35 టాయ్ స్టోరీ
మ.03.05 బిగ్ హీరో 6
సా.07.15 మోడరన్ టైమ్స్
రా.09.00 యాంట్-మ్యాన్




హెచ్‌బీవో
ఉ.06.00 ఆల్మోస్ట్ హీరోస్
ఉ.09.49 కుంగ్‌ఫు పాండా
మ.01.21 13 అవర్స్
సా.06.17 ద డార్క్ నైట్
రా.09.00 పాన్



స్టార్ మూవీస్
ఉ.06.15 బ్యాటిల్ ఎర్త్
ఉ.09.45 ద ఇంక్రెడిబుల్స్
మ.01.57 మేజ్ రన్నర్
సా.04.36 హోమ్ అలోన్ 3
సా.06.51 కుంగ్‌ఫు హ్యాసిల్



మా మూవీస్
ఉ.07.00 బిగ్‌బాస్ మారథాన్
మ.12.00 రాజుగారి గది
మ.03.00 ప్రేమిస్తే
సా.05.00 యమదొంగ
రా.10.30 తీన్‌మార్



జీ సినిమా
ఉ.07.59 ఫైటర్ నం.1
ఉ.10.21 ఏ ఫ్లయింగ్ జాట్
మ.01.37 హమ్ ఆప్‌కే హై కౌన్
సా.06.05 ఎంటర్‌టైన్‌మెంట్
రా.09.00 సింగ్ ఈజ్ బ్లింగ్

- కొనసాగుతున్న తాగునీటి కష్టాలు
- క్లోరినేషన్ చేయని నీరే సరఫరా

కుళాయిల్లో నిత్యం బురదనీరే

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ):

నగరవాసులను నిత్యం తాగునీటి కష్టాలు వెంటాడుతున్నాయి. నగరంలో కుళాయిల్లో వర్షాకాలంలో పుష్కలంగా నీరొచ్చినా అవి ఎందుకూ పనికిరాకుండా ఉండటంతో ఏం చేయాలో తెలియక పలు కాలనీ వాసులు ఆందోళన చెందుతున్నారు. మున్సిపాలిటీ నుంచి నగరపాలక సంస్థగా మారిన తర్వాత ఎంతో అభివృద్ధి చెందుతుందని అనుకున్న నగరవాసులకు.. పన్నుల భారం తప్ప మరే ఇతర సౌకర్యాలు పొందలేకపోతున్నారు. 15రోజులు క్రితం ఒడిశాలో గట్టిగా వర్షాలు పడి నాగావళి, వంశధార నదులు వరద పరవళ్లు తొక్కాయి. వరద వచ్చి వారాలు గడిచినా నగరపాలక సంస్థ నుంచి వచ్చే కుళాయిల్లో, ట్యాంకర్లతో సరఫరా చేసిన నీరు బురదమయంగానే ఉండటంతో మహిళలు అవస్థలు పడుతున్నారు. నిరుపేదలకు పత్యామ్నాయం లేకపోవడంతో ఆ నీటినే తాగాల్సి వస్తోంది. నదిలో నుంచి వచ్చే నీటిని క్లోరినేషన్ చేసి సరఫరా చేయాలని.. కానీ అలా చేస్తున్నట్లు కనిపించడం లేదని నగరవాసులు వాపోతున్నారు. అత్యధికంగా నిరుపేదలున్న వాంబే కాలనీ, హయాతీనగర్, చెరువు గట్టువీధి, ఫాజుల్‌బాగ్‌పేట, హడ్కో కాలనీ, బొందిలీపురం ప్రాంతాల్లోని వారంతా దీనినే తాగి జ్వరాల బారిన పడుతున్నారు. బురద నీరు వస్తున్న విషయాన్ని పలుమార్లు నగరపాలక అధికారులకు తెలియజేసినా.. పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు. చిన్నచిన్న వర్షాలకు ఇలా బురదనీరు వస్తుంటే వర్షాకాలమంతా బురదనీటితో ఇబ్బందులు తప్పేటట్లు లేవని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా నగరవాసుల తాగునీటి కష్టాలు తీర్చేందుకు ప్రజాప్రతినిధులు, నగరపాలక అధికారులు చొరవ చూపాలని కోరుతున్నారు.



కుళాయిల నుంచి వచ్చిన నీటి దుస్థితి

నేడు ఉపనిషన్మందిరంలో సమావేశం

శ్రీకాకుళం సిటీ: నగరంలోని ఉపనిషన్మందిరంలో ఆదివారం ఉదయం 10 గంటలకు వార్షిక జనరల్ బాడీ సమావేశం నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు గుమ్మా నగేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సభ్యులందరూ సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

చరిత్రకు సాక్ష్యాలు ఫొటోలు

- కలెక్టర్ ధనుంజయ రెడ్డి

శ్రీకాకుళం పాతబస్టాండ్ : ఫొటోలు, వీడియోలు చరిత్రకు సాక్ష్యాలుగా నిలిచిపోతాయని కలెక్టర్ కె.ధనుంజయ రెడ్డి అన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా శ్రీకాకుళం నగర ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో పలువురు ఫొటో జర్నలిస్టులను సన్మానించారు. తంగి హేమసుందర రాజు, పి.రాజేష్, డోల అప్పన్న, చిన్న, పి.సురేష్, బాలు, సురేష్, టెంక శ్రీను, కె.కొండబాబు, పండిత్ వేణుగోపాల్, తంగి గోపి, కృష్ణ, ఎం.చిన్నబాబులను దుశ్శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో ఎస్పీ త్రివిక్రమవర్మ, జేసీ చక్రధరబాబు, జేసీ–2 రజనీకాంతారావు, డీపీఆర్ఓ ఎల్.రమేష్, ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంక్యాణ వేణుగోపాల్, సీమా గౌరవాధ్యక్షుడు ఎస్.జోగినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య రక్షకు అనారోగ్యం

- వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి రొక్కం

శ్రీకాకుళం అర్బన్: జవహర్ బాల ఆరోగ్య రక్ష పథకానికి అనారోగ్యం చేకూరిందని, విద్యార్థుల నాడి పట్టి చూసే వైద్యులే కరువయ్యారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రొక్కం సూర్యప్రకాశరావు ధ్వజమెత్తారు. శ్రీకాకుళంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనేక మంది విద్యార్థులు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని చెప్పారు. వీరికి ప్రతినెలా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు అందించాల్సి ఉన్నా మూడు నెలలుగా వైద్యుల జాడే లేదన్నారు. పథకానికి సంబంధించి ఆరోగ్య రక్ష కార్డులు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం విద్యావ్యవస్థను భ్రష్టుపట్టించిందన్నారు. ఇప్పటికైనా బాల బాలికల ఆరోగ్యానికి భరోసా ఇచ్చేలా అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థులకు అండగా ఉంటూ వారి సమస్యలు పరిష్కరించే వరకు తీర్చే వరకూ వైఎస్సార్ సీపీ పోరాటం చేస్తుందన్నారు. సమావేశంలో పార్టీ నేతలు కోరాడ రమేష్, కొత్తపల్లి నారాయణరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రొక్కం సూర్యప్రకాశరావు

బీచ్ పరిశుభ్రతపై దృష్టి



గొర్రెల పెంపకందారులతో మాట్లాడుతున్న అధికారులు

గార: మండలంలోని పోర్టు కళింగపట్నం బీచ్ అపరిశుభ్రతపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన నేపథ్యంలో అధికారులు దృష్టి సారించారు. తహసీల్దార్ ఆర్నేపల్లి సింహాచలం, ఎంపీడీఓ పక్కి కాంతారావులు శనివారం బీచ్‌ను పరిశీలించి ఇసుక దిబ్బలపై ఉన్న మేకలు, గొర్రెల పెంపకందారులతో సమావేశం నిర్వహించారు. గొర్రెలు, మేకల మందలు బీచ్ పరిసరాల్లో ఉంచకూడదని సూచించారు. అనంతరం మందలు ఉంచే పాకలు, వలలు తొలగించారు. కార్యక్రమంలో సర్పంచ్ మైలపల్లి లక్ష్మీజనార్దనరావు, ఆర్ఐ డి.రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి కె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఈ-క్రాప్ నమోదు




ఈ-క్రాపింగ్‌ను పరిశీలిస్తున్న ఏఓ నవీన్

గార: మండలంలో పంట నమోదు ప్రక్రియ (ఈ–క్రాప్) పకడ్బందీగా నిర్వహిస్తున్నామని వ్యవసాయాధికారి పైలా నవీన్ తెలిపారు. శనివారం కొర్ని పరిధిలో నమెదు చేస్తున్న ఈ క్రాపింగ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 8714 హెక్టార్లు ఉండగా, వీటిలో వరి 6500 హెక్టార్లలో వరి సాగవుతోందని చెప్పారు. వేరుశనగ, మిరప, గంటి పంటలు కూడా సాగవుతున్నాయని తెలిపారు. పంటలు నష్టపోయిన సమయాల్లో ప్రభుత్వం ఆదుకోవడానికి, ధాన్యం కొనుగోలుకు ఈ–క్రాపింగ్ వీలు పడుతుందన్నారు. ఆయనతో పాటు ఏఈఓ జె.ఎరుకునాయుడు, ఎంపీఈఓలు పాల్గొన్నారు.

మైదానంలో వర్షపు నీరు తిష్ఠ

- క్రీడాకారుల శిక్షణకు తరచూ ఆటంకం

శ్రీకాకుళం న్యూకాలనీ: నగరంలోని కోడి రామ్మూర్తి స్టేడియంలో వర్షపునీరు భారీగా నిలిచిపోయింది. దీంతో క్రీడాకారుల సాధనకు ఆటంకం ఏర్పడింది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ద్రోణి ప్రభావం కారణంగా కురుస్తున్న వర్షాలతో మైదానంలోని లోతట్టు ప్రాంతాల్లో వర్షపునీరు చేరింది. దీంతో హాకీ, పుట్‌బాల్, కబడ్డీ, వాలీబాల్ క్రీడాకారులతోపాటు అథ్లెటిక్స్ క్రీడాకారుల శిక్షణకు విఘాతం ఏర్పడింది. ఒకవైపు శిక్షణ లేమి మరోవైపు రాష్ట్ర, జాతీయ స్థాయి టోర్నీల షెడ్యూల్స్ వెలువడంతో వారంతా ఆందోళన చెందుతున్నారు. వాకర్లు సైతం దూరంగా ఉన్నారు.



స్టేడియంలో వర్షపునీరు

కార్మికులను వేధింపులకు గురిచేయడం తగదు



రిలే నిరాహార దీక్ష శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం అర్బన్: ఏపీఎస్ ఆర్టీసీ శ్రీకాకుళం రెండో డిపోలో పనిచేస్తున్న కార్మికులపై డిపో యాజమాన్యం వేధింపులకు గురిచేయడం తగదని ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు ధ్వజమెత్తారు. డిపో యాజమాన్య తీరును నిరసిస్తూ శ్రీకాకుళంలోని కాంప్లెక్స్ కార్యాలయం ఎదురుగా శనివారం రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే జిల్లాలోని ఐదు డిపోల్లో కూడా ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. గ్యారేజీలో ఎంఎఫ్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ కార్మికులపై కక్షసాధింపు చర్యలు చేపడుతున్నారని మండిపడ్డారు. స్పెషల్ సర్వీసులకు, టిమ్ సర్వీసులకు డ్రైవర్ల చార్టులను ఎత్తివేసి వారికి చెప్పకుండా బలవంతంగా విధులకు పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ తప్ప మిగతా నాలుగు డిపోల్లో కూడా లాంగ్ సర్వీసులకు వెళ్లే డ్రైవర్లకు 10గంటలకు పైగా విశ్రాంతి ఇస్తున్నారని గుర్తు చేశారు. రిలే నిరాహారదీక్షలో కె.నాగబాబు, కె.సత్యారావు, ఎస్.జోగారావు, కె.వెంకటరమణ, ఇతర కార్మికులు కూర్చున్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు బి.కె.మూర్తి, కొర్లాం గణేశ్వరరావు, పి.నానాజీ, కె.బాబూరావు, నాగేశ్వరరావు, ఎస్ఎస్ఆర్ శర్మ, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్







■ Wanted Physics Faculty for Higher Classes. First Half only. Salary Rs.7000/-. Contact: OXFORD School, APHB Colony, SKLM. [S- 840654]

■ స్పైసీ రెస్టారెంట్‌లో, కాకినాడలో పనిచేయుటకు వంటవారు, పనివారు కావలెను. రూము+ భోజనం ఫ్రీ. సెల్: 96664 48345. [R-35]

■ 7th, 10th, ఇంటర్, ITI, డిప్లమో చదివిన యువతీ యువకులకు మా SP BM Govt(R) సంస్థ నందు పర్మినెంట్ జాబ్స్ కలవు. Age: 17to 24, నో ఫీజు, రూంఫ్రీ. S: 5to25వేలు. Cont: 95150 78436. [R-840340]

■ వైజాగ్, అనకాపల్లిలో ప్రారంభించిన మా ఆఫీలో జాబ్ చేయుటకు (స్త్రీ/పు)కావలెను. Age : 18 to 35, Qlf.: 7th to డిగ్రీ + ITI (P/F) 63 మంది స్టాఫ్ కావలెను. ఫ్రీరూం కలదు. 94930 23225, 99857 37011 [V- 5602]

■ బెడ్‌సైడ్ అటెండర్స్/ఆయాలు-జీ : 6 వేలు, కుక్స్-భార్యభర్తలు/ఇద్దరు ఆడవాళ్ళుగాని జీ : 5 వేలు, నర్సు-1 జీ : 8 వేలు. అందరికీ ఫుడ్, అకామిడేషన్, M.V.P. కాలనీ ఓల్డేజ్ హోమ్ ఫోన్ : 92463 73968/70135 17158 [V- 593896]

■ మహబూబ్‌నగర్ జిల్లాలో క్వారీ వద్ద రాళ్ళు కొట్టే పనికి మగవారు 40 మంది & రాళ్ళ తట్టలు మోయుటకు స్త్రీలు 20 మంది కావలెను. మేస్త్రీలు, పనికి మనుషులను పంపించేవారు సంప్రదించగలరు. వైజాగ్. 81216 15914 [V- 596935]

■ Wanted Christian Home Parents for a Boy's Home at Arilova, Vizag. Parents to take care of 7-10 boys. Attractive salary, free accommodation, food etc. Qualification : Inter above. Age 30-45 yrs. Send Resume : ashreyacharity@gmail.com. contact : 98497 71355, 98498 29107, 91773 54543. [V- 596812]

■ వైజాగ్ సిటీలో గల మా ఆఫీస్‌లో పర్మినెంటుగా వర్క్ చేయుటకు యువకులు కావలెను. Qlf: 10th, ఇంటర్, డిగ్రీ. Age: 30 సం॥లోపు. సాలరి + బస్‌పాస్ + ఫ్రీ రూం కలదు. ✆ 70935 59029 [V- 5601]

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం (విశాఖపట్నంలో) ముసలి వారికి సేవ చేయుటకు (M/F) కావలెను. వయస్సు 20-50 సం॥. భోజనం, వసతి, మంచి జీతం. ✆ 99514 81122, 99514 91122 [V- 596902]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని,వంటపని, వృద్ధులసేవ, పిల్లల పోషణ చేయుటకు స్త్రీలు, హౌస్‌కీపింగ్, (M/F) కావలెను.సంప్ర.9032688849/040-66207272 [H-693227]

■ Hyd. లో 5స్టార్ హోటల్‌లో ఫిలిం యాక్టర్స్ & VIP పార్టీకిక్యాటరింగ్ బాయ్స్ & హెల్పర్స్ కా॥. వ: 18-30, రూం+ మీల్స్ ఫ్రీ. జీ: 12-14,500 సాత్విక (ఎ) ప్రైజెస్ రెజిమెంటల్ బజార్, Sec. 9705534255. [H-691551]

■ నెలకి 20 వేల జీతంతో బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్‌గా జిల్లాల వారీగా చేయగోరు వారు వివరములకు సంప్ర॥ ఫోన్:7396713998 [HA-693929]



గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



VEHICLES FOR SALE

■ శ్రీకాకుళం టౌన్‌లో 2009, 2011 మోడల్ ఇన్నోవాలు G4, 7 Seater అమ్మకంనకు కలదు. 9.25, 7 లక్షలువారు మాత్రమే సంప్రదించగలరు. సెల్: 9848277707, 9505504782 [S-615827]



HOTEL MANAGEMENT COURSE

■ మీరు 10th/ఇంటర్ పాస్ అయ్యారా! 100% జాబ్ గ్యారంటీ Diploma 6 Month's, PG Diploma 1 Year, BHM 3 Year's Batch ప్రారంభం. అతి తక్కువ ఫీజుతో MJS, NAD, VSP. Ph : 96761 00089, 96762 00089 [V- 596961]



FLATS FOR SALE



■ శ్రీకాకుళం NH 5 రోడ్, సాయి డెంటల్ కాలేజ్ దగ్గర ఉడా ఎప్రూవల్‌తో హైటెక్ ప్యారడైజ్ గ్రేటెడ్ కమ్యూనిటీ 1 B/R-7,82,000/- 2 B/R 10,88,000/- ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. బ్యాంకు లోన్ సదుపాయం కలదు. సెల్ : 99596 12342, 94409 54867. [S-615813]

PLOTS FOR SALE



■ బృందావన్ వ్యాలి PHASE-1, L.P. No:73/2015 విజయనగరం మెడికల్ కాలేజ్ దగ్గర 36 ఎకరాలలో ఆధునిక వసతులతో అతి తక్కువ ధరలలో ప్లాట్స్ కలవు. C:9985656368, 8500120861, 7285910047 [S- 615880]

■ శ్రీకాకుళం టౌన్ నవభారత్ జంక్షన్ కురమయ్యపేట మెయిన్‌రోడ్‌కి ఆనుకొని ఆదిత్య లేఅవుట్‌లో 30x22 1/2 రెండు బిట్లు అమ్మకం. బిట్టు 3లక్షల 25వేలు. సెల్: 9441259762 [S - 840509]

■ విజయనగరం పరిసర ప్రాంతాలలో ఇండ్ల స్థలాలు అమ్మబడును, కొనబడును. వీటిపై 5 లక్షల నుండి 10 లక్షల వరకు లోన్ సౌకర్యం కలదు. సంప్ర॥ 7036718229 [S - 615964]

■ మదుపరులకు శుభవార్త! వైజాగ్‌లో గేటెడ్ కమ్యూనిటీ LPతో భోగాపురం హైవే, తగరపువలస హైవే, ఆనందపురం-శొంఠ్యాం హైవే, సబ్బవరం హైవే, కొత్తవలస హైవే, అచ్యుతాపురం హైవే. ఫ్రీ రిజిస్ట్రేషన్. ఫోన్ : 89784 445498 [V- 596931]

BUILDING FOR RENT/LEASE

■ శ్రీకాకుళం చిన్నబరాటం రోడ్డులో కళానికేతన్ ప్రక్కన G+1, 1000 Sft గల కమర్షియల్ బిల్డింగ్ ఆఫీస్/షోరూం/షాపులకు అనువైనది. అద్దెకు/లీజుకు ఇవ్వబడును. సెల్: 9642518569, 8328088043 [S - 615825]

R/E WATNED

■ WANTED 10 to 100 Acres of Lands Contact: Phone 07708215904 / 08667645151. [IA-6651]



BUSINESS OFFER

■ శ్రీ సాయిరామ్ పేపర్‌ప్లేట్ మిషన్స్ః తక్కువ పెట్టుబడి, మంచి ఆదాయం, మెటీరియల్ & ట్రాన్స్‌పోర్ట్ ఛార్జెస్ ఉచితం. మిషన్‌కు 5 సం॥ల వారంటీ కలదు. Ph: 81068 82011 [G-597397]

■ నెలకు అధిక ఆదాయం. ప్లాస్టిక్ పరిశ్రమ - ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి - 91339 44326 & 91339 39826. [R-167]

■ తక్కువ పెట్టుబడితో ట్యూబ్ లైట్ చౌక్ తయారు చేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియ ల్ మేమే ఇస్తాము. తయారీ సరుకు మేమే కొంటాము. 8978517836, 040-40021822. [H-618886]

■ Learn & Earn in Commodity, Stocks, Forex Trading with low brokerage charges. Free Online technical analysis training. Ph: 97038 88872. www.mydemat.com [V- 360]

TOURS & TRAVELS



■ S.S. ట్రావెల్స్ online APSRTC - VOLVO Buses-Kesari & Southern Packages, TTD రూమ్స్ / ట్రైన్ /ఫ్లైయిట్ టికెట్స్ & western union money transfer Opp: శ్రీ సీతారామ మెడికల్స్, 7 రోడ్ జం॥, శ్రీకాకుళం. సెల్: 9848537356 [S-615803]

యాత్రలు

■ 2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారకలు, 5/9 & 22/9 చారధం, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ కావేరీ పుష్కర యాత్ర. 22/9 శ్రీ లంక, నేపాల్, కేరళ ట్రిప్స్.. సాయిచరణ్ : 93983 36779 [P-872906]



క్షేత్ర పర్యటనకు వెళ్లని సిబ్బందిపై చర్యలు

- ఐటీడీఏ పీఓ శివశంకర్


మాట్లాడుతున్న ఐటీడీఏ పీఓ శివశంకర్

సీతంపేట: విధి నిర్వహణలో భాగంగా క్షేత్ర పర్యటనకు వెళ్లని వెలుగు సిబ్బందిపై చర్యలు తప్పవని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లోతేటి శివశంకర్ హెచ్చరించారు. శనివారం సీతంపేటలోని పీఓ కార్యాలయంలో వెలుగు సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మహిళా సంఘాలను బలోపేతం చేయాలన్నారు. ఐటీడీఏ వెలుగు ద్వారా అమలు చేస్తున్న పథకాలపై గిరిజనులకు అవగాహన కల్పించాలని సూచించారు. సీసీలు గ్రామాలకు వెళ్లి మహిళా సంఘాలతో ఎప్పటికప్పుడు సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం మండలాల వారీగా సీసీల పనితీరును సమీక్షించారు. బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో ఎస్‌హెచ్‌జీలు తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి సభ్యురాలి పేరును ఆధార్ నంబర్‌తో నమోదు చేయాలన్నారు. సమావేశంలో ఏపీడీ విజయ్‌కుమార్, ఏపీజీవీబీ ఆర్‌ఎం రామారావు తదితరులు పాల్గొన్నారు.

తాటాకు తెగులుపై అప్రమత్తత అవసరం

- కేవీకే కీటక శాస్త్రవేత్త అనిల్‌కుమార్


తాటాకు తెగులు సోకిన పొలాన్ని పరిశీలిస్తున్న శాస్త్రవేత్త అనిల్‌కుమార్

కవిటి: మండలంలోని తీరప్రాంతంలో ఖరీఫ్ వరిపైరుకు హిస్పా(తాటాకు) తెగులు సోకిందని, దీనిని నివారించడంలో నిర్లక్ష్యం వహిస్తే మూల్యం చెల్లించకతప్పదని కేవీకే కీటక శాస్త్రవేత్త డాక్టర్ డి.అనిల్‌కుమార్ హెచ్చరించారు. శనివారం బెజ్జిపుట్టుగ, పెద్దకర్రివానిపాలెం, బొరివంక తదితర ప్రాంతాలలో ఖరీఫ్ వరి పంట పొలాలను పరిశీలించారు. హిస్పా(తాటాకు) తెగులు తీవ్రంగా ప్రబలినట్టు గుర్తించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ పలు సస్యరక్షణ చర్యలు వివరించారు. పంటపొలంలో నీరు పూర్తిగా తగ్గించి ఎకరాకు 10 కిలోల కార్బోఫ్యూరాన్ గుళికలు వేయాలన్నారు. లేనిపక్షంలో ప్రొఫెనోఫాస్ 2 మిల్లీలీటర్లగానీ, మోనోక్రోటోఫాస్ 2 మిల్లీలీటర్లు గానీ లీటరు నీటికి కలిపి 200 లీటర్ల ద్రావణాన్ని పొలంలో చల్లాలని సూచించారు. ఈ పరిశీలనలో ఎంపీఈఓలు బి.శ్రీకల్యాణ్, జి.నవీన్, రైతులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులకు క్రీడా పోటీలు

- ఏటీడబ్ల్యూఓ బల్ల అప్పారావు


ఏటీడబ్ల్యూఓ బల్ల అప్పారావు

మందస: శ్రీకాజిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులను మూడు క్లస్టర్లుగా విభజించి ఈ నెల 20, 21వ తేదీల్లో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఏటీడబ్ల్యూఓ బల్ల అప్పారావు తెలిపారు. మందసలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలను మెళియాపుట్టి, మందస, సీతంపేట క్లస్టర్లుగా గుర్తించామని చెప్పారు. మందస పరిధిలో 14 పాఠశాలలో 2500, సీతంపేట పరిధిలో 21 పాఠశాలల్లో 8000, మెళియాపుట్టి పరిధిలో 14 పాఠశాలల్లో 3000 మంది విద్యార్థులున్నారని, వీరందరికీ క్రీడా పోటీలు నిర్వహిస్తామని వివరించారు. క్లస్టర్లలో విజయం సాధించిన విద్యార్థులు, జట్లకు ఈ నెల 23, 24వ తేదీల్లో జిల్లాస్థాయిలో ఐటీడీఏ సీతంపేటలో డ్రా నిర్వహించి పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలు, జట్లకు వరుసగా రూ.10వేలు, రూ.8వేలు, రూ.5వేలు నగదు బహుమతులను అందజేస్తామని పేర్కొన్నారు. ఈ నెల 28న సీతంపేటలో క్రీడోత్సవాల కార్యక్రమంలో బహుమతులు ప్రదానం చేస్తామని చెప్పారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, ఆర్చరీ, షటిల్, పరుగు, షాట్‌పుట్ తదితర క్రీడాపోటీలు నిర్వహిస్తామని తెలిపారు.

గిరిజన యువతకు అవకాశం..

గిరిజన యువత పక్కదారి పట్టకుండా, క్రీడల్లో ఆసక్తి పెంచడానికి సీతంపేట ఐటీడీఏ పరిధిలో ఉన్న యువకులకు కూడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఏటీడబ్ల్యూఓ తెలిపారు. 18 ఏళ్లు నిండిన వారు మాత్రమే అర్హులను చెప్పారు. ఆసక్తి గల యువకులు 9441054409(వాసుదేవ ఆచారి) నంబరుకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఆయనతో పాటు కార్యాలయం ఉద్యోగి సంతోష్‌కుమార్ ఉన్నారు.

ఏజెన్సీలో తాగునీటి కష్టాలకు మోక్షం


కొండకోనల్లో నీటికష్టాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కళావతి(ఫైల్)

- ఎమ్మెల్యే కృషితో 75 గ్రామాల్లో వివిధ పథకాల నిర్మాణం
- షెడ్యూల్డ్ పంచాయతీలకు రూ.11 కోట్లు మంజూరు
- నాన్‌షెడ్యూల్డ్ పంచాయతీలకు మొండిచేయి

సీతంపేట: సీతంపేట ఏజెన్సీలోని షెడ్యూల్డ్ గ్రామాల్లో తాగునీటి కష్టాలకు త్వరలోనే మోక్షం తీరనున్నాయి. రాష్ట్రంలో తాగునీటి పథకాలకు రూ.105 కోట్లు విడుదల కాగా ఒక్క సీతంపేట ఏజెన్సీకే రూ.11 కోట్లు నిధులు మంజూరయ్యాయి. షెడ్యూల్డ్ పంచాయతీలైన సీతంపేట, గొయిది, శంభాం, కుశిమి, మండ, దోనుబాయి, పొల్ల, టిటుకుపాయి, కోడిశ, దారపాడు, సామరెల్లి, కుడ్డపల్లి, కడగండి, పుబ్బాడ, పెదరామ, కిల్లాడ పంచాయతీల పరిధిలో నీటిఎద్దడి తీవ్రంగా ఉన్న గ్రామాల్లో మంచినీటి సదుపాయాలు కల్పించనున్నారు. గతంలో ఆయా గ్రామాల్లో నీటి కొరత ఉండటంతో స్థానిక ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి మండు వేసవిలో పర్యటించి నీటి ఎద్దడి గ్రామాలను గుర్తించారు. ఈ విషయమై అసెంబ్లీలో ప్రస్తావించడంతో పాటు ఎప్పటికప్పుడు కలెక్టర్, ఐటీడీఏ పీఓ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ఎట్టకేలకు స్పందించిన ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. దీంతో గిరిజనులకు కొంతమేర తాగునీటి కష్టాలు తీరనున్నాయి.

నాన్‌షెడ్యూల్డ్ పంచాయతీలకు మొండిచేయి..

సీతంపేట ఏజెన్సీలో నాన్ షెడ్యూల్డ్ పరిధిలో పంచాయతీలకు మంచినీటి పథకాలకు ప్రభుత్వం మొండిచేయి చూపింది. నాన్‌షెడ్యూల్డ్ పరిధిలో 8 పంచాయతీలు ఉన్నాయి. సోమగండి, హడ్డుబంగి, పూతికవలస, మర్రిపాడు, కీసరజోడు, కొండాడ, టిటుకుపాయి పంచాయతీల పరిధిలో సుమారు 50 గ్రామాల్లో నీటి ఎద్దడి నెలకొంది. ఇక్కడ నీటి సమస్య పరిష్కారానికి చొరవచూపకపోతే రానున్న వేసవిలో నీటి ఎద్దడి తీవ్రతరమయ్యే అవకాశముందని స్థానిక గిరిజనులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాన్‌షెడ్యూల్డ్ గ్రామాలకు కూడా నిధులు మంజూరు చేసి తాగునీటి కష్టాలను తీర్చాలని పలువురు కోరుతున్నారు.

దశలవారీగా అన్ని పంచాయతీలకు..



ఏజెన్సీలోని అన్ని పంచాయతీలకు దశల వారీగా మంచినీటి సౌకర్యం కల్పిస్తాం. ముందుగా తీవ్ర నీటిఎద్దడి ఉన్న గ్రామాల్లో గ్రావిటేషన్ ఫ్లోలు, సోలార్ రక్షిత పథకాలు వంటివి ఏర్పాటు చేసి శాశ్వతంగా నీటి సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం.
– మూర్తి, ఆర్‌డబ్ల్యూఎస్, జేఈ

ఎమ్మెల్యే చొరవతోనే



పాలకొండ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి చొరవతో తాగునీటి ఎద్దడి ఎట్టకేలకు తీరనుంది. వేసవిలో అనేక గ్రామాల్లో పర్యటించి నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలను గుర్తించాం. అన్ని గ్రామాలకు నీటి సదుపాయం కల్పిస్తే బాగుంటుంది.
– ఎస్.లక్ష్మి, ఎంపీపీ, సీతంపేట

నేడు బెంతో ఒరియా సంఘ సమావేశం

ఇచ్ఛాపురం రూరల్: కంచిలి మండలం ఆముదాలపుట్టుగ జామి ఎల్లమ్మ దేవాలయం వద్ద ఆదివారం ఉదయం జిల్లా ఒరియా సంఘ సాధారణ సమావేశం నిర్వహించనున్నట్లు సంఘ ప్రధాన కార్యదర్శి, కొళిగాం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు శివబిసాయి తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. నూతన కార్యవర్గాన్ని ఎన్నికుంటామని పేర్కొన్నారు. సంఘ ప్రతినిధులంతా సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు.

గ్రామాలను ఖాళీ చేయించడం దారుణం

వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి శాంతి

శ్రీకాకుళం అర్బన్: వంశధార నిర్వాసితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయకుండా వేలాది మంది పోలీసులను ప్రయోగించి బలవంతంగా గ్రామాలను ఖాళీ చేయించడం దారుణమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి శాంతి ధ్వజమెత్తారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు ప్రొక్లెయినర్లు, ట్రాక్టర్లతో రెండు రోజులుగా మట్టి పనులంటూ వేలాది ఎకరాల వరి పొలాలను నాశనం చేస్తున్నారని దుయ్యబట్టారు. దీంతో ఒక్కో రైతు ఎకరాకు రూ.10వేలకు పైగా నష్టపోవాల్సిన దుస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వస్తే నిర్వాసితుల సమస్యలు పరిష్కరించడంతోపాటు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు ఎన్నికల ముందు చెప్పారన్నారు. ఇప్పుడు నిజమైన నిర్వాసితులకు పరిహారం అందజేయకుండా స్థానిక ఎమ్మెల్యే కలమట తన అనుచరులకు అందజేశారని రెడ్డి శాంతి ఆరోపించారు. నిర్వాసితులు ఇన్ని పాట్లు పడుతున్నా ఆయన ఎక్కడున్నారో ఎవ్వరికీ తెలియదన్నారు. ఇదేనా ప్రజలపట్ల ఆయనకు ఉన్న అంకితభావమని ప్రశ్నించారు. ఇప్పటికైనా నిర్వాసితులను బేషరతుగా విడుదల చేసి పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు.

సందేహాల నివృత్తికే వర్క్‌షాపులు

- జూనియర్ న్యాయవాదులు సద్వినియోగం చేసుకోవాలి
- ఉమ్మడి రాష్ట్ర హైకోర్టు జుడీకేచర్ జడ్జి జైస్వాల్


మాట్లాడుతున్న ఉన్నత న్యాయస్థానం పరిపాలనా న్యాయమూర్తి ఎంఎస్‌కే జైస్వాల్

శ్రీకాకుళం పాతబస్టాండ్: కొత్తగా వృత్తిలోకి వచ్చిన న్యాయవాదులు సందేహాలు నివృత్తి చేసుకునేందుకు, సీనియర్లు వారి అనుభవాలను తెలియజేసేందుకు వర్క్‌షాప్‌లు మంచి వేదికలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఎస్.కె.జైస్వాల్ కోరారు. జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలాగీతాంబ ఆధ్వర్యంలో ఒక్కరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జైస్వాల్ మాట్లాడుతూ న్యాయవ్యవస్థలో పనిచేస్తున్న న్యాయాధికారులు, న్యాయవాదుల్లో మరింత జ్ఞానం, ఉత్సాహాన్ని నింపేందుకు వర్క్‌షాపు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. కాలానుగుణంగా చట్టాల్లో వచ్చిన మార్పులు, ప్రస్తుత న్యాయవ్యవస్థలో ఉన్న కీలక అంశాలపై మరింత పట్టు సాధించాలన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి వర్క్‌షాపులను నిర్వహిస్తున్నామని, ఈసారి కుటుంబ చట్టాలపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు.

చట్టాలపై అవగాహన తప్పనిసరి..

సమాజంలో ప్రతిఒక్కరూ చట్టాలు, న్యాయవ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలని జైస్వాల్ అన్నారు. ఎటువంటి సమస్యకైనా జిల్లా న్యాయసేవాధికార సంస్థ సహకారం అందిస్తుందని చెప్పారు. హక్కులు గురించి మాట్లాడే ముందు బాధ్యతలు గుర్తుంచుకోవాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి జస్టిస్ టి.రజనీ, విశ్రాంత న్యాయమూర్తి పి.మోహనరావు, న్యాయమూర్తులు బి.గౌతంప్రసాద్, కె.సుధామణి, వి.గోపాలకృష్ణరావు, డి.రాములు, సి.బి.సత్యనారాయణ, కె.శ్యామలాదేవి, పి.వి.ప్రసాదరావు, సీహెచ్‌కే వివేక్ ఆనంద్, శ్రీనివాస్, బి.శోభాకుమారి, ఎం.సునీల్‌కుమార్, ఆర్.శాంతిశ్రీ, ఎల్.దేవిరత్నకుమారి, కె.కృష్ణసత్యలత, షేక్ మీరా కుమార్, పి.శ్రీనివాస్, ఎం.మణి తదితరులు పాల్గొన్నారు.

సుధీర్‌కుమార్ చిత్రపటం ఆవిష్కరణ

జిల్లా బార్ అసోసియేషన్ హాల్లో శనివారం దివంగత బోగి సుధీర్‌కుమార్ చిత్రపటాన్ని ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి జస్టిస్ ఎంఎస్‌కే జైస్వాల్ ఆవిష్కరించారు. జస్టిస్ టి.రజనీ జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా సుధీర్ అందించిన సేవలు గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలాగీతాంబ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నెపు సత్యనారాయణ, న్యాయవాదులు ఎన్ని సూర్యారావు, పి.వి.రమణ, డి.విజయలక్ష్మి, శంకరనారాయణ, మామిడి క్రాంతి, జీఎస్‌కే ప్రసాద్, పి.బి.శశికళ, ఎ.అప్పలరాజు, జి.విశాలాక్షి, తదితరులు పాల్గొన్నారు.

న్యాయమూర్తులను కలిసిన న్యాయశాఖ ఉద్యోగులు

ఉమ్మడి రాష్ట్రాల న్యాయమూర్తులు జస్టిస్ ఎంఎస్‌కే జైస్వాల్, జస్టిస్ టి.రజనీలను న్యాయశాఖ ఉద్యోగులు శనివారం ఆర్‌అండ్‌బీ వసతి గృహంలో కలిశారు. ఉన్నత న్యాయస్థానం పరిపాలన విభాగానికి చెందిన న్యాయమూర్తి జిల్లాకు రావడంతో మర్యాదపూర్వకంగా కలిసినట్లు ఉద్యోగులు పేర్కొన్నారు. న్యాయమూర్తులను కలిసిన వారిలో డి.ఆనంద్, బి.వెంకటేశ్వరరావు, డి.నరేష్, బి.జగన్నాథరావు, ఎన్.గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

జడ్జి పోస్టులను భర్తీచేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఐలూ జిల్లా అధ్యక్షుడు మోహన్‌రావు

ఆమదాలవలస: కోర్టులలో పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించేందుకు న్యాయమూర్తుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్(ఐలూ)జిల్లా అధ్యక్షుడు బొడ్డేపల్లి మోహన్‌రావు డిమాండ్ చేశారు. శనివారం ఆమదాలవలస సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2012కు ముందు నమోదైన కేసులను 2018కి మార్చి నాటికి పూర్తి చేయాలని సుప్రీం కోర్టు, హైకోర్టులు ఇచ్చిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని కోరారు. హడావిడి తీర్పులతో నాణ్యత తగ్గి, ముద్దాయిలు అప్పీలుకు వెళ్లే అవకాశం ఉందన్నారు. దీంతో హైకోర్టులలో కేసులు మరింత పెరిగిపోయే అవకాశముందని చెప్పారు. తాజా ఉత్తర్వులతో న్యాయమూర్తులతో పాటు న్యాయవాదులు కూడా మానసికంగా ఒత్తిడిని ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో సివిల్ కేసులు పరిష్కరించేదుకు సుప్రీం కోర్టు చర్యలు చేపట్టాలని కోరారు. జనాభా ప్రాతిపదికన కోర్టులు ఏర్పాటు చేయాలన్నారు. హైకోర్టులోని 'అంకుల్ జడ్జి'లను ఇతర రాష్ట్రాలకు బదిలీ చేయాలని, హైకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతాడ సత్యనారాయణ, న్యాయవాదులు బొడిగి రమణ, టి.అన్నంనాయుడు, వి.రాజేశ్వరరావు, ఎస్.ప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణకు చర్యలు

ఆమదాలవలస: బాలల హక్కులను పరిరక్షించేందుకు తన వంతు కృషి చేస్తానని నూతనంగా పదవి పొందిన ఆంధ్రప్రదేశ్ చైల్డ్ రైట్స్ కమిషన్ రాష్ట్ర సభ్యుడు పుట్రేవు వెంకట వరప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర నీటిపారుదల శాఖ డైరెక్టర్ మొదలవలస రమేష్ అధ్యక్షతన, మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి వరప్రసాద్‌కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతిఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తమ్మినేని విద్యాసాగర్, బోర గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

22, 23 తేదీల్లో బైపీసీ స్ట్రీం రెండో విడత కౌన్సెలింగ్

ఎచ్చెర్ల క్యాంపస్: బి.ఫార్మసీ, బయో టెక్నాలజీ, ఫార్మా–డీ ప్రవేశాలకు సంబంధించిన ఎంసెట్ –2017 బైపీసీ స్ట్రీం రెండో విడత కౌన్సెలింగ్ ఈ నెల 22, 23వ తేదీల్లో నిర్వహించనున్నట్లు శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల కళాశాల సహాయ కేంద్రం ఇన్‌చార్జి టి.వి.రాజశేఖర్ శనివారం తెలిపారు. రెండు రోజుల్లో విద్యార్థుల ధ్రువపత్రాల పరిశీలన ఉంటుందని చెప్పారు. గతంలో పరిశీలనకు హాజరై సీట్లు లభించని విద్యార్థులు ఆప్షన్లు మార్చుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. గతంలో హాజరుకాని విద్యార్థులు ధ్రువీకరణ పత్రాలు పరిశీలన ప్రొసెస్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. ఉన్నత విద్యా మండలి నోటిఫికేషన్ ఆధారంగా ధ్రువీకరణ పత్రాలతో పరిశీలనకు హాజరుకావాలని సూచించారు.

ఆన్‌లైన్ మోసంపై ఫిర్యాదు

శ్రీకాకుళం సిటీ: ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచిలోని తన ఖాతా నుంచి ఆన్‌లైన్‌లో గుర్తు తెలియని వ్యక్తులు రూ.60 వేలు డ్రా చేశారని శ్రీకాకుళం నగరంలో కొన్నావీధికి చెందిన మోహినికుమారి శనివారం ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పశుసంవర్థక శాఖలో తాను అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నానని, తన బ్యాంకు ఖాతా వివరాలను ఫోన్ చేసిన వ్యక్తికి తెలియజేయగా ఆన్‌లైన్ ద్వారా నగదును తీసివేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ చిన్నంనాయుడు తెలిపారు.



వంట గ్యాస్‌కూ ఉంది బీమా

వజ్రపుకొత్తూరు:

వంట గ్యాస్ మన దైనందిన జీవితంలో భాగమైపోయింది. ప్రభుత్వాలు చౌకగా సబ్సిడీపై అందిస్తుండడంతో నిరు పేదల ఇళ్ల లోనూ బండ కనిపిస్తోంది. అయితే ఒక్కోసారి జరిగే గ్యాస్ లీకేజీ, విద్యుత్ షార్ట్ సర్క్యూట్, అజాగ్రత్త వల్ల పేలుడులు సంభవిస్తుంటాయి. సిలిండర్ పేలిన తక్షణమే అగ్నిమాపక శాఖ సిబ్బంది చేరుకుని ప్రమాదాన్ని నివారించడం, వివరాలు సేకరించడం చేస్తుంటారు. వంట గ్యాస్ లీకై ప్రమాదం సంభవిస్తే ఆ సిలిండర్ ఇండేన్, హెచ్‌పీ, భారత్ ఇలా సంస్థ ఏదైనా ఆ సంస్థ బాధ్యత వహించి ప్రమాదానికి సంబంధించిన నష్ట పరిహారాన్ని బీమా రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. ఈ విషయం వినియోగదారుల్లో చాలా మందికి తెలీదు. వంట గ్యాస్ లీకేజీ వల్ల ప్రమాదం సంభవిస్తే దానికి సంబంధించిన బీమా క్లెయిమ్ ఎలా చేసుకోవాలి, నిబంధనలు ఏమిటి, పరిహారం పొందేందుకు ఏయే ధ్రువీకరణ పత్రాలు కావాలో చూద్దాం.

పబ్లిక్ లయబిలిటీ హామీ ఇలా..

వంటగ్యాస్ (ఎల్‌పీజీ) వినియోగదారులకు ఆయా ఆయిల్ కంపెనీలు పబ్లిక్ లయబిలిటీ ఇన్స్యూరెన్స్ కింద బీమా కల్పిస్తున్నాయి. ఈ విషయం ఆ కంపెనీలకు సంబంధించిన సిటిజన్ చార్టుల్లో పేర్కొంటాయి. ఆయా కంపెనీల్లో రిజిస్టరైన ఖాతాదారులందరికీ వర్తిస్తుంది. ఈ పాలసీలో థర్డ్ పార్టీ బీమా సౌకర్యం కూడా మిళితమై ఉంటుంది.

బీమా పరిహారం కావాలంటే..

ఇంటిలో వంట గ్యాస్ సిలిండర్ పేలితే తక్షణం ఆ సిలిండర్‌కు సంబంధించిన కంపెనీ డీలర్‌కు/ డిస్ట్రిబ్యూటర్‌కు తెలియజేయాలి. అతను ఆ కంపెనీ సేల్స్ అధికారికి సమాచారం ఇస్తారు. సేల్స్ అధికారి, స్థానిక తహ సీల్దార్, ఇన్స్యూరెన్స్ సర్వేయర్, అగ్నిమాపక శాఖ అధికారి వచ్చి ఘటన చోటు చేసుకున్న ఇంటిని, చుట్టుపక్కల వారిని విచారిస్తారు. అనంతరం బీమా క్లెయిమ్ చేసేందుకు చర్యలు తీసుకుంటారు. ప్రమాదం జరిగిన ఇంటికి సంబంధించిన గ్యాస్ సిలిండర్ ఎక్కడ బుక్ చేసుకుంటారో ఆ డీలర్ నుంచే ఇన్స్యూరెన్స్ క్లెయిమ్ అవుతుంది.

ఇలా అయితే వర్తించదు

- సిలిండర్ బుక్ చేసుకున్న డోర్ నంబర్ కాకుండా మరో డోర్ నంబర్‌లో ప్రమాదం జరిగినపుడు.
- సిలిండర్ లీకేజీ అయినపుడు మాత్రమే బీమా క్లెయిమ్ చేస్తారు. ప్రమాదానికి సంబంధించిన ప్రాంతం, వివరాలను ఏడు రోజుల్లోపు బీమా కంపెనీకి అందినపుడే క్లెయిమ్ అవుతుంది.
- ఉద్దేశపూర్వకంగా ప్రమాదం సంభవించిందని వినియోగదారుడిపై అనుమానం వచ్చి పోలీస్ విచారణ జరుగుతున్నట్లయితే బీమా వర్తించదు.

పరిహారం ఇలా..

గ్యాస్ లీకేజీ వల్ల ప్రమాదం జరిగిన సంఘటనలో వ్యక్తి మృతి చెందితే సుమారు రూ.6లక్షలు, గాయాలైతే రూ.25వేలు నుంచి రూ.2లక్షలు, ప్రమాదంలో గృహోపకరణాలు, ప్రమాదం చోటు చేసుకున్న ఇల్లు డ్యామేజీకి గురై బీమా కంపెనీ సర్వేయర్ సర్వే రిపోర్టు సక్రమంగా ఉంటే రూ.2లక్షలు వరకు పరిహారం చెల్లిస్తారు. అలాగే వినియోగదారుడి ఇంట్లో గ్యాస్ లీకేజీ వల్ల చుట్టుపక్కల ఉండే నివాసాల్లోకి ఆ ప్రమాదం పాకితే ఆ ప్రమాదానికి జరిగిన నష్టానికి సంబంధించి మొత్తం కలిపి రూ. 40లక్షలు వరకు బీమా వర్తిస్తుంది.

డిస్ట్రిబ్యూటర్‌కు సమాచారం

సిలిండర్ పేలితే డిస్ట్రిబ్యూటర్‌కు తక్షణం సమాచారం అందించి కంపెనీ పుస్తకం, బుకింగ్ చేసుకున్న రసీదు, ప్రమాదం జరిగిన ఇంటి డోర్ నంబరు, పరిహారం కోరుతూ అర్జీతోపాటు డిస్ట్రిబ్యూటర్ వద్ద ఉండే బీమా క్లెయిమ్ దరఖాస్తు పూరించి అందించాలి. ఈ విషయంలో పౌరసరఫరాల శాఖకు ఏ మాత్రం సంబంధం ఉండదు. ఇదంతా వినియోగదారుడు, డిస్ట్రిబ్యూటర్, కంపెనీ సేల్స్ అధికారి, బీమా కంపెనీ మధ్య జరిగే వ్యవహారం మాత్రమే.

పరిహారానికి కావాల్సిన ధ్రువీకరణ పత్రాలు

మరణించిన సందర్భంలో: సంబంధిత అధికారి జారీ చేసిన మరణ ధ్రువీకరణ పత్రం, పోస్టుమార్టం రిపోర్టు, అగ్నిమాపక అధికారి నివేదిక, ప్రమాదం జరిగినట్లు రిపోర్టు పత్రాలు ఒరిజినల్స్ జతపరచాలి.

గాయపడిన సందర్భంలో: వైద్యుని ప్రిస్క్రిప్షన్, మందులు కొనుగోలు చేసిన రశీదు, చికిత్స చేసుకున్న వైద్యుని నుంచి ధ్రువీకరణ పత్రం, డిశ్చార్జి కార్డు జతపరచాలి.

ఆస్తి నష్టం: బీమా కంపెనీ సర్వేయర్ ఇచ్చిన ధ్రువీకరణ పత్రం జత చేస్తే సరిపోతుంది.



కిలిమంజారోపై వంగర యువతి



కిలిమంజారో పర్వతంపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తున్న చిన్నమ్మలు

వంగర మండలం కొత్తమరువాడకు చెందిన గేదెల చిన్నమ్మలు ఖండాంతర ఖ్యాతి సంపాదించింది. ఈ నెల 15వ తేదీన ఆఫ్రికా ఖండంలోని టాంజానియా దేశంలో 19వేల అడుగుల ఎత్తైన కిలీమంజారో పర్వతాన్ని అధిరోహించి మువ్వన్నెల జెండాను ఆవిష్కరించిన ఘనత దక్కించుకుంది. 2016లో డార్జిలింగ్ ప్రాంతం చైనా సరిహద్దు సమీపంలో బీసీరాయ్ పర్వతాన్ని అధిరోహించింది. చిన్నప్పటి నుంచి అనాథగా పెరిగినా ఆకాశమంత ఆత్మ విశ్వాసంతో ఎంతో ఎత్తుకు ఎదిగి వంగరకు కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టింది చిన్నమ్మలు.

పరుగుల గోవర్ధనుడు



2016 ఆగస్టు 21న ముంబైలో పరుగులో పోటీపడుతున్న గోవర్ధన్

మడ్డువలస పంచాయతీ జగన్నాథవలస గ్రామానికి చెందిన నాచు గోవర్ధన్ అథ్లెటిక్స్‌లో సత్తాచాటుతున్నాడు. దేశ, విదేశీ అథ్లెట్‌లతో పోటీపడుతూ గడిచిన ఐదేళ్లలో వందకు వంద శాతం విజయాలు సాధించాడు. ఈ యువకుడి పేరును టైమింగ్ ఇండి యా డాట్ కామ్ వారు కూడా నమోదు చేసుకున్నారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన వంగర బిడ్డ గోవర్ధన్ విజయాల పరంపరను సొంతం చేసుకుంటూ ముందుకు దూసుకెళ్తున్నాడు.


వైకల్యం శాపం కాదు...



ప్రధాని నరేంద్ర మోదీ నుంచి ప్రశంసలు అందుకుంటున్న టొంపాకి దుర్గారావు(ఫైల్)

కొప్పరవలస గ్రామానికి చెందిన టొంపాకి దుర్గారావు అంగవైకల్యం ఎవరికీ శాపం కాకూడదని నిరూపించాడు. 20 ఏళ్ల దుర్గారావుకు రెండు కళ్లు కనిపించవు. నిరుపేద కుటుంబానికి చెందిన ఈ యువకుడు చిన్నతనంలోనే తం డ్రిని కోల్పోయాడు. అంధుడిగా ఉన్న దుర్గారావును చదివించేందుకు తల్లి సుందరవ కష్టపడ్డారు. దీంతో విజయనగరం జిల్లా బొ అంధుల పాఠశాల, హైదరాబాద్‌లోని బైబి పరిధి దేవనర్ ఫౌండేషన్ ఫర్ ది బ్లైండ్ సంస్థ చదువుకు సహాయం అందించింది. 2014 నుంచి డిసెంబర్ 25వరకు దక్షిణాఫ్రికాలో జ ధుల ప్రపంచకప్ క్రికెట్‌లో భారతదేశం తర లో బ్యాట్స్‌మన్‌గా దుర్గారావు మంచి ప్రద బరిచాడు. ఇటీవల స్వదేశంలో నిర్వహించిన ప్రపంచకప్‌లో భారత జట్టు ఫైనల్ చేరడం పాత్ర పోషించాడు. ఆయనకు భారత ప్రధా నరేంద్రమోదీ రెండుసార్లు ఘన సత్కారం చే


సరస్వతీ పుత్రుడు



పనస విశ్వేశ్వరరావు

గీతనాపల్లి గ్రామానికి చెందిన పనస విశ్వేశ్వరరావు 2015లో జరిగిన ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా(ఐసీఐఏ) నిర్వహించిన సీఏ-కామన్ ప్రొఫిషియన్సీ టెస్టు(సీపీటీ) ఫలితాల్లో జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు సాధించాడు. పేదరికంతో తల్లిదండ్రులు పనస అప్పలనాయుడు, గౌరీశ్వరిలు వ్యవసాయ పనులు దొరకక విశ్వేశ్వరరావును చదివించుకోవడానికి ఒంగోలు జిల్లాకు వలస వెళ్లారు. కూలి పనులు చేసుకొని కొడుకును చదివించుకున్నారు.

తల్లిదండ్రులు కష్టాన్ని తెలుసుకున్న విశ్వేశ్వరరావు విజయవాడలో ఉంటూ అహర్నిశలు పోటీ పరీక్షలకు చదువును సాగించి సీఏ-సీపీటీ ఫలితాల్లో జాతీయ మొదటి ర్యాంకర్‌గా నిలిచాడు.



SPECIAL

బలరాముడు ప్రతిష్ఠించిన శివలింగం



ప్రఖ్యాతి గాంచిన త్రివేణి సంగమం



అన్నదాత ఆశాజ్యోతి.. మడ్డువలస ప్రాజెక్టు



వంగర విజయ గీతిక

వంగర..
ఇప్పటివరకు లక్ష్మీపేట
ఘటనలో మినహాయిస్తే చాలా
తక్కువగా ఈ పేరు
వినిపించింది. కానీ ఈ పేరు
ఇప్పుడు పదే పదే వినిపిస్తోంది.
మడ్డువలస ప్రాజెక్టు, సంగాం ఆలయాలు వంటి ప్రదేశాలు ఉన్నా... అత్యున్నత ప్రతిభా పాటవాలతో పలువురు వంగర వాసులు ఆ ఊరి పేరును శిఖర స్థాయిలో నిలబెడుతున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు రంగాల్లో విశేషంగా రాణిస్తూ అదుర్స్ అనిపిస్తున్నారు. అపూర్వ విజయాలతో వంగర విజయ గీతిక అందరి నోటా పలికేలా చేస్తున్నారు. వారి గురించి..

- వంగర

సాయమే మా పథం..

కె.కొత్తవలస గ్రామానికి చెందిన పెంకి చైతన్యకుమార్ నిత్యం సేవే శ్వాసగా ముందుకెళ్తూ అరుదైన గుర్తింపుపొందాడు. రెడ్‌క్రాస్ సంస్థ ద్వారా రక్తదాన శిబిరాలు, విద్య, ఆరోగ్య రంగాల్లో ఎనలేని సేవలందించారు. యువకుడిగా మంచి సేవలందించి ప్రజల్లో చైతన్యం నింపారు. దీంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కేంద్రం ప్రభుత్వం సంయుక్తంగా ఆయన సేవలను గుర్తించి మూడుసార్లు జాతీయ యువజన అవార్డులకు, ఒకసారి అంతర్జాతీయ యువజన అవార్డులకు ఎంపిక చేశాయి. అప్పటి ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారీ నుంచి జాతీయ యువజన అవార్డును అందుకున్నారు. రక్తదానం, అవయవదానం వంటి సేవా కార్యక్రమాలు చేసినందుకు ఈ యువకుడికి అపూర్వ గౌరవం దక్కింది.



అప్పటి ఉప రాష్ట్రపతి హమీద్ అన్సారీ నుంచి అవార్డు అందుకుంటున్న పెంకి చైతన్యకుమార్

ఘటనలు.. సంఘటనలు...

వంగర మండలంలో ఘటనలకు దుర దృష్టకర సంఘటనలకు వేదికైంది. 2008 సెప్టెంబర్ 26న రుషింగి వద్ద నాగావళి నదిలో పడవబోల్తా పడడంతో ఎనిమిది మంది మృతిచెందారు. 2012 జూన్ 12న లక్ష్మీపేటలో బీసీ–ఎస్సీల మధ్య కొట్లాట ఘటన జరగడంతో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఐదుగురు మృతిచెందగా, 23 మంది తీవ్రంగా గాయపడ్డారు. జిల్లా చరిత్రలో లేని విధంగా లక్ష్మీపేటలోనే జిల్లా న్యాయస్థానం ఏర్పాటు చేయడం విశేషం. ఆ సమయంలో సీఎం నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ గౌరవ అధ్యక్షురాలు వైఎస్ విజయమ్మ, జగన్మోహన్‌రెడ్డి సోదరి షర్మిల, ప్రస్తుత సీఎం నారా చంద్రబాబునాయుడులతోపాటు రాష్ట్ర,దేశంలో గల ఉద్యమ,దళిత సంఘాలు నేతలు లక్ష్మీపేటను సందర్శించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన యూనివర్సిటీలకు చెందిన విద్యార్థులు అధ్యయనం కూడా ఇక్కడే సాగింది. దేశంలోనే సంచలనమైన ఘటన ఇది. 2015 ఫిబ్రవరి 15వ తేదీన కొత్తమరువాడలో బాణాసంచ పేలి ఏడుగురు తయారీదారులు అశువులు బాసారు. ఆ కుటుంబ ంలో మిగిలిన చిన్న పిల్లలు అనాథలై రోడ్డున పడ్డారు. ఇటీవల ఎం.సీతారాంపురానికి చెందిన వ్యాపారి విజయనగరం జిల్లా పార్వతీపురంలో స్థిరపడగా, ఆయన్ను గుర్తు తెలియని వ్యక్తులు తుపాకీతో రాత్రి సమయంలో కాల్చి చంపారు. ఈ తరహా దాడులకు కూడా వంగర వేదికైంది. ఉద్యమకారులు మేధాపాట్కర్, సువరం సుధాకర్, కె.నారాయణ,సినీకవులు గోరటి వెంకన్న వంటి వారూ ఈ మండలాన్ని తాకారు.

వీర జవాన్

ఓనె అగ్రహారం గ్రామానికి చెందిన కనగల శ్రీరాములు 17 ఏళ్ల క్రితం 2000 సెప్టెంబర్‌లో ఇండియన్ ఆర్మీలో చేరారు. 14 ఏళ్ల పాటు ఆర్మీలో విధులు పూర్తి చేశారు. తర్వాత భారత జాతీయ భద్రత దళం (నేషనల్ సెక్యూరిటీ గార్డు)లో 2013లో చేరారు. ఈయనకు మంచి ప్రతిభ ఉండడంతో బాంబు తొలగింపు బృందం(బాంబు డిస్పోజల్ యూనిట్)లో చోటు లభించింది. 2016 జనవరి 2వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు పంజాబ్‌లోని పఠాన్‌కోట్‌లో ఎయిర్‌ఫోర్సు స్టేషన్‌లో ఉగ్రవాదులు దాడులు చేయడంతో బాంబు శకలాలను తొలగింపునకు వెళ్లగా గ్రనేడ్‌కు సంబంధించి పేలుడు కారకాలు తలలోకి దూసుకువెళ్లగా కొన ఊపిరితో బయటపడ్డారు. అలాగే సుప్రీం కోర్టులో న్యాయవాదిగా రుషింగి గ్రామానికి చెందిన యలకల రాజగోపాలరావు పనిచేయగా, బాగెంపేట గ్రామానికి చెందిన గంటా వల్లభనాయుడు కృష్ణా జిల్లాలో కోర్టు జడ్జిగా విధులు నిర్వహిస్తూ వంగర కీర్తిని పెంచుతున్నారు.



టిబెట్‌బోర్డర్‌లో వంగర యువకుడు

సేవకు సత్కారం..



అప్పటి రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ నుంచి జాతీయ అవార్డు అందుకుంటున్న పెంకి గౌరీశ్వరరావు

కె.కొత్తవలస గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు పెంకి గౌరీశ్వరరావు ఉత్తమ జాతీయ ఉపాధ్యాయుడిగా 2010లో అప్పటి రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ చేతుల మీదుగా ఢిల్లీలో అవార్డును అందుకున్నారు. ఉపాధ్యాయ వృత్తి, విద్య, సామాజిక, కళాత్మక రంగాల్లో సేవలకు భారత ప్రభుత్వం అరుదైన గుర్తింపునిచ్చింది. ఆయన రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ ద్వారా అవార్డును అందుకోవడంతో వంగర పేరు మార్మోగింది.

నలుమూలలా వంగర సైనికులు!

వంగర మండలానికి చెందిన ప్రతిభ కలిగిన విజ్ఞానవంతులు దేశ,ప్రపంచ నలుమూలలా పనిచేస్తున్నారు. అమెరికా,జర్మనీ, కెనడా వంటి దేశాల్లో ఇంజినీర్లుగా, సైంటిస్టులుగా పనిచేస్తున్నారు. దేశభద్రత విభా గంలో ఆర్మీ, నేవీ, బీఎస్ఎఫ్, సీఆర్‌పీఎఫ్, ఐటీబీపీ, సీఆర్‌పీఎఫ్, ఎయిర్‌ఫోర్స్ వంటి విభాగాల్లో దేశం నలుమూలలా మండలానికి చెందిన 250 మంది వరకు యువకులు సేవలందిస్తున్నారు.

పోలీస్ శాఖలో....

తలగాం గ్రామానికి చెందిన ఐపీఎస్ ఆఫీసర్ కిమిడి రాజారత్నంనాయుడు రాష్ట్ర పోలీస్ శాఖలో కీలక బాధ్యతలు నిర్వహించారు. వివిధ జిల్లాల్లో ఎస్పీగా, రాష్ట్ర డీఐజీగా పనిచేసి మంచి సేవలందించడంతోపాటు 1998లో ఒడిశా రాష్ట్రానికి సూపర్ సైక్లోన్ రావడంతో అత్యుత్తమ సేవలందించి వరద బాధితులను రక్షించారు. దీంతో అప్పటి ప్రధాన మంత్రి అటల్‌బీహారీ వాజ్‌పేయి నుంచి అవార్డు పొందారు.



అప్పటి ప్రధాని వాజ్‌పేయి నుంచి పురస్కారం అందుకుంటున్న రాజారత్నంనాయుడు.

రచనలో మేటి...

మగ్గూరు గ్రామానికి చెందిన తుమ్మిరెడ్డి ఉమామహేశ్వరరావు సినీపాటల రచనలో మేటిగా నిలిచాడు. 2004 నుంచి సినీ పరిశ్రమలో ఆరంగేట్రం చేసిన తర్వాత 50 సినిమాలు, 30 టెలివిజన్ సీరియల్స్‌కు పాటలు రచించి మంచి గుర్తింపు తెచ్చుకుంటున్నాడు. కళలో తమకు ఎవరూ సాటి రారని ఈ వంగర యువకుడు నిరూపించాడు.



తుమ్మిరెడ్డి ఉమామహేశ్వరరావు

- రిమ్స్‌లో వేధిస్తున్న మౌలిక సమస్యలు
- ప్రభుత్వ నిధులు రావు, స్థానిక నిధులకు అనుమతులు లేవు
- మంజూరుకు నోచుకోని అదనపు యూనిట్లు
- సమావేశాల్లో చర్చించినా ఫలితం శూన్యం



రిమ్స్‌లో మూసి ఉన్న వాటర్ ప్లాంట్





ఆటోమేటిక్ ఎనలైజర్



ఒక్కొక్కటీ పరిష్కరిస్తున్నాం

రిమ్స్‌లో సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తున్నాం. డైరెక్టర్ సెలవులో ఉన్నారు. ఆమె వచ్చి వెంటనే తాగునీరు, ఆక్సిజన్ సమస్యలు పరిష్కరిస్తాం? యూరాలజీ, ఆర్థో, ఈఎన్‌టీ తదితర వార్డులకు పరికరాల కోసం ఇండెంట్ పెట్టాం. అవి త్వరలో రానున్నాయి. అదనపు యూనిట్లు వస్తున్నాయి. ఏపీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, కమీషనర్ దృషికి సమస్యలు తీసుకువెళ్లాం.

- డాక్టర్ సునీల్ నాయక్, రిమ్స్ సూపరింటెండెంట్

ఆక్సిజన్ కొనుగోలు

రిమ్స్‌లో ఆక్సిజన్ సమస్య తీవ్రంగా ఉంది. ప్రస్తుతం దీనిని కొనుగోలు చేస్తున్నారు. సాధారణంగా కళాశాల ఆస్పత్రిలో ఆక్సిజన్ ప్లాంట్‌లు సొంతంగా నిర్వహించుకుంటారు. కానీ రిమ్స్‌లో ఆ పరిస్థితి లేదు. ఇక ఇతర విభాగాల్లో మెటీరియల్‌లు లేవు. ప్రధానంగా డెంటల్ విభాగంలో కొన్నేళ్లుగా ఎక్సరే ఫిల్మ్‌లు లేవు. ఇక అక్కడ ప్రత్యేక కుర్చీలు కూడా లేక రోగులు, వైద్యులు ఇబ్బంది పడుతున్నారు.

పరికరాలకు ప్రతిపాదనలు పంపినా..

రిమ్స్‌లో ఈఎన్‌టీ, రేడియోలజీ, యూరాలజీ, ఆప్తమాలజీ, ఆర్థో విభాగాల్లో కొన్ని పరికరాలు లేక సమస్యగా ఉంది. ప్రధానంగా ఎంఆర్‌ఐ స్కాన్‌తోపాటు ఇతర విభాగాల పరికరాల కొనుగోలుకు రూ.2.80కోట్ల వరకు ఉండాలి. దీనిపై ఉన్నతాధికారులకు లేఖలు రాసినా ఇప్పటివరకు మంజూరుకు అనుమతులు రాలేదు. ఇక రక్తపరీక్షలు చేసే ఆటోమెటిక్ ఎనలైజర్‌కు ఇంకా పూర్తిస్థాయిలో కెమికల్స్ రాలేదు. ఇప్పటికే రూ.3లక్షలతో రిఫ్రిజిరేటర్‌ను కొనుగోలు చేశారు. దీంతో ఇది నిరుపయోగంగా ఉంది.

అడుగడుగునా సమస్యలే!

శ్రీకాకుళం పాతబస్టాండ్:

జిల్లాలో పెద్దాస్పత్రి రిమ్స్‌లో అడుగడుగునా సమస్యలు తిష్టవేశాయి. వైద్యపరమైన సదుపాయాలు లేకపోవడంతో పాటు మౌలిక వసతుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. కొన్ని కీలకమైన విభాగాల్లో వైద్యుల కొరత తీవ్రంగా ఉంది. వైద్యులు ఉన్న విభాగంలో పరికరాలు ఉండటం లేదు. బోధనాసుపత్రిగా మారి ఏడేళ్లు కావొస్తున్నా, వసతులు మాత్రం మెరుగుపరడం లేదు. సమస్యల పరిష్కరించేందుకు ప్రభుత్వం కూడా చొరవ చూపడంలేదు. పాలకులు పర్యటించి హామీలు ఇస్తున్నారే తప్ప అవి ఆచరణ దిశగా అడుగులు పడటం లేదు.

అదనపు, కొత్త యూనిట్లు కొరత

రిమ్స్‌లో పలు విభాగాలకు అదనంగా యూనిట్లు ఏర్పాటు చేయాలని గతంలో కమిటీ తీర్మానించింది. న్యూరాలజీ విభాగం అవసరముందని పలుసార్లు విన్నవించినా దీనిపై చర్యలు లేవు. ప్రస్తుతం ఒక్క వైద్యుడే ఉన్నారు. సిబ్బంది కొరత కూడా ఉంది. దీంతో పాటు తప్పనిసరిగా న్యూరాలజీ యూనిట్ కూడా ఉండాలి. అలాగే ఆర్థో, మెడికల్ విభాగాల్లో అదనపు యూనిట్లు ప్రారంభించాల్సి ఉంది.

కిడ్నీ రోగులు విశాఖ వెళ్లాల్సిందే

నెఫ్రాలజీలోనూ ఇదే పరిస్థితి, కిడ్నీరోగులు జిల్లాలో అధికం. ఈ విభాగంలో వైద్యులు, వారికి తగినంత యంత్ర పరికరాలు, ల్యాబ్, సిబ్బందితో ప్రత్యేక యూనిట్ ఉండాలి. అయితే ఒక్క వైద్యులు మాత్రమే ప్రస్తుతం ఉన్నారు. యూనిట్ మాత్రం ప్రారంభం కాకపోవడంతో కిడ్నీ రోగులు విశాఖ వెళ్లాల్సిన దుస్థితి. రిమ్స్‌లో డయాలసిస్ యూనిట్ ఉంది. దీంతోపాటు నెఫ్రాలజీ యూనిట్ ఉండాలి.

గుక్కెడు నీటికి కష్టాలే

రిమ్స్‌లో తాగునీటి సమస్య అధికంగా ఉంది. కేవలం నగర పాలక సంస్థ అందించే నీరు తప్ప, రోగులకు, ఇతర వసతి గృహాలకు, కళాశాలకు, వార్డులకు అందించే శుద్ధజలాలు అందని ద్రాక్షగానే మారాయి. గతంలో ఇక్కడ టాటా ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుచేసినా.. అది మూన్నాళ్ల ముచ్చటయింది. నిర్వహణ వ్యయం భరించలేకపోవడంతో ఆస్పత్రి వర్గాలు చేతులెత్తేశాయి. ప్రస్తుతం ఆర్ట్స్, రోటరీ సంస్థ వాటర్ ప్లాంట్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉంది. నిర్వహణకు రూ.3వేల నుంచి రూ.5వేలు వరకు ఉండటంతో.. వీటిని భరించేందుకు రిమ్స్ ముందుకు రావాల్సి ఉంది.

నీరసిస్తున్న సర్జికల్ విభాగం

రిమ్స్‌లో గతంలో మెరుగైన సేవలు అందించిన సర్జికల్ విభాగం ఇటీవల క్రమంగా క్షీణించింది. ఈ విభాగంలో ముగ్గురు వైద్యులు ఉండగా, వీరు మూడు యూనిట్లు చేశారు. వైద్యులు సకాలంలో ఉండకపోవడం, ఆస్పత్రిలో కేసులపై శ్రద్ధ చూపడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

2700 మందికి విపత్తు సేవల శిక్షణ

- ప్రయోగాత్మకంగా జిల్లాలో అమలు
- కలెక్టర్ ధనుంజయరెడ్డి



శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందిస్తున్న కలెక్టర్, తదితరులు

నరసన్నపేట:

జిల్లాలో శక్తిమంతమైన యువత ఉందని కలెక్టర్ ధనుంజయరెడ్డి అన్నారు. జిల్లా భవిష్యత్ వీరి చేతుల్లో ఉందన్నారు. జిల్లాలో 27 లక్షల మంది జనాభా ఉన్నారని వీరిలో ఒక శాతం మందికి విపత్తులు, ఇతర ప్రమాదకర సంఘటనల్లో బాధితులను కాపాడేందుకు వీలుగా శిక్షణ నిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా శ్రీకాకుళం జిల్లాలో దీనిని అమలు చేస్తున్నామని ప్రకటించారు. ఇండియన్ రెడ్‌క్రాస్, యూత్ సర్వీసెస్ సంస్థల ఆధ్వర్యంలో యువతకు శిక్షణ కార్యక్రమాలు ఇస్తున్నామన్నారు. నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో మూడు రోజులుగా 48 మందికి శిక్షణ నిస్తున్నారు. ఈ ముగింపు కార్యక్రమానికి వచ్చిన కలెక్టర్ మాట్లాడుతూ.. శిక్షణ పొందిన యువత ధైర్యంగా, ఆదర్శంగా ఉండాలన్నారు. సేవ చేయాలనే దృక్పథంతో ఉండి విపత్తుల్లో బాధితులకు అండగా ఉండాలన్నారు. సెట్‌శ్రీ ద్వారా అమలుచేస్తున్న పలు పథకాలను యువత వినియోగించుకోవాలన్నారు. సెట్‌శ్రీ సీఈఓ ప్రసాదరావు జిల్లాలో యువతకు అందిస్తున్న కార్యక్రమాలను వివరించారు. అంతకు ముందు కళాశాల ఆవరణలో కలెక్టర్ మొక్కలు నాటారు. దీంట్లో రెడ్‌క్రాస్ సంస్థ చైర్మన్ జగన్మోనరావు, డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ దుర్యోధనరావు, తహసీల్దార్ జె, రామారావు, ఎంపీడీఓ విద్యాసాగరరావు, తెలుగు అధ్యాపకులు రవికుమార్, రెడ్‌క్రాస్ లోకల్ కమిటీ చైర్మన్ యు.లింగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక కళాశాల మైదానం జంగిల్‌తో ఉండటాన్ని గమనించిన కలెక్టర్ మైదానాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.

సెప్టెంబర్ 27 నుంచి అడ్వెంచర్ టూరిజం

- గిరిజనులకు పర్వతారోహణ, పర్యావరణంపై అవగాహన
- ఐటీడీఏ పీవో శివశంకర్ వెల్లడి



పీఓకు డబ్బులు అందిస్తున్న జూనియర్ రెడ్‌క్రాస్ సభ్యులు

రాజాం సిటీ: జిల్లాలోని గిరిజన యువతలో పర్వతారోహణ, పర్యావరణంపై ఆసక్తి కలిగించేందుకు సెప్టెంబర్ 27 నుంచి 30వరకు గిరిజన అడ్వెంచర్ టూరిజం నిర్వహిస్తున్నట్లు ఐటీడీఏ పీఓ ఎల్.శివశంకర్ వెల్లడించారు. రాజాం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన భవనాలను ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ జిల్లాలోని ఐటీడీఏ పరిధిలోని మండలాల్లోగల గిరిజన యువతీ యువకులకు పర్వతారోహణతోపాటు రోప్‌వే, ఇతర సాహసకృత్యాలతో కూడిన కార్యక్రమాలను నాలుగు రోజులుపాటు నిర్వహిస్తామని వెల్లడించారు. దీనికి ప్రభుత్వం రూ. 60 లక్షలు కేటాయించిందన్నారు. గిరిజనుల్లో మరింత అవగాహన కలిగించేందుకు 50 మంది జనాభా గల గిరిజన గ్రామాలకు ఉచితంగా ఒక వార్తా పత్రికను, 50 మంది జనాభా దాటిన గ్రామాలకు ఉచితంగా రెండు వార్తా పత్రికల పంపిణీకి చర్యలు చేపట్టామని తెలిపారు. గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను క్రోడీకరించి ఎప్పటికప్పుడు తెలియపరిచేందుకు గిరిజాగృతి మ్యాగజైన్ అందుబాటులోకి తేనున్నామని పీవో తెలిపారు. పౌష్టికాహారం అందించేందుకు, క్షయ వంటి వాధులు నివారణకు గిరిజన అనురాగ హస్తం కింద ప్రతి కుటుంబానికి రూ. రూ.250 ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపారు. అంతకుముందు పాఠశాలలోని తరగతులను ఆయన స్వయంగా పరిశీలించి విద్యార్థినుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. క్రమశిక్షణ, అంకితభావంతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. జూనియర్ రెడ్‌క్రాస్ సభ్యులు అందించిన రూ. 600లు నగదును స్వీకరించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఆయనతోపాటు తహసీల్దార్ వై.శ్రీనివాసరావు, రాజాం రెడ్‌క్రాస్ చైర్మన్ కొత్తా సాయి ప్రశాంత్‌కుమార్, పెంకి చైతన్యకుమార్, ప్రధానోపాధ్యాయులు అప్పలరాజు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హెల్త్ కార్డుల అమలులో ఇబ్బందులు

నరసన్నపేట: ఉద్యోగుల హెల్త్ కార్డుల అమలులో ఇబ్బందులు ఎదువుతున్నాయని ప్రభుత్వం, ఆయా ఆస్పత్రులకు సరైన ఆదేశాలివ్వాలని ఏపీ రెవెన్యూ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, ఏపీ అమరావతి జేఏసీ జిల్లా చైర్మన్ జల్లేపల్లి రామారావు విజ్ఞప్తి చేశారు. ఈఎస్‌ఐ ఆస్పత్రుల్లో హెల్త్‌కార్డులు సక్రమంగా అమలు కావడం లేదని వివరించారు. రీయింబర్స్‌మెంట్ చేసుకోవాలని ఆస్పత్రుల యాజమాన్యం సలహాలు ఇస్తుందని, దీంతో ఉద్యోగులు హెల్త్ కార్డులు పట్టుకుని వెళ్లినా న్యాయం జరగడంలేదన్నారు. శనివారం ఆయన నరసన్నపేటలో విలేఖర్లుతో మాట్లాడారు. కారుణ్య నియామకాలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం హర్షించ నీయమన్నారు.

బోధపడని పరీక్షలు

● నేడు 15వ విడత ఎన్ఐఓఎస్ పరీక్షలు



కోఆర్డినేటర్లు లేని సిరిపురం సాక్షర భారత్ కేంద్రం

జిల్లాలో వయోజన విద్య విడత:	8వ ది
ఎన్ఐఓఎస్ పరీక్షల విడత :	15వ ది
ఎన్ఐఓఎస్ పరీక్షలు రాస్తున్నవారు:	39,057 మంది
మొత్తం పరీక్షా కేంద్రాలు:	1099
ఒక్కో పరీక్ష కేంద్రంలో రాస్తున్నవారు :	36 మంది
నిర్వాహకులు :	2198 మంది
ప్రత్యేక పర్యవేక్షకులు :	విశాఖపట్నానికి చెందిన ఎస్ఆర్పీలు

రాజాం :

దేశ వ్యాప్తంగా ఎన్ఐఓఎస్ (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్) పరీక్షలు రాష్ట్రంలోనూ జరగబోతున్నాయి. ఈ మేరకు జిల్లాలోని అన్ని వయోజన విద్యా కేంద్రాల్లో నిర్వహిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 15వ విడత ఎన్ఐఓఎస్ పరీక్షలు ఆదివారం జరగబోతున్నాయి. ఓ వైపు గ్రామాల్లో విలేజ్ కో–ఆర్డినేటర్లకు సకాలంలో గౌరవవేతనాలు రాకపోవడంతో పాటు దిన పత్రికలకు చెల్లించే బిల్లులు కట్ చేయడం వంటి నిర్ణయాలతో ఈ కార్యక్రమం వెనకడుగు పడింది. అధికారుల పర్యవేక్షణ కూడా అంతంతమాత్రంగానే మారింది. ఈ నేపథ్యంలో ఉందా లేదా అనే ధోరణిలో ఈ కార్యక్రమం 15వ విడత పూర్తిచేసుకుంటోంది. ఈ పరీక్షలకు సంబంధించి ఇంతవరకూ బోధన సక్రమంగా జరిగిన తీరులేదు. అభ్యాసకులు వద్ద పుస్తకాలు కూడా లేవు. చాలా కేంద్రాలు తలుపులు తెరుచుకునే పరిస్థితి లేదు.

జిల్లాలో 39,057 మంది...

ఎన్‌జీఓ ఆధ్వర్యంలో ప్రారంభమైన సాక్షరభారత్ కార్యక్రమం రాష్ట్రంలో ప్రారంభించి ఎనిమిదేళ్లు కావొస్తోంది. ఎనిమిది విడతల్లో ప్రతి ఆరునెలలకు ఒకసారి ఎన్ఐఓఎస్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రతి విడతలో కనీస పుస్తకాలు కూడా లేకుండానే పరీక్షలు జరిపించేస్తూ వస్తున్నారు. ఈ దఫా కూడా ఇదే పరిస్థితి నెలకొంది. జిల్లాలో ఆదివారం ఈ పరీక్షను నిర్వహించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. మొత్తం 39057 మంది ఈ పరీక్షలు రాస్తున్నారు. ఎక్కువమంది స్వయంశక్తి సంఘాల్లోని నిరక్షరాస్యులైన వయోజనులతో పాటు ఉపాధి పనుల్లోని వేతనదారులు ఉన్నారు.

మొత్తం 1099 కేంద్రాల్లో...

జిల్లాలో 1099 కేంద్రాల్లో పరీక్షలు జరుగనున్నట్లు వయోజన విద్యా కేంద్రాలు జిల్లా డీడీ డి. కృష్ణారావు తెలిపారు. మొత్తం 2198 మంది విలేజ్ కో–ఆర్డినేటర్లు వీటిని నిర్వహిస్తున్నారు. ఒక్కో పంచాయతీలో 36 మంది పరీక్ష రాస్తున్నారు. విశాఖపట్నానికి చెందిన ఎస్ఆర్పీ (స్టేట్ రిసోర్సుపర్సన్)లు ఈ పరీక్షలను మొబైల్ టీంలా పర్యవేక్షిస్తారు. గ్రామాల్లో లోకల్‌గా ఉంటే ప్రభుత్వ ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, చదువుకున్న యువతకు సంబంధించి ఎవరో ఒకరు ఈ పరీక్షలుకు సూపర్‌వైజర్‌గా ఉంటారని అన్నారు. ఒక్కో కేంద్రానికి రూ. 200 ఈ పెన్నులు నిమిత్తం కేటాయించినట్లు తెలిపారు.

ఏ పరీక్ష రాస్తారు...

ఆదివారం జరిగే పరీక్షలకు సంబంధించి ఏ పరీక్షలు రాయాలో అభ్యర్థులకు తెలియని పరిస్థితి. ఇంత వరకూ చాలా చోట్ల సాక్షర భారత్‌కేంద్రాలు సక్రమంగా పనిచేసిన దాఖలు లేవు. 15వ విడతలో వచ్చిన పుస్తకాలు అడ్రస్ లేదు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌కావడంతో పొలం పనుల్లో చాలామంది ఉంటున్నారు. పరీక్ష కేంద్రాలకు గతంలో పంపిణీ చేసిన కుర్చీలు, ఏడాది క్రితం పంపిణీ జరిపిన సోలార్ లైట్లు, కుట్టు మిషన్లు వంటివి కూడా చాలా చోట్ల వినియోగంలో లేవు. ఈ పరీక్షలకు సంబంధించి తొలి రెండు, మూడు విడతల వరకూ మాత్రమే పరీక్షల్లో ఉత్తీర్ణత పొందిన వారికి సర్టిఫికెట్లు వచ్చాయి. అక్కడి నుంచి ఇంతవరకూ ఈ పత్రాలు రాలేదు.

అందులోనే జవాబు...



ఎన్ఐఓఎస్ 15వ విడత పరీక్షలు జరుగనున్నాయి. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేశాం. ప్రశ్నపత్రంలోనే జవాబులు కూడా ఉంటాయి. మండల కో–ఆర్డినేటర్లు ప్రధాన పర్యవేక్షకులు. ఎటువంటి అవకతవకలు జరిగినా కఠిన చర్యలు తీసుకుంటా.

– డి. కృష్ణారావు, వయోజన విద్య పథకం డీడీ, శ్రీకాకుళం

సర్వం కోల్పోయిన వారిపై బలప్రయోగమా?

● తక్షణమే నిర్వాసితులకు న్యాయం చేయాలి
● పాలకొండ ఎమ్మెల్యే విశ్వసరాయి కళావతి


ఎమ్మెల్యే కళావతి

పాలకొండ రూరల్: వంశధార నిర్వాసితులపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని పాలకొండ ఎమ్మెల్యే విశ్వసరాయి కళావతి ధ్వజమెత్తారు. సర్వం కోల్పోయి ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూస్తుంటే వారిపై బలప్రయోగం చేసి వారి హక్కులను హరించటం సమంజసం కాదని హితవుపలికారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. వంశధార పరిధిలో హిరమండలం, పాడలి, తులగాం, కుంటిబద్ర తదితర గ్రామాల్లో ప్రజలకు పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించి వారితో సమన్వయం చేసుకుని వారికి న్యాయం జరిగిన తరువాతే ప్రాజెక్టు పనులు ప్రారంభించాలని తెలిపారు. 15 ఏళ్ల క్రితం వారి నుంచి తక్కువ ధరకు భూములు తీసుకుని ఇప్పటికి వారికి నష్టపరిహారం అందించటంతో చొరవ చూపకపోగా వారిని పోలీసుల సహాయంతో భయభ్రాంతులకు గురిచేయటం మంచిది కాదన్నారు. ఈ ప్రాజెక్టు పరిధిలో పాలకొండ నియోజకవర్గం భామిని మండలంలో నులకజోడు గ్రామస్తులు కోరుతున్న రోడ్డు డైవర్షన్ పనులు అక్కడి ప్రజల అభిప్రాయం మేరకు చేపట్టాలన్నారు. ఘనసర, అత్తికొత్తూరు, జామిగూడ తదితర నిర్వాసిత ప్రాంతాల్లో డైనమేట్లు వాడి బాంబులు పేల్చటంతో అక్కడ గృహాలు దెబ్బతిని ప్రజలు హడలిపోతున్నారని వివరించారు. ప్రజలను హింసించి ఏం సాధిస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిర్వాసితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేసి తర్వాతే పనులు ప్రారంభించాలని కోరారు.

కొబ్బరి రుణమాఫీ దరఖాస్తుల పరిశీలన


రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు

కవిటి: ఉద్యాన పంటల విభాగంలో రుణ మాఫీ పథకం వర్తించని రైతుల దరఖాస్తులను అధికారులు కవిటి పీఏసీఎస్ కార్యాలయంలో శనివారం పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు విజయవాడ రైతు రుణమాఫీ ప్రాధికార సంస్థకు చెందిన సీహెచ్ త్రినాథ్, కె.దేవేంద్రకుమార్, కె.సూర్యశోభన్‌లతో కూడిన బృందం పర్యటించింది. మండలంలో 250 మందికి పైగా రైతుల నుంచి రుణమాఫీ కోసం అర్జీలు వచ్చాయి. వీటిని కవిటి పీఏసీఎస్ సొసైటీలో పరిశీలించి తనిఖీ చేశారు. ఈ శాఖలో 85 మంది వివరాలు అందిన దరఖాస్తుల మేరకు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ జానకిరామయ్య తదితరులు పాల్గొన్నారు.

చేప పిల్లల ఉత్పత్తికి సరైన సమయం


పెంపకందారులతో మాట్లాడుతున్న గోపిరెడ్డి

ఎల్.ఎన్.పేట: జిల్లాలో చేప విత్తనం (గుడ్డుదశ) నుంచి పిల్లల తయారీకి వాతావరణం అనుకూలంగా ఉందని మిషన్ ఫింగర్‌మిన్ మత్స్యశాఖ ఏడీ (అడిషనల్ డైరెక్టర్) గోపిరెడ్డి అన్నారు. రాష్ట్రంలో చేపట్టిన మిషన్ ఫింగర్‌మిన్‌లో భాగంగా ఎల్.ఎన్.పేట మండలంలోని పెద్ద కొల్లివలస, లక్ష్మీనర్సుపేట కోనేరుల్లో పెంచుతున్న చేప పిల్లల తయారీని పరిశీలించారు. 25 రోజుల క్రితం ఆయా చెరువుల్లో మత్స్య శాఖ ద్వారా 50లక్షల చేపపిల్లల ఉత్పత్తి విత్తనాలు వేశారు. ఇందులో ప్రస్తుతం 10.50 లక్షల పిల్లలు ఆరోగ్యంగా ఉన్నాయన్నారు. మరో 30 రోజుల తర్వాత వాటిని పరిశీలించి పిల్లలను చెరువుల్లో పెంపకానికి సరఫరా చేస్తామన్నారు. ఈ ఏడాది ఎల్.ఎన్.పేట మండలంలో పిల్లల ఉత్పత్తి, పెంపకం ప్రయోగాత్మకంగా చేపట్టామన్నారు. ఆయనతో పాటు మత్స్యశాఖ జేడీ వి.వి.కృష్ణమూర్తి, మత్స్యశాఖ అభివృద్ధి అధికారి డబ్బీరు గోపీకృష్ణ, శ్రీనివాసరావు, సిబ్బంది ఉమాదేవి, విజేతలు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్‌ల సంక్షేమానికి కృషి

ప్రపంచ ఫొటోగ్రఫీ డేలో కలెక్టర్ ధనుంజయరెడ్డి


ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): పేజీలకు పేజీలు రాతల ద్వారా చెప్పే భావాన్ని ఒక్క ఫొటోతో తెలియజేయవచ్చని కలెక్టర్ కె.ధనుంజయరెడ్డి అన్నారు. శ్రీకాకుళం నగరంలో వైఎస్సార్ కల్యాణమండపంలో శనివారం జిల్లా ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్, ఏపీయుడబ్ల్యూజే సంయుక్తంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని నిర్వహించాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫొటోగ్రాఫర్‌ల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. నిరంతరం పని ఒత్తిడితో ఉండే ఫొటోగ్రాఫర్‌లు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదని హితవు పలికారు. జెడ్పీ చైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి మాట్లాడుతూ.. కార్మికులతో సమానంగా ఫొటోగ్రాఫర్‌లు పనిచేస్తున్నా తగిన ప్రతిఫలం రాకపోవడం బాధాకరమన్నారు. ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనాల్లో తిరిగే ఫొటోగ్రాఫర్లు హెల్మెట్ వాడి మిగిలినవారికి ఆదర్శంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు తమ ఫొటోలను చూసుకోవడమే గానీ ఫొటోలు తీసిన వారి జీవన పరిస్థితి పట్టించుకున్నవారే లేరన్నారు.

ఉచిత వైద్యశిబిరం నిర్వహణ

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా జెమ్స్ హాస్పటల్ వైద్యుడు డాక్టర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఏపీయూడబ్ల్యూజే స్వర్ణోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్స్ అధ్యక్షుడు బషీర్, యూనియన్ రాష్ట్రకార్యవర్గ సభ్యులు ఎన్.ఈశ్వరరావు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కూన పాపారావు, శంగారం ప్రసాద్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఎస్.వి సత్యప్రసాద్, ఎల్రక్టానిక్ మీడియా అధ్యక్షులు బగాది శ్రీరామ్మూర్తి, ఎం.వి మల్లేశ్వరరావు, జి.వి నాగభూషణరావు, నర్సునాయుడు, సింధు శ్రీను, చిట్టి, జయశంకర్, జోగారావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

దాడుల నియంత్రణ కమిటీ సభ్యునిగా బషీర్:

ప్రపంచ ఫొటోగ్రఫీ సందర్భంగా జర్నలిస్టులపై దాడులు నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాడుల నియంత్రణ కమిటీకి హిందూ ఫొటోగ్రాఫర్ బషీర్‌కు ప్రతిపాదించినట్లు ఏపియుడబ్ల్యూజె ఫొటోగ్రాఫర్స్ రాష్ట్ర యూనియన్ ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు.

29న సైన్స్ సెమినార్

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ):జిల్లాలోని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 8, 9, 10వ తరగతి విద్యార్థులకు డివిజనల్ స్థాయిలో ఈ నెల 29న సైన్సు సెమినార్ నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఆబోతుల ప్రభాకరరావు తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సెమినార్‌లో 'స్వచ్ఛభారత్ సాధనలో శాస్త్ర సాంకేతిక రంగాల పాత్ర వాగ్దానాలు, సవాళ్లు' అనే అంశాలపై 8 నిమిషాల పాటు తెలుగు, ఇంగ్లిష్ మాధ్యమాల్లో సెమినార్ ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

బయోమెట్రిక్ యంత్రాల మరమ్మతులు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేయని బయోమెట్రిక్ మెషిన్ల మరమ్మతులకు సంబంధిత ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శ్రీకాకుళం డివిజన్ ఉప విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఈ నెల 18నుంచి 21వ తేదీలోగా 9182793637లో, పాలకొండ డివిజన్ 19వ తేది నుంచి 21వరకు నంబరు: 9000768725, టెక్కలి డివిజన్‌లో 21, 22తేదిలోగా 9985034819 నంబరులో సంప్రదించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎ.ప్రభాకర్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పైన తెలిపిన తేదీల్లో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటలలోపు సమర్పించాలన్నారు.

పక్కాగా గిరి అనురాగ హస్తం అమలు

సీతంపేట: గిరి అనురాగ హస్తం పక్కాగా అమలు చేయాలని ఐటీడీఏ పీవో ఎల్.శివశంకర్ ఆదేశించారు. శనివారం స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో వైద్యాధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ ప్రతి నెల రెండవ మంగళవారం ఈ పథకంలో భాగంగా క్షయ వ్యాధిగ్రస్తులకు రూ.250 విలువైన ఆహారాన్ని పంపిణీ చేయాలన్నారు. కిలో రాగిపిండి, కందిపప్పు, రాజ్మ అరకిలో, పదికోడిగుడ్లు, టెట్రా పాల ప్యాకెట్లు 3 అందజేయాలన్నారు. ప్రసవం కోసం వచ్చిన గర్భిణీతో పాటు సహాయకురాలికి మూడు రోజుల భోజనం పెట్టాలని ఆదేశించారు. గర్భిణుల వివరాలు సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో ఈఎన్‌వీ నరేష్‌కుమార్, అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌వో కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ హవల్దార్‌కు అంత్యక్రియలు పూర్తి

గార: మండలంలోని సతివాడ పంచాయతీ యాళ్లపేట గ్రామానికి చెందిన ఆర్మీ హవల్దార్ సక్క ప్రభాకరరావుకు అశ్రునయనాల మధ్య శనివారం స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈయనకు జలంధర్ నుంచి కోల్‌కతాకు బదిలీ అయిన నేపథ్యంలో రైలులో ప్రయాణిస్తుండగా గత శనివారం ఆగ్రా వద్ద జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మరణించారు. ప్రభాకరరావు మృతదేహాన్ని యాళ్లపేటకు తీసుకువచ్చి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరిపారు. ఈయనకు భార్య నర్మద, ఇద్దరు పిల్లలు ఉన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, గొండు రఘురాం, యాళ్ల నారాయణమూర్తి, మండల పార్టీ కన్వీనర్ పీస శ్రీహరిరావు, ముంజేటి కృష్ణమూర్తి, పీస గోపి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

గృహ నిర్మాణ లబ్ధిదారుల సర్వేపై చర్చ


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ పక్కి కాంతారావు

గార: మండల కేంద్రంలోని గార పంచాయతీలో గృహ నిర్మాణ లబ్ధిదారుల సర్వే జరిగిన నేపథ్యంలో లబ్ధిదారుల ఎంపికపై శనివారం అధికారులు సమావేశం నిర్వహించారు. ఇటీవల జరిగిన పల్స్ సర్వేలో 158 మందిని గుర్తించినట్లు ఎంపీడీఓ పక్కి కాంతారావు తెలిపారు. వీరిలో అర్హులైన లబ్ధిదారులను 96 మందిని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. సమావేశంలో సర్పంచ్ బడగల వెంకట అప్పారావు, ఏఈ శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం

శ్రీకాకుళం సిటీ: ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో 9.8 జీపీఏ, ట్రిపుల్ ఐటీ సాధించిన పీఎస్ఎన్ఎంహెచ్ స్కూల్ విద్యార్థిని సముద్రాల దివ్యకు విద్యాప్రోత్సాహక బహుమతిగా రూ.10 వేల చెక్కును శనివారం అందజేశారు. గౌర్తీశ్వర ట్రస్ట్ 3వ వార్షికోత్సవం సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు, స్కూల్ పూర్వ విద్యార్థిని ఈశ్వర ఉషబాలపవన్‌కుమార్‌లు ఈ మొత్తాన్ని సమకూర్చారు. కార్యక్రమంలో విశ్రాంత డీఈఓ బలివాడ మల్లేశ్వరరావు, అరసవల్లి ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ, ప్రముఖ మృదంగ వాయిద్య విద్వాంసుడు బి.కృష్ణారావు, ట్రస్ట్ కో–ఆర్డినేటర్ అప్పలనాయుడు, హెచ్ఎం ఎస్.శంకరావు, పూర్వ హెచ్ఎం పి.ఇందిరామణి, ఉపాధ్యాయులు సీహెచ్‌వీ రాధాకృష్ణవేణి, పి.జీవరత్నం, పి.రమణకుమారి, డి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బీచ్‌ను సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తి


పర్యాటక భవనం వద్ద హైకోర్టు జడ్జి రజని

గార: మండలంలోని పోర్టు కళింగపట్నం బీచ్‌ను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి రజని శనివారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా బీచ్‌లోని ఇసుకదిబ్బలు, నీటి అలల వద్ద కాసేపు గడిపారు. అనంతరం పర్యాటక అతిథి భవనంలో విశ్రాంతి తీసుకున్నారు. బీచ్‌ను ఇంకా అభివృద్ధి చేస్తే బాగుంటుందని స్థానిక సర్పంచ్ ప్రతినిధి కెప్టెన్ మైలపల్లి జనార్ధనరావుకు సూచించారు. మరోసారి కుటుంబ సభ్యులతో వచ్చి గడుపుతామని స్పష్టం చేశారు. ఆమె వెంట ఎస్ఐ బలివాడ గణేష్, జిల్లా కోర్టు సిబ్బంది, వాసుపల్లి రాజు ఉన్నారు. అదే విధంగా శ్రీకూర్మం కూర్మనాథస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఈఓ వి.శ్యామలాదేవి, అర్చకులు ముందుగా స్వాగతం పలికారు.

సుబ్రహ్మణ్యస్వామికి క్షీరాభిషేకం


శ్రీవారికి విశేష అలంకరణ


ఉమాజఠలేశ్వరస్వామి ఆలయంలో పూజలందుకుంటున్న సుబ్రహ్మణ్యేశ్వరస్వామి



నగరసంకీర్తనలు చేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం సిటీ:

నగరంలోని పలు దేవాలయాల్లో శనివారం సుబ్రహ్మణ్యస్వామికి విశేష పూజలు నిర్వహించారు. కలెక్టరేట్ సమీపంలోని శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం, గుడివీధిలోని ఉమారుద్ర కోటేశ్వర ఆలయం, ఉమాజఠలేశ్వరస్వామి ఆలయంలోని శ్రీవల్లీదేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామివారికి క్షీరాభిషేకసేవ, విశేష అలంకరణలు జరిగాయి. కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. పూజా కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షుడు ఎల్.నందికేశ్వరరావు, అధ్యక్ష, కార్యదర్శులు నల్ల అప్పారావు, బెహరా నాగేశ్వరరావు, భక్తులు పాల్గొన్నారు. అంతకుముందు నగర సంకీర్తన చేశారు. నారాయణ తిరుమల ఆలయం, చిన్న బజారు శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలోనూ శ్రీవారికి విశేషపూజలు నిర్వహించారు.

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ


మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే లక్ష్మీదేవి

శ్రీకాకుళం అర్బన్: మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి అన్నారు. వనం–మనం కార్యక్రమంలో భాగంగా శనివారం అటవీశాఖ ఆధ్వర్యంలో అరసవల్లి మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతకు మొక్కలు ఎంతో దోహదపడతాయన్నారు. మానవునికి ఎన్నో రకాలుగా ఉపయోగపడే మొక్కలను నాటి సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అటవీశాఖ రేంజర్ సింధు మాట్లాడుతూ వనం–మనం కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా చేపడుతున్నట్లు తెలిపారు. అంతకుముందు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, పాల్గొన్నారు.

ప్రతిరోజూ టీబీ మాత్రలు పంపిణీ


మాట్లాడుతున్న కళింగపట్నం పీహెచ్‌సీ వైద్యాధాకారి వెంకటరావు

గార:

కళింగపట్నం పీహెచ్‌సీలో ఇకపై ప్రతిరోజూ టీబీ రోగులకు మందులు అందజేస్తామని వైద్యాధికారి డి.వెంకటరావు తెలిపారు. శనివారం పీహెచ్‌సీలో ఏఎన్ఎంలు, ఆశ, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారానికి, మూడు రోజులకొకసారి మాత్రమే మందుల సరఫరా జరిగేదని, ఇకపై ప్రతిరోజూ రోగులకు మందులు అందిస్తామని చెప్పారు. ఎంఆర్ వ్యాక్సిన్ లక్ష్యాన్ని ఇప్పటికే చేరుకున్నామని, గ్రామాల్లో వేయనివారిని గుర్తించాలన్నారు.

ఆకట్టుకున్న మ్యాజిక్ షో

శ్రీకాకుళం సిటీ: నగరంలోని బాపూజీ కళామందిరంలో శనివారం నిర్వహించిన బాలూ మ్యాజిక్ షో ఆద్యంతం ఆకట్టుకుంది. ప్రఖ్యాత ఇంద్రజాలకుడు బి.శ్రీనివాసరాజు, డ్యాన్స్ డైరెక్టర్ రఘుపాత్రుని శ్రీకాంత్, ప్రముఖ విద్యావేత్త దుప్పల వెంకట్రావు, రోటరీ సెంట్రల్ అధ్యక్షుడు నటుకుల మోహన్, తదితరులు హాజరై బాలును ప్రత్యేకంగా అభినందించారు.


మ్యాజిక్ షోలో ఓ విన్యాసం

మట్టి గణపతి విగ్రహాలపై అవగాహన

శ్రీకాకుళం అర్బన్: మట్టి గణపతే మహాగణపతి అని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ప్రతినిధులు పేర్కొన్నారు. మట్టి గణపతి విగ్రహాలనే పూజించాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన విగ్రహాలకు దూరంగా ఉండాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా కళాజాత, వీధి నాటిక తదితర ప్రదర్శనల రూపంలో భాగంగా శనివారం శ్రీకాకుళంలోని పొట్టిశ్రీరాములు కూడలి వద్ద ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగుల వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించేందుకు ఈ నెల 30 వరకూ ప్రజలకు అవగాహన కల్పిస్తామని చెప్పారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేస్తే నీరు కలుషితమవుతుందన్నారు. కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ప్రతినిధులు రాజేశ్వరి, శాంతరాజు, సాయిరాజు తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న ఏపీ కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు

సాక్షి సినిమా

సూర్యమహల్ : లై
చంద్రమహల్ : జయజానకి నాయక
సరస్వతి : రారండోయ్ వేడుక చూద్దాం
ఎస్‌వీసీ : ఫిదా
రామకృష్ణ : ఆనందో బ్రహ్మ
మారుతి : జయజానకి నాయక
కిన్నెర : నేనే రాజు నేనే మంత్రి
కీర్తన : అన్నాబెల్
కీర్తిక : నిన్నుకోరి

సాక్షి
శ్రీకాకుళం | ఆదివారం | ఆగస్టు | 20 | 2017

Portal Updates:
www.sakshieducation.com
→ Intelligence Bureau ACIO Grade-II/Executive exam success tips
→ AP Post Circle Notification 2017: 39 Multi Tasking Staff Posts
→ Download SBI: Probationary Officers Interview Call Letter

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

లోక్‌సభకు ఎన్నికైన తొలి భారతీయ సినీ నటుడు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.





మాదిరి ప్రశ్నలు

1. రుగ్వేద కాలంలో ఆర్థిక ప్రామాణిక సంపదగా పరిగణించిన జంతువు ఏది?
1) గుర్రం 2) ఆవు
3) ఏనుగు 4) మేక

2. ఆర్య సంస్కృతిలో ఉండి, దాని నుంచి వెళ్లిపోయిన వారిని ఏమంటారు?
1) విప్రవినోదులు
2) అదండ్యులు 3) మ్లేచ్ఛులు
4) రత్నిన్‌లు

3. బుగ్గరామలింగేశ్వరాలయం ఎక్కడ ఉంది?
1) తాడిపత్రి (అనంతపురం)
2) ఒంటిమిట్ట (కడప)
3) గూడూరు (నెల్లూరు)
4) పానగల్లు (నల్లగొండ)

4. 'ఎద్దులతో భూమిని దున్నడాన్ని' దేనిలో వివరించారు?
1) శతపథ బ్రాహ్మణం
2) ఐతరేయ బ్రాహ్మణం
3) ఛాందోగ్య ఉపనిషత్తు
4) జైమినీయ ఉపనిషత్తు

5. విజయనగర సామ్రాజ్య స్థాపనకు కారకుడైన విద్యారణ్య స్వామి ముఖచిత్రం ఉన్న దేవాలయం ఏది?
1) ఛాయాసోమేశ్వరాలయం(పానగల్లు)
2) అలుమేలుమంగ ఆలయం (తిరుచానూరు)
3) విరూపాక్షాలయం (హంపి)
4) వీరభద్రాలయం (లేపాక్షి)

6. కింది వాటిలో 'వేదాంతాలు' అని వేటిని అంటారు?
1) అరణ్యకాలు 2) షట్‌దర్శనాలు
3) ఉపవేదాలు 4) ఉపనిషత్తులు

7. 'మీనాబజార్'ను ఏర్పాటు చేసిందెవరు?
1) బాబర్ 2) హుమాయూన్
3) అక్బర్ 4) జహంగీర్

8. 'హవ్యవాహనుడు' అని ఏ దేవుడిని పిలుస్తారు?
1) అగ్ని 2) ఇంద్రుడు
3) వరుణుడు 4) బ్రహ్మ

9. ఉర్దూ ఆది కవి ఎవరు?
1) ఫిరదౌసి 2) అమీర్ ఖుస్రూ
3) జియావుద్దీన్ బరౌని
4) ఖాఫీఖాన్

10. గజల్ అనే పదానికి ఆధారమైన 'గజాల్' అంటే టర్కీ భాషలో ఏమని అర్థం?
1) కోకిల 2) జింక
3) గుర్రం 4) నెమలి

11. అరబ్బుల రాక ఫలితంగా భారత్‌లోకి ప్రవేశించిన వైద్య విధానం ఏది?
1) ఆక్యుపంక్చర్
2) అల్లోపతి 3) హోమియోపతి
4) యునాని

12. కింది వాటిలో సరైన జత ఏది?
1) సంగీత రత్నాకరం – శార్ఙ్గదేవుడు
2) మాన్‌సింగ్ – మనకుతూహల
3) మానస కవి – రాగతరంగిణి
4) పైవన్నీ సరైనవే

13. కింది వారిలో సంగీతకారులైన దంపతులు ఎవరు?
1) జహంగీర్, మెహరున్నీసా
2) హుమాయూన్, హమీదాబేగం
3) ఇబ్రహీం కులీకుతుబ్‌షా, భాగీరథీదేవి
4) బాజ్ బహదూర్, రూపమతి

14. 'మాహిష్మతి' రాజధాని ఏ జనపదానిది?
1) అవంతి 2) అంగ
3) కాశీ 4) కాంభోజ

15. అమీర్ ఖుస్రూ ప్రారంభించిన నూతన సంగీత ప్రక్రియ ఏది?
1) ఠుమ్రీ 2) యక్షగానం
3) కవాలీ 4) జావళీ

16. భారతదేశ సంస్కృతికి రాజధాని ఏది?
1) మథుర 2) వారణాసి
3) తిరుపతి 4) ఉజ్జయిని

17. 'హ్యూమన్ కంప్యూటర్' అని ఎవరిని పిలుస్తారు?
1) కార్నేలియా సోరాబ్జీ
2) లీలా శాంసన్ 3) శకుంతలాదేవి
4) సుధారఘునాథన్

18. రొట్టెల పండుగను ఎక్కడ నిర్వహిస్తారు?
1) నెల్లూరు
2) అనకాపల్లి 3) తాడేపల్లిగూడెం
4) దురాజ్‌పల్లి

19. 'ఇండియన్ మాఖియవెల్లి' అని ఎవరిని పిలుస్తారు?
1) సముద్రగుప్తుడు
2) కౌటిల్యుడు 3) కాళిదాసు
4) విశాఖదత్తుడు

20. కింది వాటిలో సరైన జత ఏది?
1) మల్లిమస్తాన్ బాబు – పర్వతారోహకుడు
2) దూబగుంట రోశమ్మ – సారా వ్యతిరేక ఉద్యమం
3) కె. విశ్వనాథ్ – చలనచిత్ర రంగం
4) పైవన్నీ సరైనవే

21. 'అయోధ్య' ఏ నదీ తీరంలో ఉంది?
1) నర్మద 2) గోమతి
3) సరయు 4) తపతి

22. 'కురుక్షేత్రం' ఏ రాష్ట్రంలో ఉంది?
1) హరియాణా
2) రాజస్థాన్ 3) బిహార్
4) గుజరాత్

23. పత్తిని చూసి 'భారతదేశ చెట్లపై ఉన్ని పెరుగుతుంది' అని పేర్కొన్న గ్రీక్ వాసి ఎవరు?
1) అలెగ్జాండర్
2) నియార్కస్ 3) ఏరియన్
4) సెల్యూకస్ నికేటర్

24. పిల్లలమర్రి(మర్రిచెట్టు) పర్యాటక కేంద్రం ఎక్కడ ఉంది?
1) చౌటుప్పల్ 2) మహబూబ్‌నగర్
3) కాళేశ్వరం 4) ఆలేరు

25. జైనమత ఐదో తీర్థంకరుడు సుమతినాథ చిహ్నం ఏది?
1) బైరి పక్షి 2) క్రౌంచ పక్షి
3) కోతి 4) మేక

26. ఖురాన్‌ను తన సింహాసనంపై ఉంచి రాజ్యపాలన చేసిన వారెవరు?
1) మొదటి బుక్కరాయలు
2) శ్రీకృష్ణ దేవరాయలు
3) రెండో దేవరాయలు
4) సాళువ నరసింహరాయలు

27. భారత జాతీయ పతాకాల తయారీకి ప్రభుత్వ అనుమతి పొంది, వాటిని ఎక్కడ తయారు చేస్తున్నారు?
1) జైపూర్ (రాజస్థాన్)
2) పోచంపల్లి (తెలంగాణ)
3) పొందూరు (ఆంధ్రప్రదేశ్)
4) హుబ్లీ (కర్ణాటక)

28. శ్రీ వైష్ణవ మత స్థాపకుడు ఎవరు?
1) పుండరీకాక్షుడు
2) యమునాచార్యులు
3) రామమిశ్రుడు 4) నాదముని

29. కింది వాటిలో సరైన జత ఏది?
1) మొదటి నరసింహదేవుడు – కోణార్క్ సూర్య దేవాలయం
2) షేక్ చినమౌలానా – నాదస్వరం
3) సారంగదేవుడు – సంగీత రత్నాకరం
4) పైవన్నీ సరైనవే

30. 'హైకూ' అనే ఆధునిక తెలుగు కవిత్వ ప్రక్రియ ఏ భాష నుంచి దిగుమతి అయింది?
1) ఫ్రెంచ్ 2) రష్యన్
3) జపనీస్ 4) జర్మన్

31. 'కనకపు నగరం' అని దేన్ని పిలుస్తారు?
1) కూర్గ్ 2) ముల్తాన్
3) రామేశ్వరం 4) శ్రీనగర్

32. 'పాటలీపుత్రం' నగర నిర్మాత ఎవరు?
1) బింబిసారుడు
2) బిందుసారుడు 3) అజాత శత్రువు
4) ఉదయనుడు

33. 'మధుర భక్తి' అని ఎవరి భక్తి మార్గానికి పేరు?
1) వల్లభాచార్యుడు 2) చైతన్యుడు
3) రామానందుడు 4) నింబార్కుడు

34. 'ఒంటెల సంత' జరిగే ప్రాంతం ఏది?
1) పుష్కర్ 2) జైపూర్
3) జోధ్‌పూర్ 4) ఉదయ్‌పూర్

35. కన్నడంలో రామాయణం రాసిందెవరు?
1) చామరసు
2) శ్రీధరదేవుడు 3) భట్టలంకదేవుడు
4) కుమార వ్యాసుడు

36. గజనీ మహమ్మద్‌తో పాటు భారతదేశానికి వచ్చిన వ్యక్తి ఎవరు?
1) ఫెరిస్తా 2) ఇబన్ బతూతా
3) అల్‌బెరూనీ 4) అమీర్ ఖుస్రూ

37. కింది వాటిలో సరైన జత ఏది?
1) తిగావా – విష్ణు దేవాలయం
2) శ్రావణ బెళగొళ – బాహుబలి విగ్రహం
3) మహాబలిపురం – పంచ పాండవ రథాలు
4) పైవన్నీ సరైనవే

38. పండిట్ జస్రాజ్ ఏ రంగానికి చెందినవారు?
1) వైద్యం 2) సంగీతం
3) సాంకేతికం 4) నృత్యం

39. 'న్యూమిస్ మాటిక్స్' అంటే..?
1) సుందరంగా రాయడం
2) శాసనాల అధ్యయనం
3) ప్రాచీన లిపి అధ్యయనం
4) నాణేల అధ్యయనం

40. 'పట్టు నగరం' అని దేన్ని పిలుస్తారు?
1) సూరత్ (గుజరాత్)
2) భాగల్పూర్ (బిహార్)
3) తంజావూరు (తమిళనాడు)
4) భువనేశ్వర్ (ఒడిశా)

41. 'నలంద' అంటే..?
1) అమృతాన్నిచ్చేది
2) జ్ఞానాన్ని ఇచ్చేది 3) ఆదుకునేది
4) అజ్ఞానాన్ని అణిచివేసేది

42. కాశీని కట్నంగా పొందిన రాజెవరు?
1) బింబిసారుడు
2) మహా పద్మనందుడు
3) చంద్రగుప్త మౌర్యుడు
4) పురుషోత్తముడు

43. ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ ఏ వాయిద్యంలో నిపుణుడు?
1) సంతూర్
2) వయోలిన్ 3) షెహనాయ్
4) తబలా

44. లోక్‌సభకు ఎన్నికైన తొలి భారతీయ సినీ నటుడు?
1) కైకాల సత్యనారాయణ
2) అమితాబ్ బచ్చన్
3) రేలంగి వెంకట్రామయ్య
4) కొంగర జగ్గయ్య

45. సరైన జత ఏది?
1) బైశాఖి – పంజాబ్
2) ఓనం – కేరళ
3) దాండియారాస్ – గుజరాత్
4) పైవన్నీ సరైనవే

46. సీతాకోక చిలుకల పార్కు ఎక్కడ ఉంది?
1) శ్రీనగర్ 2) బెంగళూరు
3) కటక్ 4) లక్నో

47. 'సాంఖ్య దర్శనాన్ని' సూత్రబద్ధం చేసిందెవరు?
1) కపిలుడు 2) బాదరాయణుడు
3) జైమిని 4) గౌతముడు

48. 'ఎయిర్ ఇండియా' నినాదం ఏది?
1) సత్యం, శివం, సుందరం
2) మీ జీవితం ఆనంద భరితం
3) మీ సౌధం, ఆకాశంలో
4) మీరే మా ప్రపంచం

49. 'భారతరత్న పతకం' ఏ ఆకు రూపంతో ఉంటుంది?
1) గులాబీ ఆకు
2) వేప ఆకు 3) మామిడి ఆకు
4) రావి ఆకు

50. అశ్వమేధ యాగానికి సిద్ధం చేసిన అశ్వాన్ని ఏమంటారు?
1) గోమేట్ 2) చరమ
3) దద్రిక 4) అధివస

51. దోనా గంగూలీ ఏ నృత్యంలో ప్రసిద్ధి?
1) భరతనాట్యం
2) కూచిపూడి 3) కథక్
4) ఒడిస్సీ

52. వేదకాలంలో గోదాన వ్రతం ఏ దేవతా ప్రార్థనతో ప్రారంభమయ్యేది?
1) పూష 2) ఇంద్ర
3) వరుణ 4) సోముడు

53. జ్ఞానీ జైల్‌సింగ్ స్మారక స్థలం పేరు?
1) ఏక్తాస్థల్ 2) సమతాస్థల్
3) శక్తిస్థల్ 4) విజయ్‌ఘాట్

54. భారతదేశంలో క్రైస్తవ మత ప్రచారానికి వచ్చిన తొలి వ్యక్తి ఎవరు?
1) ఫ్రాన్సిస్ జేవియర్
2) సెయింట్ థామస్
3) ఇగ్నేషియస్ లయోలా
4) మార్టిన్ లూథర్

55. 'మానవ మాత్రులచే నిర్మించినది కాదేమో ..' అని ఫాహియాన్ దేన్ని చూసి అన్నాడు?
1) సారానాథ్ స్థూపం
2) దశావతార దేవాలయం
3) పాటలీపుత్రం
4) నలంద విశ్వవిద్యాలయం

56. పురాణాల ప్రకారం 'అనసూయ' ఎవరి భార్య?
1) వశిష్ఠుడు 2) భరద్వాజ
3) వామదేవుడు 4) అత్రి

57. ఎన్టీఈఆర్‌టీ చిహ్నంలో ఉన్న పక్షి ఏది?
1) నెమలి 2) చిలుక
3) పావురం 4) హంస

58. అంజాద్ అలీఖాన్ ఏ వాయిద్యంలో నిపుణుడు?
1) వీణ 2) సరోద్
3) నాదస్వరం 4) తబలా

59. కింది వాటిలో సరైన జత ఏది?
1) గోల్‌గుంబజ్ – బీజాపూర్
2) ఈడెన్ గార్డెన్స్ స్టేడియం – కోల్‌కతా
3) పొగాకు పరిశోధన కేంద్రం – రాజమండ్రి
4) పైవన్నీ సరైనవే

60. ఢిల్లీలో ఉన్న 'అందమైన క్రీడా మైదానం' ఏది?
1) చిదంబర స్టేడియం
2) చిన్నస్వామి స్టేడియం
3) వాంఖడే స్టేడియం
4) ఫిరోజ్‌షా కోట్ల స్టేడియం

సమాధానాలు

1) 2	2) 3	3) 1	4) 1	5) 3
6) 4	7) 2	8) 1	9) 2	10) 2
11) 4	12) 4	13) 4	14) 1	15) 3
16) 2	17) 3	18) 1	19) 2	20) 4
21) 3	22) 1	23) 4	24) 2	25) 2
26) 3	27) 4	28) 4	29) 4	30) 3
31) 2	32) 3	33) 2	34) 1	35) 4
36) 3	37) 4	38) 2	39) 4	40) 2
41) 2	42) 1	43) 3	44) 4	45) 4
46) 2	47) 1	48) 3	49) 4	50) 3
51) 4	52) 1	53) 1	54) 2	55) 3
56) 4	57) 4	58) 2	59) 4	60) 4

At what time will they meet?



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

Model Questions

Directions (Q.No. 1-5): What approximate value should come in place of question mark (?) in the following questions?

1. $(\sqrt{8} \times \sqrt{8})^{(1/2)} + (9)^{(1/2)} = (?)^3 + \sqrt{8} - 340$
a) 7 b) 19 c) 18
d) 9 e) 22

2. (19.97% of 781) + ? + (30% of 87) = 252
a) 40 b) 50 c) 25
d) 70 e) 80

3. $(17.85)^2 \times 6.05 + (43.02)^2 \times 7.49 = ?$
a) 15810 b) 18728
c) 16728 d) 14728
e) 12728

4. $(15 \times 0.40)^4 \div (1080 \div 30)^4 \times (27 \times 8)^4 = (3 \times 2)^{?+5}$
a) 8 b) 3 c) 12
d) 16 e) None of these

5. (789.689 ÷ 25)% of 2160 = ? + 180.892
a) 548 b) 505 c) 620
d) 590 e) 420

Directions (Q.No. 6 - 10): Study the following table and answer the questions given below it.

Production of kid's garments by six major Companies (in tonnes)

Month/ Companies	A	B	C	D	E	F
Jan	169	140	120	310	180	137
Feb	177	140	122	318	179	162
Mar	188	135	130	320	160	173
April	187	146	130	326	167	180
May	185	145	128	327	150	178

6. In which month the unit E has a contribution of approximately 15% in the total kid's garments production?
a) May b) March
c) April d) January
e) None of these

7. Which of the following units shows continuous increase in production of kid's garments over months?
a) A b) E c) D
d) F e) None of these

8. In the case of Unit B, in which of the following pairs of months the production of kid's garments was equal?
a) January, March
b) March, April
c) April, May
d) January, February
e) None of these






9. In the month of March, how many companies have a share of more than 25% of the total production of kid's garments?
a) One b) Three
c) Two d) Four
e) None

10. What was approximate percentage decrease in garments production of unit E in March as compared to January?
a) 8 % b) 10%
c) 15% d) 18%
e) None of these

Directions (Q.No.11-15): Study the following graph carefully to answer the questions that follow.



11. In which year was the difference between the students enrolled in B.Ed. and B. Tech. third highest?
a) 2005 b) 2006
c) 2008 d) 2009
e) 2010

12. What was the percentage increase in number of students enrolled in B. Tech. in the year 2008 as compared to previous year?
a) 150% b) 250%
c) 450% d) 350%
e) None of these

13. Number of students enrolled in B.Ed. in the years 2005 and 2009 together was approximately, what percentage of the total number of students enrolled in Medical over all the years together?
a) 32% b) 37%
c) 42% d) 46%
e) 29%

14. What was the average number of the students enrolled in B. Tech. over all the years together?
a) 400 b) 1600
c) 1800 d) 900
e) None of these

15. What was the respective ratio between the number of students enrolled in Medical in the year 2010 and the number of students enrolled in B.Ed. in the year 2007?
a) 7 : 8 b) 8 : 5
c) 5 : 8 d) 7 : 9
e) None of these

Directions (Q.No. 16-20): Study the following information carefully and answer the given questions.

There are certain number of students studying in a school. In a survey it is found that 45.6% of total number of students like tea. 12.8% of total number of students like cold drink. 84.4% of total number of students like milk. 7% of students do not like any drink. 3.6% students like tea and cold drink. 10.2% of total students like cold drink and milk. 38.6% of total students like tea and milk. 2.6% students like all three drinks. Number of students who do not like any drinks is 35.

16. What is the number of students who like only milk?
a) 204 b) 180 c) 193
d) 191 e) 229

17. What is the number of students who like both tea and cold drink but don't like milk?
a) 5 b) 8 c) 13
d) 12 e) 18

18. What is the number of students who like exactly two drinks out of the given three options?
a) 221 b) 223 c) 227
d) 229 e) 231

19. What is the number of students who like at least one drink?
a) 455 b) 465
c) 475 d) 485
e) 500

20. What is the number of students who like at least two drinks?
a) 232 b) 234
c) 236 d) 238
e) 240

21. Two stations P & Q are 110 km apart on a straight line. One train starts from P at 8 a.m. and travels towards Q at 40 kmph. Another train starts from Q at 10 a.m. and travels towards P at 50 kmph. At what time will they meet?
a) 8.30 a.m. b) 8.30 p.m.
c) 10.20 a.m. d) 10.20 p.m.
e) None of these

Key & Solutions

1. $8^{1/2} + 9^{1/2} = ?^3 + \sqrt{8} - 340$
$3 + 340 = ?^3$
$343 = ?^3$
$? = 7$ ***Ans: a***

2. $\frac{20}{100} \times 781 + ? + \frac{30}{100} \times 87 = 252$
$156 + ? + 26 = 252$
$? = 70$ ***Ans: d***

3. $18^2 \times 6 + 43^2 \times 7.5 = ?$
$324 \times 6 + 1849 \times 7.5 = ?$
$? = 15811 \cong 15810$
Ans: a

4. $\frac{6^4}{36^4} \times (3^3 \times 2^3)^4 = 6^{?+5}$
$\frac{6^4}{6^8} \times 6^{12} = 6^{?+5} \Rightarrow 6^8 = 6^{?+5}$
$\therefore ? = 8 - 5 \Rightarrow 3$ ***Ans: b***

5. $\frac{800}{25} \times \frac{1}{100} \times 2160 = ? + 181$
$8 \times 86 = ? + 181$
$688 = 181 + ?$
$? = 507 \cong 505$ ***Ans: b***

6. In April:
$= \frac{167}{187 + 146 + 130 + 326 + 167 + 180} \times 100$
$= \frac{167}{1136} \times 100 \cong 15\%$
Ans: c

7. For Only 'D' continuous increment available. ***Ans: c***

8. In January & February, kid's garments production is equal.
Ans: d

9. Total production in March = 188 + 135 + 130 + 320 + 160 + 173 = 1106
25% ⇒ ¼ × 1106 = 277
Only company 'D' has more than 277 ***Ans: a***

10. Required % $= \frac{180 - 160}{180} \times 100\%$
= 11.11% ***Ans: e***

11. In 2005,
Difference = 250 – 200 = 50
In 2006,
Difference = 250 – 150 = 100
In 2007,
Difference = 400 – 100 = 300
In 2008,
Difference = 350 – 200 = 150
In 2009,
Difference = 400 – 300 = 100
In 2010,
Difference = 500 – 250 = 250
Ans: c


12. Req.% $= \frac{350 - 100}{100} \times 100 = 250\%$
Ans: b

13. Req.% $= \frac{250 + 300}{150 + 300 + 250 + 200 + 450 + 350} \times 100$
$\cong 32\%$ ***Ans: a***

14. Required average
$= \frac{200 + 250 + 100 + 350 + 400 + 500}{6}$
$= \frac{1800}{6} = 300$
Ans: e

15. Medical (2010) : B. Ed (2007) = 350 : 400
7 : 8 ***Ans: a***

16. Number of students who do not like any drink = 7% ⇒ 35
Total students ⇒ 100%
$\Rightarrow 35 \times \frac{100}{7} = 500$




No. of students who only like milk = 191 ***Ans: d***

17. Students who only like tea and cold drink = 5 ***Ans: a***

18. Students, exactly like two drinks = 180 + 38 + 5 = 223 ***Ans: b***

19. Students, who like at least one drink = 30 + 5 + 13 + 8 + 38 + 180 + 191 = 465 ***Ans: b***

20. Students who like at least two drink = 5 + 38 + 13 + 180 = 236
Ans: c

21.


Up to 10 a.m. train from Q did not start, train from 'P' already travels $2 \times 40 = 80$ km
∴ Remaining distance = 30 km
time $= \frac{30}{40 + 50} = \frac{30}{90} = \frac{1}{3}$ hours
= 20 min
∴ They meet at 10:20 a.m.
Ans: c

దారి చూపండి



ఇక్కడ వస్తున్న వ్యక్తి జపనీస్ కరెన్సీ సింబల్ 'యెన్' నుండి బయటికి రావాలి. దారి చూపండి.


నాన్నా చెప్పవా?

సముద్ర జలాల్లో లవణాలు ఎంతమొత్తంలో ఉంటాయి?



భూగోళం మీది సముద్ర జలాల్లో సోడియంక్లోరైడ్‌తో సహా వివిధ లవణాలు రమారమి 50 క్వాడ్రిలియన్ టన్నులు (50 మిలియన్ బిలియన్ టన్నులు) ఉన్నట్లుగా అంచనావేశారు. సముద్ర జలాల్లోని ఉప్పునంతటినీ తీసి నేల మీద పరిచినట్లయితే అది 500 అడుగుల ఎత్తు మందం పొరగా పొందుతుంది. దీనిని బట్టి సముద్ర జలాల్లో లవణాలు ఎంతమొత్తంలో ఉన్నాయో ఊహించుకోవచ్చు. సముద్ర జలాల్లోనే గాక మంచి నీటి వనరుల్లో కూడా లవణాలు ఎంతో కొంత మొత్తంలో ఉంటాయి. ఉదాహరణకు ఒకఘనపు అడుగు సముద్ర జలంలో సుమారు ఒక కిలో ఉప్పు ఉంటే, అంతే పరిమాణంలో తీసుకునే ఒక మంచినీటి సరస్సు తాలూకూ నీటిలో కేవలం 5 గ్రాముల ఉప్పు మాత్రమే ఉంటుంది. ఆ విధంగా ఒక మంచినీటి సరస్సులోని నీటికన్నా సముద్ర జలంలో లవణాలు 220 రెట్లకన్నా ఎక్కువగా ఉంటాయి. అన్నట్లు భూమి ఉపరితలంలో 70 శాతం భాగాన్ని సముద్ర జలాలు ఆక్రమిస్తున్నాయి. భూగోళం మీద ఉన్న మొత్తం నీటిలో 98 శాతం దాకా నీరు సముద్రాలలోనే ఉంది. సౌర మండలంలో ఇంకే ఇతర గ్రహం మీద సముద్రాల వంటి జలరాశులు' లేవని శాస్త్రజ్ఞులు అంటున్నారు. భూమిపై తొలిసారిగా ప్రాణులు ఆవిర్భవించినది కూడా సముద్రాలలోనే కావడం విశేషం.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



కనుక్కోండి

పక్కన పజిల్‌లో కింద ఉన్న బొమ్మల పేర్లు ఇంగ్లీషులో ఎక్కడ ఉన్నాయో కనుక్కోండి.

E	T	I	C	H	D	A	B
A	L	S	A	T	O	R	I
B	E	E	T	I	G	E	R
H	S	A	P	T	L	M	A
D	O	L	I	H	O	C	B
U	F	R	G	U	A	R	B
C	L	O	S	M	S	N	I
K	U	E	N	E	P	I	T



జూ



పెంగ్విన్లు నీటిలో ఉన్న ఉప్పును వేరుచేసి తాగుతాయి

రొయ్యలు వెనక్కి ఈదుతాయి




మీకు తెలుసా?


ప్రపంచంలో ఎక్కువ తీరప్రాంతం ఉన్నదేశం కెనడా



అట్లాంటిక్ సముద్రం పసిఫిక్ సముద్రంకన్నా ఉప్పగా ఉంటుంది



అంకెలు కలపండి.. రంగులు వేయండి





గుర్తించండి

పజిల్‌లో నాలుగు భాగాలు మిస్ అయ్యాయి. పక్కన ఇచ్చిన ఆ నాలుగు భాగాలు పజిల్‌లో ఎక్కడెక్కడ ఉండాలో గుర్తించండి

రిమ్స్‌లో ర్యాగింగ్ భూతం



శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లా కేంద్రంలోని రిమ్స్‌లో ర్యాగింగ్ భూతం వికృత రూపం దాల్చుతోంది. వారం రోజులుగా కొందరు సీనియర్ల వికృత చేష్టలు తారస్థాయికి చేరుకున్నట్లు తెలుస్తోంది. ఏకంగా జూనియర్లను నగ్నంగా నిలబెడుతున్నారని సమాచారం. దీనిపై కొందరు జూనియర్లు తమ తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వగా వారు శనివారం కళాశాలకు వచ్చారు. పురుష, మహిళ వసతి గృహాలు రెండింటిలోనూ ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నట్లు తెలిసింది. ఈ వికృత చేష్టలు భరించలేక కొందరు బంధువుల ఇళ్లకు వెళ్లిపోగా ఇంకొందరు ప్రైవేట్ అతిథి గృహాలకు వెళ్లడానికి సిద్ధ పడుతున్నారు. దీనిపై జూనియర్ విద్యార్థుల తల్లిదండ్రులు పోలీసు కంప్లైంట్ ఇవ్వడానికి సిద్ధ పడినా.. విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా ఆ ఆలోచన విరమించుకున్నారు. అయితే కళాశాల యాజమాన్యంతో మాత్రం దీనిపై గట్టిగా మాట్లాడాలని నిర్ణయించుకున్నారు. ఆది లేక సోమవారాల్లో ఈ ఫిర్యాదులు రిమ్స్ అధికారులకు అందే అవకాశాలు ఉన్నాయి. కొందరు సీనియర్లు పాల్పడుతున్న వికృతచేష్టలకు సంబంధించిన వీడియో క్లిప్పింగ్‌లు మరికొందరి విద్యార్థుల వద్ద ఉన్నట్లు సమాచారం. ఈ విషయం తన వద్దకు రాలేదని ఎస్పీ త్రివిక్రమ వర్మ తెలిపారు. ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడినట్లు తెలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే హాస్టళ్లలో వార్డెన్లు ఉన్నారని, యాంటీ ర్యాగింగ్ కమిటీలు కూడా వేశామని ఆస్పత్రి సూపరింటెండెంట్ సునీల్ నాయక్ తెలిపారు.

అదో ప్రహసనం..!

<u>అరసవల్లి:</u>

జిల్లాలోని ఇళ్లు, నిర్మాణాలు జియో ట్యాగింగ్‌కు నోచుకోవడం లేదు. ఈ ఏడాది ఆగస్టు 15 నాటికి ట్యాగింగ్ పూర్తి చేయాలని ఇంతకు ముందు గడువు నిర్దేశించినా ఆ మేరకు పనులు జరగలేదు. కనీసం సగం ఇళ్లను కూడా ట్యాగ్ చేయలేదు. జిల్లాలోని పంచాయతీల్లో ఉన్న అన్ని రకాల ఇళ్లు, ఇతర నిర్మాణాలకు ప్రిస్ యాప్ (పంచాయతీ రాజ్ ఇన్ఫర్మేటిక్ సిస్టమ్) ద్వారా అనుసంధానం చేసి జియోట్యాగింగ్ చేసేందుకు నిర్ణయించారు. అయితే ఈ ప్రిస్ యాప్‌లో కూడా లాగిన్ అవ్వకుండా సుమారు 66 పంచాయతీలు ఉండడంతో పాటు సుమారుగా ఇంకా 3 లక్షల ఇళ్లు, ఇతర నిర్మాణాలకు ట్యాగింగ్‌కు దూరంగా ఉన్నాయి. ఇంత జాప్యం జరుగుతున్నా ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొన్నేళ్లుగా పంచాయతీలకే నేరుగా అన్ని ఆర్థిక సంఘాల నిధులు మంజూరవుతున్న క్రమంలో పంచాయతీ నిధుల నుంచి ఈ మేరకు జియో ట్యాగింగ్ ప్రక్రియకు కూడా ప్రత్యేక కేటాయింపులు జరిగాయి. అయినప్పటికీ క్షేత్ర స్థాయిలో కార్యదర్శులు, పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా పనిచేయడంతోనే జియో ట్యాగింగ్‌లో జాప్యం జరిగినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.

- జియో ట్యాగింగ్‌లో జాప్యం
- ఇంకా ట్యాగింగ్ కాని 3 లక్షల ఇళ్లు, నిర్మాణాలు
- ప్రిస్ యాప్‌లో లాగిన్ అవ్వని 66 పంచాయతీలు
- ఆగస్టు 15 గడువు ముగిసినా పూర్తి కాని వైనం

పని భారం..

ట్యాగింగ్ పరిస్థితి ఇలా ఉంటే తమకు పని భారం పెరిగిపోతోందంటూ కొందరు కార్యదర్శులు జిల్లా ఉన్నతాధికారుల వద్ద గోడు వెళ్లబోసుకుంటున్నారు. అయినా ఫలితం లేకపోవడంతో ట్యాగింగ్‌ను లైట్ తీసుకుంటున్నట్లు సమాచారం.

జిల్లాలో ఇదీ పరిస్థితి

జిల్లాలో గ్రామాల్లో పంచాయతీ రాజ్ ఇన్ఫర్మేటిక్ సిస్టమ్ యాప్ ద్వారా గ్రామాల్లో ప్రతి నిర్మాణానికి ఫొటో తీసి జియో ట్యాగింగ్‌కు అనుసంధానిస్తారు. జిల్లాలోని మొత్తం 1100 పంచాయతీల్లో మొత్తం 5,45,163 నివాస గృహాలు, ఇతర నిర్మాణాలుండగా, వీటినన్నింటినీ జియో ట్యాగింగ్ పరిధిలోకి తీసుకురానున్నట్లు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు యుద్ధ ప్రాతిపదికన ప్రక్రియ పూర్తి చేయాలని సంకల్పించింది. అయితే స్థానిక జిల్లాలో అధికారుల వైఖరి కారణంగా ఇంకా మూడు లక్షలకు పైగా నిర్మాణాలకు ట్యాగింగ్ ప్రక్రియ పూర్తి కాలేదు. వాస్తవానికి ఈ నెల 15 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ధనుంజయరెడ్డి, డీపీఓ కోటేశ్వరరావులు ఆదేశించినప్పటికీ లక్ష్య సాధన మాత్రం దూరంగానే ఉంది. ఇప్పటికి అధికారిక లెక్కల ప్రకారం 2,02,866 ఇళ్లు, నిర్మాణాలకు మాత్రమే ట్యాగింగ్ చేశారు. అలాగే అసలు ఈ ప్రక్రియకు మూలమైన ప్రిస్ యాప్‌లో ఇంకా కీలకమైన 66 పంచాయతీలు లాగిన్ అవ్వలేదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. పంచాయతీల్లో ఇళ్లతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, బడి, గుడి, పార్కులు, మిల్లులు, కుటీర పరిశ్రమలు వంటి ఇతర నిర్మాణాలను సైతం ఆన్‌లైన్లో నిక్షిప్తం చేయాల్సి ఉండగా, ఇంకా ఈ యాప్‌లోలో లాగిన్ అవ్వకపోవడంతో ఈ ప్రక్రియ ఇంకా ఆలస్యమవుతోంది. పశ్చిమ, తూర్పుగోదావరి జిల్లాల్లో ఈ విధానం పూర్తి స్థాయిలో సక్సెస్ కాగా ఇంకా మన జిల్లా వెనుకంజలోనే ఉంది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కె.ధనుంజయరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి బి.కోటేశ్వరరావుల ఆధ్వర్యంలో అధికార బృందాలు తగు చర్యలు చేపడుతున్నప్పటికీ క్షేత్ర స్థాయిలో అధికారులు పెద్దగా స్పందించడం లేదన్నది తేటతెల్లమవుతోంది.

ఈ నెలాఖరుకు పూర్తి చేసేలా చర్యలు

జియో ట్యాగింగ్ సర్వే జిల్లాలో ఇంకా పూర్తి స్థాయిలో జరగలేదు. ముందుగా ఆగస్టు 15 గడువుగా పెట్టాం. అయితే ప్రస్తుతం క్షేత్ర స్థాయిలో కొన్ని ఇబ్బందుల కారణంగా ఈ నెలాఖరు లోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటాం. ఇందుకోసం ఒక్కో ఇంటి ఫొటోకు రూ.8 మాత్రమే పంచాయతీల నిధుల నుంచి చెల్లించేందుకు ఆదేశాలు ఇచ్చాం.

-బి.కోటేశ్వరరావు, డీపీఓ

'ముందస్తు ప్రణాళికతో రోడ్డు ప్రమాదాల నివారణ'

శ్రీకాకుళం పాత బస్టాండ్: జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు ప్రణాళికలు వేసుకోవాలని కలెక్టర్ కె.ధనుంజయరెడ్డి సూచించారు. ఆయన శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రోడ్డు భద్రతపై సమావేశం నిర్వహించారు. జనవరి ఒకటి నుంచి ఇప్పటి వరకు జరిగిన ప్రమాదాలపై డివిజన్లవారీగా అధికారులతో సమీక్షించారు. ప్రధాన కూడళ్ల వద్ద బ్లింకర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అవసరమైన చోట మరమ్మతులు నిర్వహించాలన్నారు. కల్వర్టులు, ఇరుగ్గా ఉన్న రోడ్లు వెడల్పు చేయాలని తెలిపారు.

ఆయా శాఖల వద్ద అవసరమైన నిధులు లేకపోతే రీయింబర్స్‌మెంట్ పద్ధతిలో నిధులు సమకూరుస్తామని తెలిపారు. జాతీయ రహదారిపై మడపాం టోల్ గేట్ వద్ద లైట్లు ఏర్పాటు చేయాలని టోల్ గేటు యాజమాన్యానికి ఆదేశించారు. శ్రీకాకుళం పట్టణంలో సూర్యమహల్ జంక్షన్ నుంచి అరసవల్లి జంక్షన్ వరకు చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులు త్వరిత గతిన చేయాలని నగర పాలక సంస్థ అధికారులను ఆదేశించారు. పాలకొండ నుంచి పార్వతీపురం వెళ్లే రోడ్డు తూడి జంక్షన్ వద్ద, నరసన్నపేట నుంచి సారవకోట వెళ్లే రోడ్డులో జమ్ము గ్రామం వద్ద, సింగుపురం నుంచి నరసన్నపేటకు వెళ్లే రోడ్డు జాతీయ రహదారి వద్ద, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఒక గ్రామానికి మధ్యగుండా జాతీయ రహదారి ఉంటే ఆ గ్రామం పొడుగునా రోడ్డు మధ్య భాగంలో బారికేడ్లు ఏర్పాటు చేయాలని, గ్రామానికి ఇరువైపులా జీబ్రాక్రాసింగ్ ఏర్పాటు చేసి, అక్కడ హెచ్చరిక బోర్డులు ఉంచాలని అన్నారు.

ఎస్పీ డాక్టర్ సీవీ త్రివిక్రమ వర్మ మాట్లాడుతూ గతంతో పోల్చితే ఈ ఏడాది జిల్లాలో రోడ్డు ప్రమాదాలు తగ్గాయని తెలిపారు. జాతీయ రహదారిపై రాంగ్ రూట్‌లో వాహనాలు నడపడం నిరోధించాలని అన్నారు. 'కాల్ అంబులెన్సు యాప్'ను అందరూ డౌన్‌లోడ్ చేసుకోవాలని, ఈ యాప్ వల్ల ప్రమాదం జరిగిన చోట నుంచి దగ్గరలో ఉన్న ఆస్పత్రి, ఇతర సదుపాయాలు వంటివి తెలుసుకోవచ్చని చెప్పారు. జిల్లా ట్రాన్సుపోర్టు కమిషనర్ శ్రీదేవి మాట్లాడుతూ కొత్తగా రూపొందించిన కాల్ అంబులెన్సు యాప్‌లో అంబులెన్సు వివరాలు, ఆస్పత్రి, బ్లడ్ బ్యాంకు తదితర సమాచారం అందుబాటులో ఉంటుందని, వాహనాల డ్రైవర్లు, ప్రజలు ఈ యాప్‌ను వినియోగించుకోవాలని సూచించారు. ప్రమాదం జరిగినప్పుడు తక్షణం తగు చర్యలు తీసుకొనేందుకు గాను ముందుకు వచ్చిన వారికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని అన్నారు. ఇప్పటికి 575 మందికి ఈ శిక్షణ అందించామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు పోలీస్ సూపరింటెండెంట్ ఎస్‌కె సెరీనాబేగం, ఆర్ అండ్ బి సూపరింటెండెంట్ ఇంజినీరు వి.రామచంద్ర, పంచాయతీ రాజ్ ఎస్ఈ, శ్రీకాకుళం డీఎస్పీ కె.భార్గవనాయుడు, పోలీసులు, తదితరులు ఉన్నారు.

31లోగా ఓపెన్ స్కూల్ పరీక్ష ఫీజు చెల్లించాలి

<u>వజ్రపుకొత్తూరు:</u>

ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ ద్వారా, పదో తరగతి, ఇంటర్మీడియెట్ చదవాలనుకునే విద్యార్థులు ఈ నెల 31లోగా పరీక్ష ఫీజు చెల్లించాలని పాతటెక్కలి ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ ఎస్. ఎర్రన్నాయుడు చెప్పారు. టెక్కలి కేంద్రంగా నిర్వహించే పరీక్షలకు పరీక్ష ఫీజు తప్పకుండా చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తమ పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రంతో పాటు ఆధార్ కార్డు, ఫొటోలతో పాటు పరీక్ష ఫీజుల వివరాల కోసం పాతటెక్కలి ఉన్నత పాఠశాలను సంప్రదించాలని ఆయన సూచించారు.

సురభి 'సెల్'చల్

- సీతమ్మధారలో సెల్‌పాయింట్ షోరూం ప్రారంభం



జ్యోతిప్రజ్వలన చేస్తున్న సినీనటి సురభి, ఎండీ మోహన్ పాండే, బాలాజీ పాండే

సీతమ్మధార (విశాఖఉత్తర) : జెంటిల్‌మన్ ఫేమ్ సురభి నగరంలో హల్‌చల్ చేసింది. సీతమ్మధార అల్లూరి సీతారామరాజు జంక్షన్ సమీపంలో ఏర్పాటు చేసిన సెల్‌పాయింట్ షోరూం ప్రారంభం కార్యక్రమంలో సందడి చేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెల్‌పాయింట్‌లో అన్ని మోడళ్ల మొబైల్స్ ఉన్నాయన్నారు. షోరూం ఎం.డి. మోహన్ పాండే మాట్లాడుతూ 2001లో నగరంలో డైమండ్ పార్కు వద్ద తమ మొట్ట మొదటి షోరూంను ప్రారంభించామన్నారు. నాటి నుంచి నేటి వరకు అంచెలంచెలుగా ఎదుగుతూ ఇప్పుడు 69వ షోరూం ప్రారంభించే స్థాయికి చేరుకున్నామన్నారు. నాణ్యత కలిగిన ఫోన్లు అమ్మకాలు చేస్తూ ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నామన్నారు. 2018లో 100వ షోరూం ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు కృష్ణా, గుంటూరు తమ షోరూంలు ఉన్నాయని తెలిపారు. షోరూంలో మొదటి మొబైల్ కొనుగోలు చేసిన వినియోగదారునికి నటి సురభి చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బాలాజీ పాండే, పాడేరు డీఎఫ్‌వో రాజు తదితరులు పాల్గొన్నారు.

వంట గ్యాస్‌కూ ఉంది బీమా



వజ్రపుకొత్తూరు:

వంట గ్యాస్ మన దైనందిన జీవితంలో భాగమైపోయింది. ప్రభుత్వాలు చౌకగా సబ్సిడీపై అందిస్తుండడంతో నిరు పేదల ఇళ్ల లోనూ బండ కనిపిస్తోంది. అయితే ఒక్కోసారి జరిగే గ్యాస్ లీకేజీ, విద్యుత్ షార్ట్ సర్క్యూట్, అజాగ్రత్త వల్ల పేలుడులు సంభవిస్తుంటాయి. సిలిండర్ పేలిన తక్షణమే అగ్నిమాపక శాఖ సిబ్బంది చేరుకుని ప్రమాదాన్ని నివారించడం, వివరాలు సేకరించడం చేస్తుంటారు. వంట గ్యాస్ లీకై ప్రమాదం సంభవిస్తే ఆ సిలిండర్ ఇండేన్, హెచ్‌పీ, భారత్ ఇలా సంస్థ ఏదైనా ఆ సంస్థ బాధ్యత వహించి ప్రమాదానికి సంబంధించిన నష్ట పరిహారాన్ని బీమా రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. ఈ విషయం వినియోగదారుల్లో చాలా మందికి తెలీదు. వంట గ్యాస్ లీకేజీ వల్ల ప్రమాదం సంభవిస్తే దానికి సంబంధించిన బీమా క్లెయిమ్ ఎలా చేసుకోవాలి, నిబంధనలు ఏమిటి, పరిహారం పొందేందుకు ఏయే ధ్రువీకరణ పత్రాలు కావాలో చూద్దాం.

పబ్లిక్ లయబిలిటీ హామీ ఇలా..

వంటగ్యాస్ (ఎల్‌పీజీ) వినియోగదారులకు ఆయా ఆయిల్ కంపెనీలు పబ్లిక్ లయబిలిటీ ఇన్సూరెన్స్ కింద బీమా కల్పిస్తున్నాయి. ఈ విషయం ఆ కంపెనీలకు సంబంధించిన సిటిజన్ చార్టుల్లో పేర్కొంటాయి. ఆయా కంపెనీల్లో రిజిస్టరైన ఖాతాదారులందరికీ వర్తిస్తుంది. ఈ పాలసీలో థర్డ్ పార్టీ బీమా సౌకర్యం కూడా మిళితమై ఉంటుంది.

బీమా పరిహారం కావాలంటే..

ఇంటిలో వంట గ్యాస్ సిలిండర్ పేలితే తక్షణం ఆ సిలిండర్‌కు సంబంధించిన కంపెనీ డీలర్‌కు/ డిస్ట్రిబ్యూటర్‌కు తెలియజేయాలి. అతను ఆ కంపెనీ సేల్స్ అధికారికి సమాచారం ఇస్తారు. సేల్స్ అధికారి, స్థానిక తహసీల్దార్, ఇన్సూరెన్స్ సర్వేయర్, అగ్నిమాపక శాఖ అధికారి వచ్చి ఘటన చోటు చేసుకున్న ఇంటిని, చుట్టుపక్కల వారిని విచారిస్తారు. అనంతరం బీమా క్లెయిమ్ చేసేందుకు చర్యలు తీసుకుంటారు. ప్రమాదం జరిగిన ఇంటికి సంబంధించిన గ్యాస్ సిలిండర్ ఎక్కడ బుక్ చేసుకుంటారో ఆ డీలర్ నుంచే ఇన్సూరెన్స్ క్లెయిమ్ అవుతుంది.

ఇలా అయితే వర్తించదు

- సిలిండర్ బుక్ చేసుకున్న డోర్ నంబర్ కాకుండా మరో డోర్ నంబర్‌లో ప్రమాదం జరిగినపుడు.
- సిలిండర్ లీకేజీ అయినపుడు మాత్రమే బీమా క్లెయిమ్ చేస్తారు. ప్రమాదానికి సంబంధించిన ప్రాంతం, వివరాలను ఏడు రోజుల్లోపు బీమా కంపెనీకి అందినపుడే క్లెయిమ్ అవుతుంది.
- ఉద్దేశపూర్వకంగా ప్రమాదం సంభవించిందని వినియోగదారుడిపై అనుమానం వచ్చి పోలీస్ విచారణ జరుగుతున్నట్లయితే బీమా వర్తించదు.

పరిహారం ఇలా..

గ్యాస్ లీకేజీ వల్ల ప్రమాదం జరిగిన సంఘటనలో వ్యక్తి మృతి చెందితే సుమారు రూ.6లక్షలు, గాయాలైతే రూ.25వేలు నుంచి రూ.2లక్షలు, ప్రమాదంలో గృహోపకరణాలు, ప్రమాదం చోటు చేసుకున్న ఇల్లు డ్యామేజీకి గురై బీమా కంపెనీ సర్వేయర్ సర్వే రిపోర్టు సక్రమంగా ఉంటే రూ.2లక్షలు వరకు పరిహారం చెల్లిస్తారు. అలాగే వినియోగదారుడి ఇంట్లో గ్యాస్ లీకేజీ వల్ల చుట్టుపక్కల ఉండే నివాసాల్లోకి ఆ ప్రమాదం పాకితే ఆ ప్రమాదానికి జరిగిన నష్టానికి సంబంధించి మొత్తం కలిపి రూ. 40లక్షలు వరకు బీమా వర్తిస్తుంది.

డిస్ట్రిబ్యూటర్‌కు సమాచారం

సిలిండర్ పేలితే డిస్ట్రిబ్యూటర్‌కు తక్షణం సమాచారం అందించి కంపెనీ పుస్తకం, బుకింగ్ చేసుకున్న రసీదు, ప్రమాదం జరిగిన ఇంటి డోర్ నంబరు, పరిహారం కోరుతూ అర్జీతోపాటు డిస్ట్రిబ్యూటర్ వద్ద ఉండే బీమా క్లెయిమ్ దరఖాస్తు పూరించి అందించాలి. ఈ విషయంలో పౌరసరఫరాల శాఖకు ఏ మాత్రం సంబంధం ఉండదు. ఇదంతా వినియోగదారుడు, డిస్ట్రిబ్యూటర్, కంపెనీ సేల్స్ అధికారి, బీమా కంపెనీ మధ్య జరిగే వ్యవహారం మాత్రమే.

పరిహారానికి కావాల్సిన ధ్రువీకరణ పత్రాలు

మరణించిన సందర్భంలో: సంబంధిత అధికారి జారీ చేసిన మరణ ధ్రువీకరణ పత్రం, పోస్టుమార్టం రిపోర్టు, అగ్నిమాపక అధికారి నివేదిక, ప్రమాదం జరిగినట్లు రిపోర్టు పత్రాలు ఒరిజినల్స్ జతపరచాలి.

గాయపడిన సందర్భంలో: వైద్యుని ప్రిస్క్రిప్షన్, మందులు కొనుగోలు చేసిన రశీదు, చికిత్స చేసుకున్న వైద్యుని నుంచి ధ్రువీకరణ పత్రం, డిశ్చార్జి కార్డు జతపరచాలి.

ఆస్తి నష్టం: బీమా కంపెనీ సర్వేయర్ ఇచ్చిన ధ్రువీకరణ పత్రం జత చేస్తే సరిపోతుంది.



SUNDAY SPECIAL

వంగర విజయ గీతిక

బలరాముడు ప్రతిష్టించిన శివలింగం



ప్రఖ్యాతి గాంచిన త్రివేణి సంగమం



అన్నదాత ఆశాజ్యోతి.. మద్దువలస ప్రాజెక్టు





వంగర.. ఇప్పటివరకు లక్ష్మీపేట ఘటనలో మినహాయిస్తే చాలా తక్కువగా ఈ పేరు వినిపించింది. కానీ ఈ పేరు ఇప్పుడు పదే పదే వినిపిస్తోంది. మద్దువలస ప్రాజెక్టు, సంగాం ఆలయాలు వంటి ప్రదేశాలు ఉన్నా... అత్యున్నత ప్రతిభా పాటవాలతో పలువురు వంగర వాసులు ఆ ఊరి పేరును శిఖర స్థాయిలో నిలబెడుతున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు రంగాల్లో విశేషంగా రాణిస్తూ అదుర్స్ అనిపిస్తున్నారు. అపూర్వ విజయాలతో వంగర విజయ గీతిక అందరి నోటా పలికేలా చేస్తున్నారు. వారి గురించి..

- వంగర

కిలీమంజారోపై వంగర యువతి



కిలిమంజారో పర్వతంపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తున్న చిన్నమ్మలు

వంగర మండలం కొత్తమరువాడకు చెందిన గేదెల చిన్నమ్మలు ఖండాంతర ఖ్యాతి సంపాదించింది. ఈ నెల 15వ తేదీన ఆఫ్రికా ఖండంలోని టాంజానియా దేశంలో 19వేల అడుగుల ఎత్తైన కిలీమంజారో పర్వతాన్ని అధిరోహించి మువ్వన్నెల జెండాను ఆవిష్కరించిన ఘనత దక్కించుకుంది. 2016లో డార్జిలింగ్ ప్రాంతం చైనా సరిహద్దు సమీపంలో బీసీరాయ్ పర్వతాన్ని అధిరోహించింది. చిన్నప్పటి నుంచి అనాథగా పెరిగినా ఆకాశమంత ఆత్మ విశ్వాసంతో ఎంతో ఎత్తుకు ఎదిగి వంగరకు కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టింది చిన్నమ్మలు.

పరుగుల గోవర్ధనుడు



2016 ఆగస్టు 21న ముంబైలో పరుగులో పోటీపడుతున్న గోవర్ధన్

మద్దువలస పంచాయతీ జగన్నాథవలస గ్రామానికి చెందిన నాచు గోవర్ధన్ అథ్లెటిక్స్‌లో సత్తాచాటుతున్నాడు. దేశ, విదేశీ అథ్లెట్‌లతో పోటీపడుతూ గడిచిన ఐదేళ్లలో వందకు వంద శాతం విజయాలు సాధించాడు. ఈ యువకుడి పేరును టైమింగ్ ఇండి యా డాట్ కామ్ వారు కూడా నమోదు చేసుకున్నారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన వంగర బిడ్డ గోవర్ధన్ విజయాల పరంపరను సొంతం చేసుకుంటూ ముందుకు దూసుకెళ్తున్నాడు.

వైకల్యం శాపం కాదు...



ప్రధాని నరేంద్ర మోదీ నుంచి ప్రశంసలు అందుకుంటున్న టొంపాకి దుర్గారావు(ఫైల్)

కొప్పరవలస గ్రామానికి చెందిన టొంపాకి దుర్గారావు అంగవైకల్యం ఎవరికీ శాపం కాకూడదని నిరూపించాడు. 20 ఏళ్ల దుర్గారావుకు రెండు కళ్లు కనిపించవు. నిరుపేద కుటుంబానికి చెందిన ఈ యువకుడు చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయాడు. అంధుడిగా ఉన్న దుర్గారావును చదివించేందుకు తల్లి సుందరమ్మ కష్టపడ్డారు. దీంతో విజయనగరం జిల్లా బొబ్బిలి అంధుల పాఠశాల, హైదరాబాద్‌లోని బైబిల్‌హోమ్ పరిధి దేవనర్ ఫౌండేషన్ ఫర్ ది బ్లైండ్ సంస్థ ఆయన చదువుకు సహాయం అందించింది. 2014 నవంబర్7 నుంచి డిసెంబర్ 25వరకు దక్షిణాఫ్రికాలో జరిగిన అంధుల ప్రపంచకప్ క్రికెట్‌లో భారతదేశం తరపున జట్టులో బ్యాట్స్‌మన్‌గా దుర్గారావు మంచి ప్రదర్శన కనబరిచాడు. ఇటీవల స్వదేశంలో నిర్వహించిన అంధుల ప్రపంచకప్‌లో భారత జట్టు ఫైనల్ చేరడంలో కీలక పాత్ర పోషించాడు. ఆయనకు భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ రెండుసార్లు ఘన సత్కారం చేశారు.

సరస్వతీ పుత్రుడు

గీతనాపల్లి గ్రామానికి చెందిన పనస విశ్వేశ్వరరావు 2015లో జరిగిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా(ఐసీఐఏ) నిర్వహించిన సీఏ-కామన్ ప్రొఫిషియన్సీ టెస్టు(సీపీటీ) ఫలితాల్లో జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు సాధించాడు. పేదరికంతో తల్లిదండ్రులు పనస అప్పలనాయుడు, గౌరీశ్వరిలు వ్యవసాయ పనులు దొరకక విశ్వేశ్వరరావును చదివించుకోవడానికి ఒంగోలు జిల్లాకు వలస వెళ్లారు. కూలి పనులు చేసుకొని కొడుకును చదివించుకున్నారు.

తల్లిదండ్రులు కష్టాన్ని తెలుసుకున్న విశ్వేశ్వరరావు విజయవాడలో ఉంటూ అహర్నిశలు పోటీ పరీక్షలకు చదువును సాగించి సీఏ-సీపీటీ ఫలితాల్లో జాతీయ మొదటి ర్యాంకర్‌గా నిలిచాడు.



పనస విశ్వేశ్వరరావు

సాయమే మా పథం..

కె.కొత్తవలస గ్రామానికి చెందిన పెంకి చైతన్యకుమార్ నిత్యం సేవే శ్వాసగా ముందుకెళ్తూ అరుదైన గుర్తింపుపొందాడు. రెడ్‌క్రాస్ సంస్థ ద్వారా రక్తదాన శిబిరాలు, విద్య, ఆరోగ్య రంగాల్లో ఎనలేని సేవలందించారు. యువకుడిగా మంచి సేవలందించి ప్రజల్లో చైతన్యం నింపారు. దీంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కేంద్రం ప్రభుత్వం సంయుక్తంగా ఆయన సేవలను గుర్తించి మూడుసార్లు జాతీయ యువజన అవార్డులకు, ఒకసారి అంతర్జాతీయ యువజన అవార్డులకు ఎంపిక చేశాయి. అప్పటి ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారీ నుంచి జాతీయ యువజన అవార్డును అందుకున్నారు. రక్తదానం, అవయవదానం వంటి సేవా కార్యక్రమాలు చేసినందుకు ఈ యువకుడికి అపూర్వ గౌరవం దక్కింది.



అప్పటి ఉప రాష్ట్రపతి హమీద్ అన్సారీ నుంచి అవార్డు అందుకుంటున్న పెంకి చైతన్యకుమార్

ఘటనలు.. సంఘటనలు...

వంగర మండలంలో ఘటనలకు దురదృష్టకర సంఘటనలకు వేదికైంది. 2008 సెప్టెంబర్ 26న రుషింగి వద్ద నాగావళి నదిలో పడవబోల్తా పడడంతో ఎనిమిది మంది మృతిచెందారు. 2012 జూన్ 12న లక్ష్మీపేటలో బీసీ-ఎస్సీల మధ్య కొట్లాట ఘటన జరగడంతో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఐదుగురు మృతి చెందగా, 23 మంది తీవ్రంగా గాయపడ్డారు. జిల్లా చరిత్రలో లేని విధంగా లక్ష్మీపేటలోనే జిల్లా న్యాయస్థానం ఏర్పాటు చేయడం విశేషం. ఆ సమయంలో సీఎం నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ గౌరవ అధ్యక్షురాలు వైఎస్ విజయమ్మ, జగన్మోహన్‌రెడ్డి సోదరి షర్మిల, ప్రస్తుత సీఎం నారా చంద్రబాబునాయుడులతోపాటు రాష్ట్ర,దేశంలో గల ఉద్యమ,దళిత సంఘాలు నేతలు లక్ష్మీపేటను సందర్శించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన యూనివర్సిటీలకు చెందిన విద్యార్థులు అధ్యయనం కూడా ఇక్కడే సాగింది. దేశంలోనే సంచలనమైన ఘటన ఇది. 2015 ఫిబ్రవరి 15వ తేదీన కొత్తమరువాడలో బాణాసంచ పేలి ఏడుగురు తయారీదారులు అశువులు బాసారు. ఆ కుటుంబ ంలో మిగిలిన చిన్న పిల్లలు అనాథలై రోడ్డున పడ్డారు. ఇటీవల ఎం.సీతారాంపురానికి చెందిన వ్యాపారి విజయనగరం జిల్లా పార్వతీపురంలో స్థిరపడగా, ఆయన్ను గుర్తు తెలియని వ్యక్తులు తుపాకీతో రాత్రి సమయంలో కాల్చిచంపారు. ఈ తరహా దాడులకు కూడా వంగర వేదికైంది. ఉద్యమకారులు మేధాపాట్కర్, సువరం సుధాకర్, కె.నారాయణ,సినీకవులు గోరటి వెంకన్న వంటి వారూ ఈ మండలాన్ని తాకారు.

సేవకు సత్కారం..



అప్పటి రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ నుంచి జాతీయ అవార్డు అందుకుంటున్న పెంకి గౌరీశ్వరరావు

కె.కొత్తవలస గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు పెంకి గౌరీశ్వరరావు ఉత్తమ జాతీయ ఉపాధ్యాయుడిగా 2010లో అప్పటి రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ చేతుల మీదుగా ఢిల్లీలో అవార్డును అందుకున్నారు. ఉపాధ్యాయ వృత్తి, విద్య, సామాజిక, కళాత్మక రంగాల్లో సేవలకు భారత ప్రభుత్వం అరుదైన గుర్తింపునిచ్చింది. ఆయన రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ ద్వారా అవార్డును అందుకోవడంతో వంగర పేరు మార్మోగింది.

నలుమూలలా వంగర సైనికులు!

వంగర మండలానికి చెందిన ప్రతిభ కలిగిన విజ్ఞానవంతులు దేశ,ప్రపంచ నలుమూలలా పనిచేస్తున్నారు. అమెరికా,జర్మనీ, కెనడా వంటి దేశాల్లో ఇంజినీర్లుగా, సైంటిస్టులుగా పనిచేస్తున్నారు. దేశభద్రత విభా గంలో ఆర్మీ, నేవీ, బీఎస్ఎఫ్, సీఆర్‌పీఎఫ్, ఐటీబీపీ, సీఆర్‌పీఎఫ్, ఎయిర్‌ఫోర్స్ వంటి విభాగాల్లో దేశం నలుమూలలా మండలానికి చెందిన 250 మంది వరకు యువకులు సేవలందిస్తున్నారు.

వీర జవాన్

ఓనె అగ్రహారం గ్రామానికి చెందిన కనగల శ్రీరాములు 17 ఏళ్ల క్రితం 2000 సెప్టెంబర్‌లో ఇండియన్ ఆర్మీలో చేరారు. 14 ఏళ్ల పాటు ఆర్మీలో విధులు పూర్తి చేశారు. తర్వాత భారత జాతీయ భద్రత దళం (నేషనల్ సెక్యూరిటీ గార్డు)లో 2013లో చేరారు. ఈయనకు మంచి ప్రతిభ ఉండడంతో బాంబు తొలగింపు బృందం(బాంబు డిస్పోజల్ యూనిట్)లో చోటు లభించింది. 2016 జనవరి 2వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు పంజాబ్‌లోని పఠాన్‌కోట్‌లో ఎయిర్‌ఫోర్సుస్టేషన్‌లో ఉగ్రవాదులు దాడులు చేయడంతో బాంబు శకలాలను తొలగింపునకు వెళ్లగా గ్రనేడ్‌కు సంబంధించి పేలుడు కారకాలు తలలోకి దూసుకువెళ్లగా కొన ఊపిరితో బయటపడ్డారు. అలాగే సుప్రీం కోర్టులో న్యాయవాదిగా రుషింగి గ్రామానికి చెందిన యలకల రాజగోపాలరావు పనిచేయగా, బాగెంపేట గ్రామానికి చెందిన గంటా వల్లభనాయుడు కృష్ణా జిల్లాలో కోర్టు జడ్జిగా విధులు నిర్వహిస్తూ వంగర కీర్తిని పెంచుతున్నారు.



టిబెట్‌బోర్డర్‌లో వంగర యువకుడు

పోలీస్ శాఖలో....

తలగాం గ్రామానికి చెందిన ఐపీఎస్ ఆఫీసర్ కిమిడి రాజారత్నంనాయుడు రాష్ట్ర పోలీస్ శాఖలో కీలక బాధ్యతలు నిర్వహించారు. వివిధ జిల్లాల్లో ఎస్పీగా, రాష్ట్ర డీఐజీగా పనిచేసి మంచి సేవలందించడంతోపాటు 1998లో ఒడిశా రాష్ట్రానికి సూపర్ సైక్లోన్ రావడంతో అత్యుత్తమ సేవలందించి వరద బాధితులను రక్షించారు. దీంతో అప్పటి ప్రధాన మంత్రి అటల్‌బీహారీ వాజ్‌పేయి నుంచి అవార్డు పొందారు.



అప్పటి ప్రధాని వాజ్‌పేయి నుంచి పురస్కారం అందుకుంటున్న రాజారత్నంనాయుడు.

రచనలో మేటి...

మగ్గూరు గ్రామానికి చెందిన తుమ్మిరెడ్డి ఉమామహేశ్వరరావు సినీపాటల రచనలో మేటిగా నిలిచాడు. 2004 నుంచి సినీ పరిశ్రమలో ఆరంగేట్రం చేసిన తర్వాత 50 సినిమాలు, 30 టెలివిజన్ సీరియల్స్‌కు పాటలు రచించి మంచి గుర్తింపు తెచ్చుకుంటున్నాడు. కళలో తమకు ఎవరూ సాటి రారని ఈ వంగర యువకుడు నిరూపించాడు.



తుమ్మిరెడ్డి ఉమామహేశ్వరరావు